# జీవవైవిధ్య చట్టం, 2002

# జీవవైవిధ్య నియమ నిబంధనలు, 2004

# మరియు

# ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య నియమ నిబంధనలు, 2009

## ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి

सत्यमेव जयते

# జీవవైవిధ్య చట్టం, 2002
# జీవవైవిధ్య నియమ నిబంధనలు, 2004
# మరియు
# ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య నియమ నిబంధనలు, 2009

## ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి

కాపీరైట్స్ @ **జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ**

**మొదటి ముద్రణ, 2004 .............. 5000 కాపీలు**
**రెండవ ముద్రణ, 2007 ............... 3000 కాపీలు**
**మూడవ ముద్రణ, 2009 .............. 500 కాపీలు**
**నాల్గవ ముద్రణ, 2009 ................ 1000 కాపీలు**
**ఐదవ ముద్రణ, 2010 ................. 1000 కాపీలు**

**తెలుగు అనువాదం :**
**మొదటి ముద్రణ, 2011 ............... 3000 కాపీలు**

ఈ ప్రచురణలో కేంద్ర ప్రభుత్వంచే జారీచేయబడిన జీవవైవిధ్య చట్టం 2002, జీవవైవిధ్య నియమావళులు 2004, వున్నాయి. ఈ ప్రచురణను 'జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ' నుండి ప్రత్యేక అనుమతి లేకుండా, విద్యాపరమయిన, లాభాపేక్షలేని ఉద్దేశాల కోసం తిరిగి ప్రచురించుకోవచ్చును. ఈ పుస్తకాన్ని ఆధారంగా ఉపయోగించుకొంటూ ఏదేని ప్రచురణ వెలువడినపుడు ప్రత్యేకంగా 'జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ' ప్రశంసిస్తుంది.

ఈ ప్రచురణ ఉపయుక్త గ్రంథ పట్టిక, నిర్దేశింపబడిన / నిర్దేశిత ఉద్దేశం కోసం, జీవవైవిధ్య చట్టం 2002, జీవవైవిధ్య నియమావళి 2004, ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలిగా నిర్దేశించబడాలి.

అధిక సమాచారం కోసం దయచేసి సంప్రదించండి :

కార్యదర్శి
**జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ**
5వ అంతస్తు, టి.ఐ.సి.ఇ.ఎల్. బయోపార్క్,
తారామణి రోడ్, తారామణి, చెన్నై - 600 113.
ఫోన్ : 044 2254777, ఫాక్స్ : 044 22541200
ఈ-మెయిల్ : secretary@nbaindia.in
వెబ్‌సైట్ : www.nbaindia.org

ఛైర్‌పర్సన్ / ఛైర్మన్, సభ్యకార్యదర్శి
**ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి**
రూం. నెం. 626, అరణ్యభవన్,
హైదరాబాద్ - 500 004. ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 040 - 23239885/6
ఈమెయిల్: apsbiodiversityboard@gmail.com
వెబ్‌సైట్ : www.apbiodiversity.ap.nic.in

ముద్రణ:
**రెయిన్‌బో ప్రింట్ ప్యాక్**
అమీర్‌పేట్, హైదరాబాద్-16.
ఫోన్: 23731620, 23731625

# విషయసూచిక


| | | పేజీ నెం. |
|---|---|---|
| **2002 జీవవైవిధ్య చట్టం, 2002** | | i |
| అధ్యాయం **I** | – ప్రాథమిక అంశాలు | 1 |
| అధ్యాయం **II** | – జీవ వైవిధ్య వినియోగ క్రమబద్ధీకరణ | 4 |
| అధ్యాయం **III** | – జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ | 8 |
| అధ్యాయం **IV** | – జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ విధులు, అధికారాలు | 14 |
| అధ్యాయం **V** | – జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థచే ఆమోదం | 16 |
| అధ్యాయం **VI** | – రాష్ట్ర జీవవైవిధ్య మండలి | 20 |
| అధ్యాయం **VII** | – జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆర్థిక వనరులు, ఖాతాలు, ఆడిట్ | 24 |
| అధ్యాయం **VIII** | – రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆర్థిక వనరులు, ఖాతాలు, ఆడిట్ అంశాలు | 27 |
| అధ్యాయం **IX** | – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధులు | 29 |
| అధ్యాయం **X** | – జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు | 32 |
| అధ్యాయం **XI** | – స్థానిక జీవవైవిధ్య నిధి | 34 |
| అధ్యాయం **XII** | – ఇతర విషయాలు | 36 |
| **2004, జీవవైవిధ్య నియమనిబంధనలు, 2004** | | 47 |
| ఫారం – **I** | జీవవనరులు, సహ సంప్రదాయక పరిజ్ఞానం వినియోగంకోసం దరఖాస్తు ఫారం (Rule 14) | 69 |
| ఫారం – **II** | పరిశోధన ఫలితాలను విదేశీ జాతీయులకు, కంపెనీలకు, ప్రవాస భారతీయులకు, వాణిజ్య ఉద్దేశాల కోసం బదిలీచేసేందుకు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ముందస్తు అనుమతి తీసుకోవడానికి దరఖాస్తు ఫారం | 72 |
| ఫారం – **III** | మేథోసంపత్తి హక్కు కోసం దరఖాస్తుచేయడానికి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ముందస్తు ఆమోదం కోరడానికి దరఖాస్తు ఫారం | 74 |
| ఫారం – **IV** | వినియోగించుకొనిన జీవవనరులు, సహ సంప్రదాయక పరిజ్ఞానం తృతీయ పక్షం బదిలీ కోసం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆమోదం కోరడానికి దరఖాస్తు ఫారం | 76 |

| | | |
|---|---|---|
| ఫారం – **V** | అపీలు పత్రం నమూనా ఫారం | 78 |
| ఫారం – **VI** | విచారణ నోటీసు | 81 |
| ఫారం – **VII** | నోటీసు నమూనా ఫారం | 83 |

**జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ**
**(అధికారులు, ఉద్యోగుల నియామకం, ఉద్యోగ నిబంధనలు) నియమావళి, 2006** 89

**జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (వార్షిక నివేదిక, ఖాతాలవార్షిక వివరణ) నియామావళి** 118

| | | |
|---|---|---|
| ఫారం–1 | ఆర్థిక సంవత్సర వార్షిక నివేదిక | 121 |
| ఫారం–2 | 20____ మార్చి 31 నాటికి ముగిసిన సంవత్సరానికి రాబడులు, చెల్లింపులు | 123 |
| ఫారం–3 | 20____ మార్చి 31 నాటికి ముగిసిన సంవత్సరానికి ఆదాయం, వ్యయం | 126 |
| ఫారం–4 | ఖాతాల వార్షిక వివరణ 20____ మార్చి నాటికి జమఖర్చుల పట్టిక | 129 |
| ఫారం–5 | ఖాతాల వార్షిక వివరణ 20____ మార్చి చివరినాటికి పనులపై వ్యయం | 133 |
| ఫారం–6 | ఖాతాల వార్షిక వివరణ | 134 |

20____ మార్చి చివరినాటికి జమఖర్చుల పట్టిక (అంశం–2–జమఖర్చుల పట్టిక ఆస్తులు)
20____ మార్చి చివరినాటికి స్థిర ఆస్తులు (అంశం–3–మిగులు ఆస్తులు)

**2003, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ**
**(ఛైర్ పర్సన్, ఇతర సభ్యుల జీతభత్యాలు, ఉద్యోగ నిబంధనలు) నియమావళి** 135

| | | |
|---|---|---|
| ఎస్.ఓ | 1146 (ఎఫ్) | 138 |
| ఎస్.ఓ | 1147 (ఇ) | 139 |
| ఎస్.ఓ | 497 (ఇ) | 142 |
| ఎస్.ఓ | 753 (ఇ) | 145 |
| ఎస్.ఓ | 1911 (ఇ) | 147 |

**జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ క్రింద నిక్షేపస్థానాలను నిర్దేశించడం** 151

| | | |
|---|---|---|
| ఎస్.ఓ | 2708 (ఇ) | 156 |
| ఎస్.ఓ | 120 (ఇ) | 158 |

**ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి నియమనిబంధనలు** 160

| | |
|---|---|
| ఫారం – **I** | 183 |
| ఫారం – **II** | 187 |
| ఫారం – **III** | 191 |

# పరిచయం

జీవవైవిధ్యం భూమిపైగల అన్ని ప్రాణుల జాతులతో ఆవరించి వుంటుంది. ప్రపంచంలోని 17 అతి పెద్ద జీవవైవిధ్య దేశాలలో భారతదేశం ఒకటి. భూవిస్తీర్ణంలో 2.4 శాతం మాత్రమే వున్న భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో వున్న జీవజాతులలో 7.8 శాతంగా నమోదయివుంది. భారతదేశం సూత్రీకరించిన లేదా లాంఛన ప్రాయమయిన రెండింటిలో సంప్రదాయక, స్వదేశీ సంబంధ పరిజ్ఞానంలో కూడా సుసంపన్నంగా వుంది.

భారతదేశం జీవవైవిధ్య ఒడంబడికకు (1992) ఒక ముఖ్యమైన భాగస్వామిగా వుంది. రాజ్యాలు వాటి స్వంత జీవవనరులు వినియోగించుకోవాడానికి గల సార్వభౌమ హక్కులను గుర్తిస్తూ, పార్టీలు జాతీయ శాసనాలకు లోబడి పరస్పర ఒప్పంద షరతులపై (జీవవైవిధ్య ఒడంబడికలోని 315వ అధికరణాలు పరిశ్చేదాలు) ఇతర పార్టీలకు జన్యుసంబంధ వనరులు వినియోగ సదుపాయాలను కల్పించాలని ఒడంబడిక ఆశించింది. జీవవైవిధ్య ఒడంబడికలోని 8(జె) పరిశ్చేధంలో సంప్రదాయక పరిజ్ఞానం, పద్దతులు, కొత్త ఆవిష్కరణల ద్వారా జీవవనరుల సంరక్షణ, సుస్థిర వినియోగానికి ప్రజల పరిజ్ఞానం, పద్ధతులు, క్రొత్త ఆవిష్కరణలు వినియోగం ద్వారా ఉత్పన్నమయిన ప్రయోజనాలను అట్టి భాగస్వామ్యులకు న్యాయోచితంగా పంపకం చేయడానికి స్థానిక, స్వదేశ వర్గాల సేవలను గుర్తించింది.

జీవవైవిధ్యం అనేది వైవిధ్యసంబంధ కార్యాకలాపాల చర్యల ప్రమేయంతో ఒక బహుళ అంశాల విషయాంశంగా వుంటుంది. జీవవైవిధ్యంలో భాగస్వామ్యులుగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సంస్థలు, స్థానిక స్వయం పరిపాలన సంస్థలు, పరిశ్రమలు మొదలగునవివున్నాయి. జీవవైవిధ్య ఒడంబడికలో పొందుపర్చిన ప్రయోజనాలు న్యాయోచిత పంపకం ఉద్దేశాలను సాధించడానికి దోహదపడే విధానాన్ని అమలుపర్చడం భారతదేశం ముందున్న ప్రధాన సవాళ్ళలో ఒకటి.

భాగస్వామ్యుల ప్రమేయంతో విస్తృత, ముమ్మర సంప్రదింపుల ప్రక్రియ తరువాత కేంద్ర ప్రభుత్వం క్రింది ముఖ్యాంశాలలో జీవవైవిధ్య చట్టాన్ని 2002లో తీసుకొచ్చింది.

1) జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగం

2) జీవవనరులు, జీవవనరులకు సంబంధించిన సహసంబంధ పరిజ్ఞాన వినియోగం ద్వారా సమకూడే ప్రయోజనాలలో న్యాయోచిత వాటాను సాధించాలనే ఉద్దేశంతో దేశంలోని జీవవనరుల వినియోగాన్ని క్రమబద్దీకరించడం.

3) జీవవైవిధ్యానికి సంబంధించిన స్థానిక వర్గాలు పరిజ్ఞానాన్ని ఆదరించడం, కాపాడటం.

4) జీవవనరుల సంరక్షకులుగా జీవవనరుల వినియోగానికి సంబంధించిన పరిజ్ఞానం, సమాచార హక్కుదారులుగా స్థానిక ప్రజలలో ప్రయోజనాల పంపకాన్ని సాధించడం.

5) జీవవైవిధ్య మూల స్థానం నుండి ప్రాముఖ్యత గల ప్రాంతాలను వాటిని జీవవైవిధ్య వారసత్వ స్థలాలుగా ప్రకటించడం ద్వారా సంరక్షణ అభివృద్ధి.

6) అంతరించి పోతున్న జాతులను కాపాడుట, పునరావాసం

7) జీవవైవిధ్య యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా జీవవైవిధ్య చట్టం అమలుకు సంబంధించిన విస్తృత ఫథకంలో రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రామ స్వయం పాలనా సంస్థలకు ప్రమేయాన్ని కల్పించడం.

# భారతదేశ రాజపత్రం

**(అసాధారణ)**

**2వ విభాగం - (1)వ ఉప విభాగం**

**అధికారిక ప్రచురణ**

**న్యూఢిల్లీ, బుధవారం, ఫిబ్రవరిన 2003 / మాఘ 16, 1924**

## శాసన, న్యాయ మంత్రిత్వశాఖ

**(శాసన సంబంధ శాఖ)**

**న్యూఢిల్లీ, బుధవారం, ఫిబ్రవరిన, 2003 / మాఘ 16, 1924 (సఖ)**

ఈ క్రింది పార్లమెంట్ చట్టానికి 2003, ఫిబ్రవరి 5వ తేదిన గౌరవ రాష్ట్రపతి గారి ఆమోదం పొందింది. అందరి సమాచారం కోసం ఇందుమూలంగా ప్రచురించడమయింది.

## జీవవైవిధ్య చట్టం, 2002 లో 18వ నిబంధన

**(ఫిబ్రవరి, 5, 2003)**

జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవవనరులు, పరిజ్ఞాన వినియోగం ద్వారా ఉత్పన్నమయ్యే ప్రయోజనాలు నిష్పాక్షిక, న్యాయోచిత పంపకం, దానితో సంబంధంగల లేదా దానికి సంబంధించిన అనుషంగిక అంశాలను సమకూర్చడానికి ఉద్దేశించిన చట్టం.

భారతదేశం జీవవైవిధ్యంలోను, దానికి సంబంధించి సహసంప్రదాయక, సమకాలీన పరిజ్ఞాన విధానాలలో సుసంపన్నమైనందుచేత.

మరియు భారతదేశం జీవవైవిధ్యంపై ఒడంబడికకు భాగస్వామిగా బ్రెజిల్‌లో రీయోడి జెనిరోలో 1992, జూన్ 5వ తేదీన సంతకం చేసినందు చేత, మరియు సదరు ఒడంబడిక 1993, డిసెంబర్ 29వ తేది నుండి అమలులోకి వచ్చి నందు చేత.

మరియు సదరు ఒడంబడిక రాజ్యాలకు వాటి జీవవనరులపై గల సార్వభౌమాధికారాన్ని పునరుద్ఘాటించినందు చేత, మరియు సదరు ఒడంబడిక జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జన్యుసంబంధ వనరుల వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల నిష్పాక్షిక, న్యాయోచిత పంపకం అంశాలు ప్రధాన ఉద్దేశంగావున్నందు చేత;

మరియు జన్యుసంబంధ వనరుల సంరక్షణ, సుస్థిర వినియోగం, వాటి ద్వారా సమకూడిన ప్రయోజనాల నిష్పాక్షిక, న్యాయోచిత పంపకం అంశాలను సమకూర్చడం అవసరమని, అంతేగాక సదరు ఒడంబడికను అమలు పర్చాలని పరిగణించినందున పార్లమెంటుచే భారత గణతంత్ర రాజ్య 53వ సంవత్సరంలో ఈ క్రింది విధంగా చట్టం చేయబడినది.

# అధ్యాయం - I

## ప్రాథమిక అంశాలు

### సంగ్రహనామం, పరిధి, ప్రారంభం

1. (1) ఈ చట్టాన్ని "జీవవైవిధ్య చట్టం, 2002"గా పిలువవచ్చును.

(2) దీని వర్తింపు భారతదేశం అంతటా విస్తరించి వుంటుంది.

(3) ఇది కేంద్ర ప్రభుత్వంచే అధికారిక రాజ పత్రంలో ప్రకటన ద్వారా సమకూర్చే విధంగా ప్రకటన తేది నుండి అమలులోకి వస్తుంది.

అయితే, ఈ చట్టంలోని వివిధ నిబంధనలకు వివిధ తేదీలను సమకూర్చవచ్చును. ఈ చట్టం ప్రారంభానికి అట్టి ఏదేని నిబంధనలో ఏదేని నిర్దేశాన్ని ఆ నిబంధనకు అమలులోకి వచ్చే నిర్దేశంగా అర్థం చేసుకోవాలి.

### నిర్వచనాలు

2. సందర్భం ఇతర విధంగా అవసరమున్నపుడు మినహా ఈ చట్టంలో

(a) "ప్రయోజన హక్కుదారులు" అంటే జీవవనరులు, వాటి అనుబంధోత్పత్తుల సంరక్షకులు, అట్టి జీవవనరుల వినియోగం, వర్తింపుతో సహసంబంధిత ఆవిష్కరణలు, పద్ధతులకు సంబంధించి పరిజ్ఞానం, సమాచార సృష్టికర్తలు, హక్కుదారులు' అని అర్థం.

(b) "జీవవైవిధ్యం" అంటే అన్ని ఉత్పత్తి స్థానాల ద్వారా జీవించివున్న జీవరాశులలో భిన్నత, వాటికి సంబంధించిన జీవావరణ సంకీర్ణతలు అని అర్థం. ఇందులో జాతులలోను లేదా జాతులు, జీవావరణ వ్యవస్థల మధ్య వైవిధ్యం చేరివుంటుంది.

(c) "జీవవనరులు" అంటే వృక్షాలు జంతువులు, సూక్ష్మజీవరాశులు లేదా వాటి భాగాలు, వాటి జన్యుసంబంధ పదార్థాలు, వాస్తవిక లేదా సంభావ్య వినియోగం లేదా విలువలతో అనుబంధోత్పత్తులు (విలువ ఆధారిత ఉత్పత్తుల మినహా) అని అర్థం. అయితే ఇందులో మానవ జన్యుసంబంధ పదార్థాలు చేరివుండవు.

(d) "జీవ పరిరక్షణ జీవ వినియోగం" అంటే ఏదేని ఉద్దేశం కోసం జాతులు ఉపజాతులు, జన్యువులు, జీవవనరుల భాగాలు, పరిరక్షణ, లేదా సేకరణ ఖండాలు అని అర్థం. ఇందులో వర్ణన, జాబితాపర్చడం, జీవనిర్ధారణ అంశాలు చేరివుంటాయి.

(e) "ఛైర్‌పర్సన్ / ఛైర్మన్" అంటే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ లేదా ఆయాసందర్భాన్ని బట్టి రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ అని అర్థం.

(f) "వాణిజ్య పరమయిన వినియోగం" అంటే ఔషదాలు, పారిశ్రామిక ఎంజైములు, ఆహారరుచులు, సువాసలు, అలంకరణ సామగ్రి, రసాయనాలు, జిగుర్లు, రంగులు, జన్యుసంబంధ జోక్యం ద్వారా పంటలు, పశుసంపదను మెరుగు పర్చడానికి జన్యువుల వినియోగం వంటి వాణిజ్యపరమయిన వినియోగం కోసం జీవవనరులను వినియోగించడం అని అర్థం. ఇందులో ఏదేని వ్యవసాయం, ఉద్యానవనాలు, కోళ్లపరిశ్రమ, పాడిపోషణ, పశుసంవర్ధక లేదా తేనేటీగల పెంపకంలోని సంప్రదాయక పెంపకం లేదా వాడుక పద్దతులు చేరివుండవు.

(g) "నిష్పాక్షిక, న్యాయోచిత ప్రయోజనాల పంపకం" అంటే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ 21వ విభాగం క్రింద నిర్ణయించిన విధంగా ప్రయోజనాలను పంచుకోవడం అని అర్థం.

(h) "స్థానిక సంస్థలు" అంటే ఏ పేరుతో పిలిచినప్పటికీ రాజ్యాంగంలోని 243 బి పరిశ్ఛేధంలోని (1)వ ఖండం, 243క్యూ పరిశ్ఛేధంలోని (1)వ ఖండం పరిధి క్రింద గల పంచాయతీలు, మున్సిపాలిటీలు, ఏవేని పంచాయతీలు లేదా మున్సిపాలిటీలు లేని పక్షంలో రాజ్యాంగం లేదా కేంద్ర చట్టం లేదా రాష్ట్ర చట్టంలోని ఏదేని ఇతర నిబంధనల క్రింద ఏర్పాటు చేయబడిన స్వపరిపాలన సంస్థలు అని అర్థం.

(i) "సభ్యుడు" అంటే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ లేదా ఒక రాష్ట్ర జీవవైవిధ్య మండలి సభ్యుడు అని అర్థం. ఇందులో ఛైర్‌పర్సన / ఛైర్మన్ కూడా చేరివుంటారు.

(j) "జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ" అంటే 8వ విభాగం క్రింద ఏర్పాటు చేయబడిన జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అని అర్థం.

(k) "నిర్ణయించిన" అంటే ఈ చట్టం క్రింద చేసిన నియామావళి ద్వారా నిర్ణయించినది అని అర్థం

(l) "నిబంధనావళులు" అంటే ఈ చట్టం క్రింద చేసిన నిబంధనావళులు అని అర్థం

(m) "పరిశోధన" అంటే ఉత్పత్తులను చేయడానికి లేదా మార్పుచేయడానికి లేదా ఏదేని వాడకం చేయడానికి జీవావరణ వ్యవస్థలు, జీవించివున్న జీవరాశులు లేదా అందుకు సంబంధించిన వ్యుత్పన్నముల ఉపయెగాలు, ఏదేని జీవవనరు లేదా సాంకేతిక పరిజ్ఞాన వర్తింపు అంశాన్ని అధ్యాయనం లేదా క్రమానుగుణ దర్యాప్తు అని అర్థం.

(n) "రాష్ట్ర జీవవైవిధ్య మండలి" అంటే 22వ విభాగం క్రింద ఏర్పాటు చేయబడిన రాష్ట్ర జీవవైవిధ్య మండలి అని అర్థం

(o) "సుస్థిర వినియోగం" అంటే జీవవైవిధ్యం దీర్ఘకాలిక క్షీణతకు దారి తీయకుండా, తద్వారా వాటి సామర్థ్యాన్ని ప్రస్తుత, భావితరాల అవసరాలు, అకాంక్షలు తీర్చగలిగేలా నిర్వహించేందుకు అట్టి విధానంలో, అట్టి నిష్పత్తిలో జీవవైవిధ్య అంశాలను ఉపయోగించడం అని అర్థం.

(p) "విలువ ఆధారిత ఉత్పత్తులు" అంటే గుర్తింపు లేని, భౌతికంగా వేరుచేయలేని రూపంలో వృక్షాలు, జంతువుల భాగాలు లేదా ఖండాలతో వున్నట్టి పదార్థాలు అని అర్థం.

# అధ్యాయం - II

## జీవ వైవిధ్య వినియోగ క్రమబద్ధీకరణ

ఎవరైనా వ్యక్తులు లేదా సంస్థ లేదా వ్యవస్థ 'జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ' ఆమోదం లేకుండా జీవవైవిధ్య సంబంధ కార్యకలాపాలను చేపట్టకూడదు.

3. (1) (2)వ ఉప విభాగంలో నిర్దేశించిన వ్యక్తి 'జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ' ముందస్తు అనుమతి లేకుండా, పరిశోధన కోసం లేదా వాణిజ్య వినియోగం కోసం లేదా జీవ పరిరక్షణ, జీవ వినియోగం కోసం భారతదేశంలో తటస్థించిన ఏదేని జీవవనరును లేదా దానికి సంబంధించిన సహసంబంధ పరిజ్ఞానాన్ని పొందడం చేయరాదు.

(2) (1)వ ఉప విభాగం క్రింద జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆమోదాన్ని తీసుకోవాల్సిన అవసరంవున్న వ్యక్తులు, వారెవరంటే,

(a) భారత పౌరుడు కాని వ్యక్తి

(b) 1961, ఆదాయ పన్నుచట్టంలోని 2వ విభాగం (30)వ ఖండంలో నిర్వచించిన విధంగా నివాసేతర భారత పౌరుడు.

(c) సంఘటిత సంస్థ, సంఘం లేదా వ్యవస్థ

(i) భారతదేశంలో నమోదుకాకుండా లేదా రిజిస్టర్ కాకుండా వున్నపుడు, లేదా

(ii) ఆయా సమయంలో అమలులో వున్న ఏదేనిచట్టం క్రింద భారతదేశంలో నమోదయి లేదా రిజస్టరయి వుండి దానిలో వాటా మూలధనం లేదా నిర్వాహణలో ఎవరేని భారతీయేతర వ్యక్తి భాగస్వామ్యాన్ని కలిగివున్నపుడు పరిశోధన ఫలితాలను జాతీయ

జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆమోదం లేకుండా కొంతమంది వ్యక్తులకు బదిలీ చేయబడకూడదు.

4. ఏ వ్యక్తీ జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆమోదం లేకుండా, భారతదేశంలో తటస్థించిన లేదా భారతదేశం నుండి పొందిన ఏదేని జీవవనరుకు సంబంధించిన ఏదేని పరిశోధన ఫలితాలను భారతీయ పౌరుడు కానట్టి లేదా 1961, ఆదాయ పన్ను చట్టంలోని 2వ విభాగం (30)వ ఖండంలో నిర్వచించిన విధంగా నివాసేతర భారతీయ పౌరుడైన వ్యక్తికి లేదా భారతదేశంలో రిజిస్టరు కాకుండా లేదా నమోదుకాకుండా వున్న ఏదేని సంఘటిత సంస్థ లేదా వ్యవస్థ లేదా తన వాటా మూలధనం లేదా నిర్వాహణలో భారతీయేతర వ్యక్తి భాగస్వామ్యాన్ని కలిగి వున్న సంస్థకు నగదు ప్రతిఫలం కోసం లేదా ఇతర విధంగా బదిలీ చేయవచ్చు.

వివరణ :- ఈ విభాగం ఉద్దేశాలకోసం "బదిలీ" అనే దానిలో పరిశోధన ఫలితాల ప్రచురణ లేదా ఏదేని సెమినారు లేదా వర్కుషాపులో పరిజ్ఞానం వ్యాపింపచేయడం చేరివుండదు. అయితే, అట్టి ప్రచురణ కేంద్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారంగా వుండాలి.

## 3,4, విభాగాలను కొన్ని సహాయోగ పరిశోధన ప్రాజెక్టులకు వర్తింపచేయకూడదు.

5. (1) భారతదేశంలోని ప్రభుత్వ ప్రతిపాదిత సంస్థలు, ఇతర దేశాలలోని అట్టి ఇతర సంస్థలతో సహా సంస్థల మధ్య జీవవనరులు లేదా వాటికి సంబంధించిన సమాచార బదిలీ లేదా మార్పిడిలో ఇమిడివున్న సహాయోగ పరిశోధన ప్రాజెక్ట్‌లకు 3 మరియు 4 విభాగాలలోని నిబంధనలను వర్తింపచేయకూడదు. అయితే అట్టి సహాయోగ పరిశోధన ప్రాజెక్టులు (3)వ ఉప విభాగంలో నిర్ధిష్టపర్చిన షరతులను నెరవేర్చాలి.

(2) ఈ చట్టం ప్రారంభానికి ముందు కుదుర్చుకున్న ఒప్పందాల ఆధారంగా అమలులో వుండి (1)వ ఉప విభాగంలో నిర్దేశించినవి కాని అన్ని సహాయోగ పరిశోధన ప్రాజెక్టుల ఒప్పందంలోని నిబంధనలు ఈ చట్టంలోని నిబంధనలతో లేదా (3)వ ఉప విభాగం (ఎ) ఖండం క్రింద జారీచేసిన ఏదేని మార్గదర్శకాలతో అసంబద్ధంగా వున్నవి చెల్ల నేరవు.

(3) (1)వ ఉప విభాగంలోని ఉద్దేశాల కోసం సహయోగ పరిశోధన ప్రాజెక్ట్‌లు

(a) ఇందు కోసం కేంద్ర ప్రభుత్వంచే జారీచేయబడిన విధాన పరమయిన మార్గదర్శకాలకు అనుగుణంగా వుండాలి.

(b) కేంద్ర ప్రభుత్వంచే ఆమోదించబడాలి.

## మేథోసంపత్తి హక్కుల కోసం దరఖాస్తును జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆమోదం లేకుండా చేయకూడదు.

6. (1) అట్టి దరఖాస్తును చేయడానికి ముందు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నుండి ముందస్తు ఆమోదాన్ని పొందకుండా ఏ వ్యక్తీ భారతదేశం నుండి పొందిన జీవవనరుపై ఏదేని పరిశోధన లేదా సమాచారం ఆధారంగా ఏదేని ఆవిష్కరణ కోసం భారతదేశంలో లేదా వెలుపల ఏదేని మేథోసంపత్తి హక్కు కోసం దరఖాస్తు చేయరాదు. అయితే, ఒకవ్యక్తి ఒక పేటెంట్ కోసం దరఖాస్తుచేసినట్లయితే, అట్టి పేటెంట్‌ను ఆమోదించిన తరువాత, అయితే సంబంధిత పేటెంట్ ఆధారిటిచే పేటెంట్‌కు సీలు వేయడానికి ముందు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అనుమతి తప్పని సరి. అయితే, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ దాని అనుమతి కోసం చేసిన దరఖాస్తును, అది అందిన తేది నుండి తొంబై రోజుల కాల పరిమితిలో పరిష్కరించాలి.

(2) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఈ విభాగం క్రింద ఆమోదాన్ని మంజూరు చేస్తూ అట్టి హక్కుల వాణిజ్య వినియోగం ద్వారా సమకూడిన ఆర్థిక ప్రయోజనాల పంపకంతో సహా ప్రయోజన పంపకం ఫీజు లేదా రాయల్టీని లేదా రెండింటిని లేదా షరతులను విధించవచ్చును.

(3) ఈ విభాగంలోని నిబంధనలను పార్లమెంటుచే చట్టం చేయబడిన మొక్కల రకాల సంరక్షణకు సంబంధించిన ఏదేని చట్టం క్రింద ఏదేని హక్కుకోసం దరఖాస్తు చేస్తున్న ఏవరేని వ్యక్తికి వర్తింపచేయకూడదు.

(4) (3)వ ఉప విభాగంలో నిర్దేశించిన చట్టం క్రింద ఏదేని హక్కును మంజూరు చేసినపుడు, సంబంధిత ఆధారిటీ అట్టి హక్కును మంజూరుచేస్తూ, హక్కును మంజూరుచేస్తున్న అట్టి డాక్యుమెంటు ప్రతిని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు తెలియజేయాలి.

## కొన్ని ఉద్దేశాల కోసం జీవవనరులను పొందడం కోసం రాష్ట్ర జీవవైవిధ్య మండలికి ముందస్తు సమాచారం

7. భారత పౌరుడైన వ్యక్తి లేదా భారతదేశంలో రిజిస్టరు అయిన సంఘటిత సంస్థ, సంఘం లేదా వ్యవస్థ సంబంధిత రాష్ట్ర జీవవైవిధ్య మండలికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా వాణిజ్య వినియోగం, లేదా వాణిజ్య వినియోగం కోసం జీవ పరిరక్షణ, జీవ వినియోగం కోసం ఏదేని జీవవనరును పొందరాదు. అయితే, ఈ విభాగంలోని నిబంధనలు ఆ ప్రాంతంలోని స్థానిక ప్రజలకు, వర్గాలవారికి వర్తింపచేయకూడదు. ఇందులో జీవవైవిధ్య సంబంధ రైతులు, వ్యవసాయదారులు స్వదేశీయ వైద్యాన్ని అవలంబిస్తున్న వైద్యులు చేరివుంటారు.

# అధ్యాయం - III

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

**జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఏర్పాటు**

8. (1) కేంద్ర ప్రభుత్వం అధికారిక రాజపత్రంలో ప్రకటన ద్వారా నిర్ణయించే విధంగా అట్టి తేదీ నుండి అమలుతో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అని పిలువబడే ఒక సంస్థను ఈ చట్టం క్రింద ఉద్దేశాల కోసం కేంద్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడాలి.

(2) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ పైన పేర్కొనిన పేరు మీద, శాశ్వత వారసత్వాన్ని, సర్వసాధారణ ముద్రను కలిగివుంటూ, స్థిర చరాస్తుల రెండింటిని ఆస్తి కొనుగోలు, నిర్వహణ విక్రయం అధికారంతో, ఒప్పందాలను కుదుర్చుకోవడానికి, సదరు పేరుతో దావా వేయడానికి, దావా ఎదుర్కోవడానికి ఒక సంఘటిత సంస్థగా వుంటుంది.

(3) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ప్రధాన కార్యాలయం చెన్నైలో వుంటుంది. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ కేంద్ర ప్రభుత్వం మందస్తు ఆమోదంతో భారతదేశంలోని ఇతర ప్రదేశాలలో కార్యాలయాలను ఏర్పాటు చేయవచ్చును.

(4) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, ఈ క్రింది సభ్యులను కలిగివుండాలి.

(a) కేంద్ర ప్రభుత్వం నియమించే ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ జీవవైవిధ్యం సంరక్షణ, సుస్థిర వినియోగం, ప్రయోజనాల న్యాయోచిత పంపకానికి సంబంధించిన ఆంశాలలో తగినంత పరిజ్ఞానం, అనుభవాన్ని కలిగివున్న ప్రసిద్ధ వ్యక్తి అయివుండాలి.

(b) కేంద్ర ప్రభుత్వం నియమించే ముగ్గురు పదవిరీత్యా సభ్యులు గిరిజన వ్యవహారాలు చూస్తున్న మంత్రిత్వ శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒకరిని,

పర్యావరణ, అడవుల వ్యవహారాలను చూస్తున్న మంత్రిత్వశాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారి నుండి ఇద్దరిని నియమిస్తుంది. ఇందులో ఒకరు అటవీ అదనపు డైరక్టరు జనరలు లేదా అటవీ డైరక్టరు జనరలు వుంటారు.

(c) కేంద్ర ప్రభుత్వం వరుసగా ఈ క్రింది అంశాలను చూస్తున్న కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలకు ప్రాతినిధ్యం వహించడానికి కేంద్ర ప్రభుత్వం నియమించే ఏడుగురు పదవిరీత్యా సభ్యులు.

(i) వ్యవసాయ పరిశోధన, విద్య;

(ii) బయో టెక్నాలజీ;

(iii) సముద్ర వనరుల అభివృద్ధి;

(iv) వ్యవసాయం, సహకారం;

(v) భారతీయ వైద్య, ఆయుర్వేద, యునాని, హెూమియోపతి వ్యవస్థలు;

(vi) శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం;

(vii) శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన;

(d) జీవవైవిధ్యం సంరక్షణ, జీవవనరుల సుస్థిర వినియోగం, జీవవనరుల వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల న్యాయోచిత పంపకానికి సంబంధించిన అంశాలలో ప్రత్యేక పరిజ్ఞానాన్ని లేదా అనుభవాన్ని కలిగి వున్న అనుభవజ్ఞులు, శాస్త్రవేత్తలు, జీవవనరుల వినియోగ పరిశ్రమ ప్రతినిధులు, సృష్టికర్తలు, సంరక్షకులు, పరిజ్ఞాన హక్కుదారులలో నుండి ఐదుగురు అనధికార సభ్యులను నియమిస్తుంది.

## ఛైర్‌పర్సన్, సభ్యుల ఉద్యోగ నిబంధనలు

9. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ పదవిరీత్యా సభ్యులు కాకుండా, ఛైర్‌పర్సన్ / ఛైర్మన్, ఇతర సభ్యుల పదవీకాలం, ఉద్యోగ నిబంధనలు కేంద్ర ప్రభుత్వంచే నిర్ణయించే అట్టి విధంగా వుండాలి.

## ఛైర్‌పర్సన్/ఛైర్మన్ జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ముఖ్యకార్యనిర్వహణాధికారిగా వుండటం

10. ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు ముఖ్య కారనిర్వహణాధికారిగా వుండి,నిర్ణయించే విధంగా అట్టి అధికారాలను ఉపయోగించి,అట్టి విధులను నిర్వర్తించాలి.

## సభ్యుల తొలగింపు

11. కేంద్ర ప్రభుత్వం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నుండి ఎవరేని సభ్యుడ్ని

(a) దివాళకోరుగా న్యాయ నిర్ణయం చేయబడినారని; లేదా

(b) నీతిబాహ్యత ప్రమేయంవున్నట్టి నేరంలో దోషిగా నిర్దేశించబడినారని; లేదా

(c) సభ్యునిగా వ్యవహరించడానికి భౌతికంగా లేదా మానసికంగా అశక్తులుగా మారారని; లేదా

(d) ప్రజాప్రయోజనానికి హానికరమైన విధంగా తన పదవిలో కొనసాగడానికి గాను తన హెూదాను దుర్వినియోగపర్చారని; లేదా

(e) సభ్యునిగా అతని విధులకు ప్రతికూలంగా పరిణమించే విధంగా అట్టి ఆర్థిక లేదా ఇతర ప్రయోజనాలను ఆర్జించారని అభియోగం వున్న సందర్భంలో తొలగించవచ్చును.

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ సమావేశాలు

12. (1) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నిర్ణయించే విధంగా అట్టి సమయం, ప్రదేశాలలో సమావేశాలు, దాని సమావేశాలలో (దాని సమావేశాల కోరంతో సహా) వ్యవహార లావాదేవి విషయంలో అట్టి కార్యవిధాన నియమావళిని పాటించాలి.

(2) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ సమావేశాలలో అధ్యక్షత వహిస్తారు.

(3) ఏదేని కారణాల చేత ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ యొక్క ఏదేని సమావేశానికి హాజరుకాలేక పోయినట్లయితే, సమావేశానికి హాజరయిన సభ్యులచే ఎంపికచేసుకోబడిన జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థలోని ఎవరేని సభ్యుడు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

(4) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ యొక్క ఏదేని సమావేశ సమక్షానికి ముందుకు వచ్చిన అన్ని సందేహాలను హాజరయిన సభ్యుల ఓటింగుతో ఆధిక్యం ఓట్ల ద్వారా నిర్ణయించాలి. సమాన ఓట్లు వచ్చిన సందర్భంలో ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ లేదా ఆయన / ఆమె గైరుహాజరీలో అధ్యక్షత వహించిన వ్యక్తి రెండవ లేదా నిర్ణాయక ఓటును వేయడానికి అర్హత కలిగి వుంటారు.

(5) సమావేశంలో నిర్ణయించాల్సిన ఒక విషయంలో ప్రత్యక్ష, పరోక్ష లేదా వ్యక్తిగత, సంబంధిత లేదా ఆసక్తిగల, ఏదైనప్పటికీ ప్రతి సభ్యుడు అతని సంబంధం లేదా ఆసక్తి స్వభావాన్ని వెల్లడి చేయాలి. అట్టి వెల్లడి తరువాత సంబంధిత లేదా ఆసక్తిగల సభ్యుడు ఆ సమావేశానికి హాజరుకాకూడదు.

(6) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ యొక్క చర్య లేదా కార్యకలాపాలను ఈ క్రింది స్వల్ప కారణాల చేతనే చెల్లుబడికాకుండా చేయరాదు.

(a) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థలో ఏదేని ఖాళీ లేదా ఏర్పాటులో ఏదేని లోపం; లేదా

(b) సభ్యునిగా వ్యవహరించడానికి ఒక వ్యక్తి నియామకంలో ఏదేని లోపం; లేదా

(c) కేసు యోగ్యతలపై ప్రభావం చూపని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ కార్య విధానంలోగల ఏదేని అక్రమం.

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ కమిటీలు

13. (1) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ వ్యవసాయ జీవవైవిధ్యాన్ని నిర్వహించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయవచ్చును.

వివరణ – ఈ ఉపవిభాగం ఉద్దేశాలకోసం "వ్యవసాయ జీవవైవిధ్యం" అంటే వ్యవసాయ సంబంధ జాతులు, వాటి అటవీ సంబంధ అంశాల జీవవైవిధ్యం అని అర్థం.

(2) (1)వ ఉప విభాగంలో నిబంధనలకు ప్రతికూలం కాకుండా, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ చట్టంక్రింద తన విధులను నిర్వర్తించడం కోసం, తన కర్తవ్యాల నిర్వాహణ కోసం అది యుక్తమని భావించిన విధంగా అట్టి అనేక కమిటీలను నియమించవచ్చును.

(3) ఈ విభాగం క్రింద ఏర్పాటయిన కమిటీకి అది యుక్తమని భావించిన విధంగా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ సభ్యులు కానట్టి అనేకమంది సభ్యులను ఎంపిక చేసుకోవాలి. ఆ విధంగా ఎంపికైన సభ్యులు ఆ కమిటీ సమావేశాలకు హాజరయి, దాని కార్యకలాపాలలో పాలుపంచుకోవడానికి హక్కును కలిగి వుంటారు. అయితే ఓటువేయడానికి హక్కును కలిగివుండరు.

(4) (2)వ ఉప విభాగం క్రింద కమిటీ సభ్యులుగా నియమించబడిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వంచే నిర్ణయించబడే విధంగా కమిటీ సమావేశాలకు హాజరవుతున్నందు కోసం అట్టి భత్యాలు లేదా ఫీజులను పొందడానికి హక్కు కలిగి వుంటారు.

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అధికారులు, ఉద్యోగులు

14. (1) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఈ చట్టం క్రింద తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించడం కోసం అది అవసరమని భావించిన విధంగా అట్టి అధికారులు, ఇతర ఉద్యోగులను నియమించవచ్చును.

(2) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థలోని అట్టి అధికారులు, ఇతర ఉద్యోగుల ఉద్యోగ నియమ నిబంధనలు నిబంధనావళుల ద్వారా నిర్ణయించే విధంగా వుండాలి.

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఉత్తరువులు, నిర్ణయాల ప్రామాణీకరణ

15. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ యొక్క అన్ని ఉత్తరువులు, నిర్ణయాలను ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ లేదా ఇందుకోసం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థచే అధికారమివ్వబడిన ఎవరేని ఇతర సభ్యుడి సంతకంచే ప్రమాణీకరించడమవుతుంది. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థచే అమలుపర్చిన ఇతర పత్రాలన్నిటిని ఇందుకోసం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ దానిచే అధికారం ఇవ్వబడిన అధికారి సంతకంచే ప్రమాణీకరించడమవుతుంది.

## అధికారాల బదలాయింపు

16. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ వ్రాతపూర్వకంగా సాధారణ లేదా ప్రత్యేక ఉత్తరువు ద్వారా, షరతులు ఏవైనా వున్నట్లయితే అట్టి షరతులకు లోబడి ఉత్తరువులో నిర్దేశించిన విధంగా ఈ చట్టం క్రింద అది అవసరమని భావించిన విధంగా అట్టి అధికారాలను, విధులను (50వ విభాగం క్రింద అపీలును దాఖలు చేయడానికి అధికారం, 64వ విభాగం క్రింద నిబంధనావళులను చేసే అధికారం మినహా) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థలోని ఎవరేని సభ్యునికి, అధికారికి లేదా ఎవరేని ఇతర వ్యక్తికి బదలాయించవచ్చును.

## భారతీయ సంచిత నిధినుండి భరించాల్సిన జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఖర్చులు

17. సభ్యులకు చెల్లించదగు జీత భత్యాలు, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థలోని అధికారులకు, ఇతర ఉద్యోగులకు సంబంధించి లేదా వారికి చెల్లించదగు జీత భత్యాలు, పింఛనుతో సహా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ పరిపాలక ఖర్చులను భారతీయ సంచిత నిధి నుండి భరించాలి.

# అధ్యాయం - IV

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ విధులు, అధికారాలు

**జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ విధులు, అధికారాలు**

18. (1) 3, 4, 6 విభాగాలలో నిర్దేశించిన కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి జీవ వనరుల వినియోగం కోసం, నిష్పాక్షిక, న్యాయోచిత ప్రయోజన పంపకం కోసం నిబంధనావళుల ద్వారా మార్గదర్శకాలను జారీ చేయడం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ విధిగా వుంటుంది.

(2) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ 3, 4, 6 విభాగాలలో నిర్దేశించిన ఏదేని కార్యకలాపాన్ని చేపట్టడం కోసం ఆమోదాన్ని మంజూరు చేయవచ్చును.

(3) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఈ క్రింది విధంగా చేయవచ్చును.

(a) జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవవనరుల వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల న్యాయోచిత పంపకానికి సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం

(b) 37వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద ప్రకటించబోయే జీవవైవిధ్య ప్రాముఖ్యత గల ప్రాంతాలను వారసత్వ స్థలాలుగా ఎంపిక చేయడంలోను, అట్టి వారసత్వ స్థలాల నిర్వహణ కోసం చర్యలలోను రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇవ్వడం.

(c) ఈ చట్టంలోని నిబంధనలను నిర్వహించడానికి అవసరమయిన విధంగా అట్టి ఇతర విధులను నిర్వర్తించడం.

(4) భారతదేశం నుండి పొందిన ఏదేని జీవవనరు లేదా భారతదేశం నుండి పొందిన అట్టి జీవవనరుతో గల సహసంబంధ పరిజ్ఞానంపైన భారతదేశం వెలుపల ఏదేని దేశంలో మేథోసంపత్తి హక్కులను మంజూరును వ్యతిరేకించడానికి అవసరమయిన ఏదేని చర్యలను కేంద్ర ప్రభుత్వం తరపున జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ తీసుకోవచ్చును.

# అధ్యాయం - V

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థచే ఆమోదం

**కొన్ని కార్యకలాపాలను చేపట్టడం కోసం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థచే ఆమోదం**

19. (1) పరిశోధన కోసం లేదా వాణిజ్య వినియోగం కోసం లేదా జీవ పరిరక్షణ, జీవవనరుల వినియోగం కోసం భారతదేశంలో తటస్థించిన ఏదేని జీవవనరు లేదా దానితో సంబంధం గల సహసంబంధ పరిజ్ఞానాన్ని పొందడానికి లేదా భారతదేశంలో తటస్థిస్తున్న లేదా పొందిన జీవవనరుకు సంబంధించిన ఏదేని పరిశోధన ఫలితాలను బదిలీ చేయాలని ఉద్దేశిస్తున్న 3వ విభాగంలోని (2)వ ఉప విభాగంలో నిర్దేశించిన ఎవరేని వ్యక్తి, నిర్ణయించే విధంగా నిర్ణీత ఫారంలో అట్టి ఫీజుల చెల్లింపుతో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు దరఖాస్తు చేయాలి.

(2) 6వ విభాగంలోని (1) ఉప విభాగంలో నిర్దేశించబడిన, భారతదేశంలోనైనా లేదా భారతదేశం వెలుపలలోనైనా ఏదేని పేటెంటు కోసం లేదా మేధోసంపత్తి రక్షణకు సంబంధించిన ఏదేని విధానం కోసం దరఖాస్తు చేయాలని ఉద్దేశిస్తున్న ఎవరేని వ్యక్తి నిర్ణయించే విధంగా అట్టి విధానంలో అట్టి నిర్ణీత ఫారంలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు దరఖాస్తు చేయవచ్చును.

(3) (1)వ ఉప విభాగం లేదా (2)వ ఉప విభాగం క్రింద దరఖాస్తు అందిన మీదట, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అది యుక్తమని భావించిన విధంగా సంప్రదింపులు జరిపిన తరువాత, అవసరమయినట్లయితే దీనికోసం ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీని సంప్రదించిన తరువాత, రాయల్టీ రూపంలో ఛార్జీలను విధించడంతో సహా ఇందుకోసం చేసిన ఏదేని నిబంధనావళులకు లోబడి, అది యుక్తమని భావించిన విధంగా అట్టి నియమనిబంధనలకు లోబడి ఉత్తరువు ద్వారా ఆమోదాన్ని ఇవ్వవచ్చును లేదా వ్రాత పూర్వకంగా కారణాలను

నమోదుచేసి దరఖాస్తును తిరస్కరించవచ్చును. అయితే, ప్రభావిత వ్యక్తికి తన వాదనను వినిపించుకోవడానికి అవకాశాన్ని కల్పించకుండా తిరస్కరణ ఉత్తరువును చేయరాదు.

(4) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, ఈ విభాగం క్రింద అది జారీచేసే ప్రతి ఆమోదానికి బహిరంగ నోటీసును ఇవ్వాలి.

## జీవవనరు లేదా పరిజ్ఞానం బదిలీ

20. (1) 19వ విభాగం క్రింద ఆమోదం మంజూరును పొందిన వ్యక్తి, సదరు ఆమోదంలో విషయాంశంగా వున్న ఏదేని జీవవనరు లేదా దానితో సంబంధంగల సహసంబంధ పరిజ్ఞానాన్ని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అనుమతితో తప్ప బదిలీ చేయరాదు.

(2) (1)వ ఉప విభాగంలో నిర్దేశించబడిన ఏదేని జీవవనరు లేదా దానితో సంబంధంగల సహసంబంధ పరిజ్ఞానాన్ని బదిలీ చేయాలని ఉద్దేశిస్తున్న ఎవరేని వ్యక్తి నిర్ణయించే విధంగా అట్టి విధానంలో, అట్టి ఫారంలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు దరఖాస్తు చేయాలి.

(3) (2)వ ఉప విభాగం క్రింద దరఖాస్తు అందిన మీదట, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అది యుక్తమని భావించిన విధంగా సంప్రదింపులు జరిపిన తరువాత, అవసరమయినట్లయితే దీని కోసం ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీని సంప్రదించిన తరువాత, రాయల్టీ రూపంలో ఛార్జీలను విధించడంతో సహా, అది యుక్తమని భావించిన విధంగా అట్టి నియమనిబంధనలకు లోబడి ఆమోదాన్ని ఉత్తరువు ద్వారా ఇవ్వవచ్చును లేదా వ్రాతపూర్వకంగా కారణాలను నమోదుచేసి దరఖాస్తును తిరస్కరించవచ్చును. అయితే, ప్రభావిత వ్యక్తికి తన వాదనను వినిపించుకోవడానికి అవకాశాన్ని కల్పించకుండా తిరస్కరణ ఉత్తరువు చేయరాదు.

(4) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఈ విభాగం క్రింద అది జారీ చేసే ప్రతి ఆమోదానికి బహిరంగ నోటీసును ఇవ్వాలి.

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థచే న్యాయోచిత ప్రయోజన పంపకం నిర్ధారణ

21. (1) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ 19 లేదా 20వ విభాగం క్రింద ఆమోదాలను మంజూరు చేస్తూ అట్టి ఆమోదం కోసం దరఖాస్తు చేస్తున్న వ్యక్తి, స్థానిక సంస్థలు, ప్రయోజన హక్కుదారులు మధ్య పరస్పర అంగీకార నియమనిబంధనలకనుగుణంగా వినియోగించుకొనిన జీవవనరులు, వాటి అనుబంధోత్పత్తులు, ఆవిష్కరణలు, వాటి వాడకం, వర్తింపులతో సహసంబంధ పద్ధతులు, దానితో సంబంధంగల పరిజ్ఞానం వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల న్యాయోచిత పంపకాన్ని సాధించేలా మంజూరు చేసిన ఆమోదానికి లోబడి నియమనిబంధనలు వుండేలా చూడాలి.

(2) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఇందుకోసం చేసిన ఏవేని నిబంధనావళు లకు లోబడి, ఈ క్రింది విధానంలో ఏదేని లేదా మొత్తంగా అమలుపర్చి ప్రయోజన పంపకాన్ని నిర్ధారించాలి. అవేమిటంటే –

(a) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు లేదా ప్రయోజన హక్కుదారులను గుర్తించిన పక్షంలో అట్టి ప్రయోజన హక్కుదారులకు మేథోసంపత్తి ఉమ్మడి యాజమాన్య హక్కు మంజూరు.

(b) సాంకేతిక పరిజ్ఞానం బదిలీ.

(c) ప్రయోజన హక్కుదారులకు ఉత్తమ జీవన ప్రమాణాలను సమకూర్చగలిగే అట్టి ప్రాంతాలలో ఉత్పత్తి, పరిశోధన, అభివృద్ధియున్నట్లు నిర్ధారణ.

(d) జీవవనరుల పరిశోధన, అభివృద్ధి, జీవ పరిరక్షణ, జీవ వినియోగానికి సంబంధించి భారతీయ శాస్త్రవేత్తలు, ప్రయోజన హక్కుదారులు, స్థానిక ప్రజలతో సంఘం.

(e) ప్రయోజన హక్కుదారులకు సహాయం అందించడం కోసం వెంచర్ కాపిటల్ ఫండ్‌ను ఏర్పాటుచేయడం.

(f) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ యుక్తమని భావించిన విధంగా ప్రయోజన హక్కుదారులకు ద్రవ్య నష్ట పరిహారం, ద్రవ్యయేతర ప్రయోజనాల చెల్లింపు.

(3) ప్రయోజన పంపకం రూపంలో ఏదేని నగదు మొత్తానికి ఉత్తరువు చేసిన పక్షంలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆ మొత్తాన్ని జాతీయ జీవవైవిధ్య నిధికి జమచేయవలసిందిగా ఆదేశించవచ్చును. అయితే, జీవవనరు లేదా పరిజ్ఞానాన్ని నిర్ధిష్ట వ్యక్తి లేదా వ్యక్తుల సమూహం లేదా సంస్థల నుండి వినియోగించుకొనిన సందర్భంలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, ఆ మొత్తాన్ని ఏదేని ఒప్పందం నిబంధనలకనుగుణంగాను, అది యుక్తమని భావించిన అట్టి విధానంలో నేరుగా అట్టి వ్యక్తికి లేదా వ్యక్తుల సమూహానికి లేదా సంస్థలకు చెల్లించాలని ఆదేశించవచ్చును.

(4) ఈ విభాగం ఉద్దేశాల కోసం, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, నిబంధనావళుల ద్వారా మార్గదర్శకాలను రూపొందించాలి.

# అధ్యాయం - VI

## రాష్ట్ర జీవవైవిధ్య మండలి

**రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఏర్పాటు**

22. (1) రాష్ట్ర ప్రభుత్వం అధికారిక రాజపత్రంలో ప్రకటన ద్వారా నిర్ణయించే విధంగా అట్టి తేదీ నుండి అమలుతో (రాష్ట్రం పేరు) జీవవైవిధ్య మండలిగా పిలువబడే రాష్ట్రానికి ఒక జీవవైవిధ్య మండలిని ఈ చట్టంలోని ఉద్దేశాల కోసం రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటుచేయబడాలి.

(2) ఈ విభాగంలో ఏమి వున్నప్పటికీ, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి రాష్ట్ర జీవవైవిధ్య మండలిని ఏర్పాటు చేయకూడదు. కేంద్ర పాలిత ప్రాంతానికి సంబంధించి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆ కేంద్ర పాలిత ప్రాంతం కోసం రాష్ట్ర జీవవైవిధ్య మండలి అధికారాలను వినియోగించి, విధులను నిర్వర్తించాలి. అయితే, ఏదేని కేంద్ర పాలిత ప్రాంతం విషయంలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఈ ఉప విభాగం క్రింద తన అధికారాలను లేదా విధులను అన్నిటిని లేదా దేనినైనా కేంద్రప్రభుత్వం నిర్ధిష్టపర్చే విధంగా అట్టి వ్యక్తి లేదా వ్యక్తుల సమూహానికి బదలాయించవచ్చును.

(3) మండలిపైన పేర్కొనిన పేరుమీద శాశ్వత వారసత్వాన్ని, సాధారణ ముద్రను కలిగివుంటూ, స్థిర చరాస్తుల రెండింటిని, ఆస్తి కొనుగోలు, నిర్వహణ, విక్రయం అధికారాలతో, ఒప్పందాలను కుదుర్చుకోవడానికి, దావా వేయడానికి, దావా ఎదుర్కోవడానికి ఒక సంఘటిత సంస్థగా వుంటుంది.

(4) మండలి ఈ క్రింది సభ్యులతో ఇమిడి వుండాలి, వారెవరంటే –

(a) రాష్ట్ర ప్రభుత్వం నియమించబోయే ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ – ఆయన / ఆమె జీవవైవిధ్యం సంరక్షణ, సుస్థిర వినియోగం, ప్రయోజనాల న్యాయోచిత

పంపకం సంబంధించిన అంశాలలో తగినంత పరిజ్ఞానం, అనుభవాన్ని కలిగివున్న ప్రసిద్ధ వ్యక్తి అయి వుండాలి.

(b) రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత శాఖలకు ప్రాతినిధ్యం వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించే ఐదుగురుకు తక్కువ కాకుండా పదవిరీత్యా సభ్యులు.

(c) జీవవైవిధ్య సంరక్షణ, జీవవనరుల సుస్థిర వినియోగం, జీవవనరుల వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల న్యాయోచిత పంపకానికి సంబంధించిన అంశాలలో నిపుణులైన వారి నుండి నియమించే ఐదుగురుకు తక్కువ కాకుండా సభ్యులు.

(5) రాష్ట్ర జీవవైవిధ్య మండలి ప్రధాన కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వంచే అధికారిక రాజపత్రంలో ప్రకటన ద్వారా నిర్ధిష్టపర్చే విధంగా అట్టి ప్రదేశంలో వుండాలి.

## రాష్ట్ర జీవవైవిధ్య మండలి విధులు

23. రాష్ట్ర జీవవైవిధ్య మండలి విధులు ఈ క్రింది విధంగా వుంటాయి

(a) కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఏవేని మార్గదర్శకాలకు లోబడి, జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవవనరుల వినియోగం ద్వారా సమకూడుతున్న ప్రయోజనాల న్యాయోచిత పంపకానికి సంబంధించిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం.

(b) భారతీయుల నుండి ఏదేని జీవవనరుల వాణిజ్య వినియోగం కోసం లేదా జీవ పరిరక్షణ, జీవవనరుల వినియోగం కోసం అందిన అభ్యర్థనలకు ఆమోదాలను లేదా ఇతర విధంగా మంజూరు చేస్తూ క్రమబద్ధీకరించడం.

(c) ఈ చట్టం క్రింద నిబంధనలను అమలు పర్చడానికి అవసరమయిన విధంగా లేదా రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయించబడే విధంగా అట్టి ఇతర విధులను నిర్వర్తించడం.

## సంరక్షణ మొదలగు అంశాల ఉద్దేశాలను ఉల్లంఘిస్తున్న కొన్ని కార్యకలాపాలను పరిమితం చేయడానికి రాష్ట్ర జీవవైవిధ్య మండలి యొక్క అధికారం.

24. (1) 7వ విభాగంలో నిర్దేశింపబడిన ఏదేని కార్యకలాపాన్ని చేపట్టాలని ఉద్దేశిస్తున్న ఎవరేని భారతీయ పౌరుడు లేదా భారతదేశంలో రిజిస్టరు అయిన సంఘటిత సంస్థ, వ్యవస్థ లేదా సంఘం రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయించే విధంగా అట్టి ఫారంలో ముందస్తు సమాచారాన్ని రాష్ట్ర జీవవైవిధ్య మండలికి ఇవ్వాలి.

(2) (1)వ ఉప విభాగం క్రింద సమాచారం అందిన మీదట రాష్ట్ర జీవవైవిధ్య మండలి సంబంధిత స్థానిక సంస్థలతో సంప్రదించడం, దాని సంరక్షణకు సంబంధించి అవసరమయిన అట్టి విచారణ చేసిన మీదట, అట్టి కార్యకలాపం జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగం లేదా అట్టి కార్యకలాపం ద్వారా సమకూడుతున్న ప్రయోజనాల న్యాయోచిత పంపకానికి హానికరంగా లేదా విరుద్ధంగా వుందని అభిప్రాయంగా వున్నట్లయితే, యుక్తమని భావించిన విధంగా, ఏదేని కార్యకలాపాన్ని ఉత్తరువు ద్వారా నిషేధించడం లేదా పరిమితం చేయడం చేయవచ్చును. అయితే, ప్రభావిత వ్యక్తికి తన వాదనను వినిపించుకోవడానికి అవకాశాన్ని కల్పించకుండా అట్టి ఉత్తరువును జారీచేయరాదు.

(3) (1)వ ఉప విభాగంలో నిర్దేశించబడిన ఫారంలో ఇచ్చిన ఏదేని సమాచారం రహస్యంగా వుంచి, దానితో సంబంధంలేని ఎవరేని వ్యక్తికి ఉద్దేశ పూర్వకంగా గాని లేదా ఉద్దేశరహితంగా గాని వెల్లడి చేయరాదు.

## 9 నుంచి 17 విభాగాలలోని నిబంధనలను కొన్ని మార్పులతో రాష్ట్ర జీవవైవిధ్య మండలికి వర్తింపు చేయడం

25. 9 నుంచి 17 విభాగాలలోని నిబంధనలు రాష్ట్ర జీవవైవిధ్య మండలికి వర్తింప చేయాలి. అది క్రింది మార్పులకు లోబడి అమలులో వుంటాయి, అవేమిటంటే;

(a) కేంద్ర ప్రభుత్వానికి నిర్దేశాలను 'రాష్ట్ర ప్రభుత్వానికి నిర్దేశాలు'గా అర్థం చేసుకోవాలి.

(b) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు నిర్దేశాలను 'రాష్ట్ర జీవవైవిధ్య మండలి'కి నిర్దేశాలుగా అర్థం చేసుకోవాలి. 9 నుంచి 17 విభాగాలలోని నిబంధనలను మార్పులతో రాష్ట్ర జీవవైవిధ్య మండలికి వర్తింపు చేయడం.

(c) భారతీయ సంచిత నిధికి నిర్దేశాలను 'రాష్ట్ర సంచిత నిధి'కి నిర్దేశాలుగా అర్థం చేసుకోవాలి.

# అధ్యాయం – VII

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆర్థిక వనరులు, ఖాతాలు, ఆడిట్

### కేంద్ర ప్రభుత్వంచే గ్రాంట్లు, రుణాలు

26. కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం శాసనం ద్వారా పార్లమెంటు తగురీతిగా ద్రవ్య వినియోగం తరువాత, ఈ చట్టం ఉద్దేశాల కోసం వినియోగిస్తున్నందుకు, కేంద్ర ప్రభుత్వం యుక్తమని భావించిన విధంగా అట్టి నగదు మొత్తాలను గ్రాంట్లు లేదా రుణాలు రూపంలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు చెల్లించనగును.

### జాతీయ జీవవైవిధ్య నిధి ఏర్పాటు

27. (1) జాతీయ జీవవైవిధ్య నిధి అని పిలిచే ఒక నిధిని ఏర్పాటు చేసి, ఈ క్రింది వాటిని అందులో జమచేయాలి.

(a) 26వ విభాగం క్రింద జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు మంజూరు చేసిన ఏవేని గ్రాంట్లు, రుణాలు.

(b) ఈ చట్టం క్రింద జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థచే స్వీకరించబడిన అన్ని ఛార్జీలు, రాయల్టీలు.

(c) కేంద్ర ప్రభుత్వంచే నిర్ణయించబడే విధంగా అట్టి ఇతర వనరుల నుండి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ స్వీకరించిన అన్ని నగదు మొత్తాలు.

(2) నిధిని ఈ క్రింది వాటికి వర్తింపుచేయాలి :–

(a) ప్రయోజన హక్కుదారులకు ప్రయోజనాల పంపిణీకి.

(b) జీవవనరుల సంరక్షణ, అభివృద్ధి, వినియోగించుకొన్న అట్టి జీవవనరులు లేదా వాటికి సంబంధించిన పరిజ్ఞానాన్ని పొందినట్టి ప్రాంతాల సంరక్షణ, అభివృద్ధి.

(c) సంబంధిత స్థానిక సంస్థలతో సంప్రదించి, (b) ఖండంలో నిర్దేశించిన ప్రాంతాల సామాజిక ఆర్థికాభివృద్ధి.

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ వార్షిక నివేదిక

28. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నిర్ణయించే విధంగా అట్టి రీతిలో, ప్రతి సంవత్సరం అట్టి సమయంలో గత ఆర్థిక సంవత్సరంలోని తన కార్యకలాపాల పూర్తి వివరాలను పొందుపరుస్తూ తన వార్షిక నివేదికను తయారుచేసి, కేంద్ర ప్రభుత్వానికి ఖాతాల ఆడిట్ ప్రతిని, దానిపై ఆడిటర్ల నివేదికతో సహా నిర్ణయించే విధంగా అట్టి తేదీకి ముందు సమకూర్చాలి.

## బడ్జెట్ ఖాతాలు, ఆడిట్

29. (1) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ బడ్జెట్‌ను తయారుచేసి, సక్రమమయిన ఖాతాలను, ఇతర సంబంధిత రికార్డులను (జాతీయ జీవవైవిధ్య నిధి ఖాతాలు, ఇతర సంబంధిత రికార్డులతో సహా) నిర్వహించాలి. భారత కంప్ట్రోలరు మరియు ఆడిటర్ జనరలుతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వంచే నిర్ణయించబడే విధంగా అట్టి రీతిలో వార్షిక ఖాతాల వివరణను తయారుచేయాలి.

(2) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఖాతాలను కంప్ట్రోలరు ఆడిటర్ జనరలుచే నిర్ధిష్టపర్చే విధంగా అట్టి వ్యవధులలో ఆడిట్ చేయాలి. అట్టి ఆడిట్ సందర్భంగా ఖర్చుచేసిన వ్యయాన్ని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ భారత కంప్ట్రోలరు ఆడిటర్ జనరలుకు చెల్లించవచ్చును.

(3) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఖాతాల ఆడిట్ సందర్భంగా కంప్ట్రోలరు ఆడిటర్ జనరలు, నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తి అట్టి ఆడిట్ సందర్భంగా, ప్రభుత్వ ఖాతాల ఆడిట్ సందర్భంగా కంప్ట్రోలరు ఆడిటర్ జనరల్ సాధారణంగా కలిగివుండే అవే హక్కులు, సదుపాయాలు, అధికారాన్ని కలిగి వుంటారు. నిర్ధిష్టంగా పుస్తకాలు, ఖాతాలు, వీటి సంబంధ రసీదులు, ఇతర దస్తావేజులు, పత్రాలను దాఖలు చేయవలసిందిగా కోరడానికి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు చెందిన ఏవేని కార్యాలయాలను తనిఖీ చేయడానికి హక్కును కలిగి వుంటారు.

(4) భారతీయ కంప్ట్రోలరు ఆడిటర్ జనరలు లేదా ఇందుకోసం ఆయనచే నియమించబడిన ఏవరేని ఇతర వ్యక్తి ధృవీకరించిన విధంగా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఖాతాలను, వాటిపై ఆడిట్ నివేదికతో సహా వార్షికంగా కేంద్ర ప్రభుత్వానికి పంపాలి.

**వార్షిక నివేదికను పార్లమెంటు సమక్షంలో వుంచడం.**

30. కేంద్ర ప్రభుత్వం వార్షిక నివేదికను, ఆడిటర్ల నివేదికను సాధ్యమైనంతవరకు వారికి అందిన వెంటనే పార్లమెంటులో ప్రతిని సభాసమక్షంలో వుంచాల్సిన అవసరం వుంది.

# అధ్యాయం - VIII

## రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆర్థిక వనరులు, ఖాతాలు, ఆడిట్ అంశాలు

### రాష్ట్ర ప్రభుత్వంచే జీవవైవిధ్య మండలికి నగదు గ్రాంట్లు

31. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం రాష్ట్ర శాసన సభచే తగురీతిగా ద్రవ్య వినియోగం ఆమోదం తరువాత, ఈ చట్టం ఉద్దేశాల కోసం వినియోగిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం యుక్తమని భావించిన విధంగా అట్టి నగదు మొత్తాలను గ్రాంట్లు లేదా రుణాల రూపంలో రాష్ట్ర జీవవైవిధ్య మండలికి చెల్లించనగును.

### రాష్ట్ర జీవవైవిధ్య నిధి ఏర్పాటు

32. (1) 'రాష్ట్ర జీవవైవిధ్య నిధి' అనిపిలిచేలాగా నిధిని ఏర్పాటుచేసి, ఈ క్రిందివాటిని అందులో జమచేయాలి.

(a) 31వ విభాగం క్రింద రాష్ట్ర జీవవైవిధ్య మండలికి మంజూరు చేసిన ఏవేని గ్రాంట్లు, రుణాలు.

(b) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థచే మంజూరు చేయబడిన ఏవేని గ్రాంట్లు లేదా రుణాలు.

(c) రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయించబడే విధంగా అట్టి ఇతర వనరుల నుండి రాష్ట్ర జీవవైవిధ్య మండలి స్వీకరించిన అన్ని మొత్తాలు.

(2) రాష్ట్ర జీవవైవిధ్య నిధిని ఈ క్రింది వాటికి వర్తింపచేయాలి.

(a) వారసత్వ స్థలాల నిర్వహణ, సంరక్షణ

(b) 37వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద ప్రకటన ద్వారా ఆర్థికంగా నష్టపోయిన ప్రజలలో ఏదేని వర్గానికి నష్టపరిహారం లేదా పునరావాసం కల్పించడానికి

(c) జీవవనరుల సంరక్షణ, అభివృద్ధి

(d) సంబంధిత స్థానిక సంస్థలతో సంప్రదించి 24వ విభాగం క్రింద చేసిన ఏదేని ఉత్తరువుకు లోబడి వినియోగించుకోవడానికి జీవవనరు లేదా సహసంబంధ పరిజ్ఞానాలను పొందినట్టి ఆయా ప్రాంతాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి.

(e) ఈ చట్టం క్రింద ఆధీకృత ఉద్దేశాల కోసం ఖర్చుచేసిన వ్యయాలను భరించడం.

### రాష్ట్ర జీవవైవిధ్య మండలి వార్షిక నివేదికను రాష్ట్ర ప్రభుత్వ సమక్షంలో వుంచడం

33. రాష్ట్ర జీవవైవిధ్య మండలి నిర్ణయించే విధంగా అట్టి రీతిలో ప్రతి సంవత్సరం అట్టి సమయంలో గత ఆర్థిక సంవత్సరంలోని తన కార్యకలాపాల పూర్తి వివరాలను పొందుపరుస్తూ తన వార్షిక నివేదికను తయారుచేసి, అందుకు సంబంధించిన ప్రతి నొకదానిని రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలి.

### రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఖాతాల ఆడిట్

34. రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఖాతాలను రాష్ట్ర అకౌంటెంట్ జనరలుతో సంప్రదించి, నిర్ణయించిన విధంగా అట్టి విధానంలో నిర్వహించి, ఆడిట్ చేయాలి. రాష్ట్ర జీవవైవిధ్య మండలి నిర్ణయించే విధంగా అట్టి తేదీకి ముందు ఖాతాలను ఆడిట్ చేసిన ప్రతిని, దానిపై ఆడిటర్ల నివేదికతో సహా రాష్ట్ర ప్రభుత్వానికి సమకూర్చాలి.

### రాష్ట్ర జీవవైవిధ్య మండలి వార్షిక నివేదికను రాష్ట్ర శాసన సభ సమక్షంలో వుంచడం

35. రాష్ట్ర ప్రభుత్వం వార్షిక నివేదిక, ఆడిటర్ల నివేదికను సాధ్యమైనంతవరకు వారికి అందిన వెంటనే రాష్ట్ర శాసనసభలో ప్రతిని, సభాసమక్షంలో వుంచాల్సిన అవసరం వుంది.

# అధ్యాయం - IX

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధులు

**కేంద్ర ప్రభుత్వం జీవవైవిధ్యానికి సంబంధించి సంరక్షణ మొదలగు అంశాల కోసం జాతీయ వ్యూహాలు, ప్రణాళిక మొదలగునవి అభివృద్ధి పర్చడం.**

36. (1) జీవవైవిధ్య పరిరక్షణ, అభివృద్ధి, సుస్థిర వినియోగం కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రణాళికలను, వ్యూహాలను, కార్యక్రమాలను అభివృద్ధిపర్చాలి. ఇందులో జీవవనరుల సుసంపన్న ప్రాంతాల గుర్తింపు, పర్యవేక్షణ, స్వస్థాన ప్రాంతాలలో, స్వస్థానేతర ప్రాంతాల వెలుపల అభివృద్ధి, జీవవనరుల సంరక్షణ కోసం చర్యలు, పరిశోధన, శిక్షణ. జీవవైవిధ్యానికి సంబంధించి అవగాహనను పెంచడానికి ప్రజలను చైతన్య పర్చడం వంటి చర్యలు చేరివున్నాయి.

(2) కేంద్ర ప్రభుత్వం జీవవైవిధ్యంలో సుసంపన్నమైన ఏదేని ప్రాంతం, జీవవనరులు, వాటి ఉనికికి సంబంధించి అధిక వినియోగం, దుర్వినియోగం లేదా నిర్లక్ష్యం ద్వారా ముప్పు తేవడం జరుగుతున్నదని విశ్వసించే కారణం వున్న పక్షంలో తక్షణ నివారణ చర్యలను తీసుకోవడానికి, సాధ్యమైన మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సమకూర్చవలసిన లేదా అవసరమయిన ఏదేని సాంకేతిక, ఇతర సహాయాలను అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలను జారీచేయాలి.

(3) కేంద్ర ప్రభుత్వం అమలు సాధ్యమైనంతమేరకు అది సముచితమని భావించిన చోట, జీవవైవిధ్యం సంరక్షణ, అభివృద్ధి, సుస్థిర వినియోగ అంశాలను సంబంధిత రంగం లేదా విభిన్న రంగాల ప్రణాళికలు, కార్యక్రమాలు, విధానాలలోకి ఏకీకృతం చేయాలి.

(4) కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది చర్యలను చేపట్టాలి :-

(i) అవసరమయిన చోట, జీవవైవిధ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపించే ఆ ప్రాజెక్టు పర్యావరణ ప్రభావం మదింపు కోసం, అట్టి ప్రభావాల

నివారణ లేదా కనిష్టతరం చేసే ఉద్దేశంతో, అట్టి మదింపులో ప్రజల భాగస్వామ్యం కోసం సముచిత చర్యలను సమకూర్చడం.

(ii) జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగం, మానవ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపించే బయోటెక్నాలజీ ద్వారా జీవించివున్న జీవరాశుల వినియోగం, విడుదలతో సహసంబంధంగల ప్రమాదాలను క్రమబద్ధీకరణ, నిర్వహణ లేదా నియంత్రణకు చర్యలు.

(5) కేంద్ర ప్రభుత్వం జీవవైవిధ్యానికి సంబంధించిన స్థానిక ప్రజల పరిజ్ఞానాన్ని గౌరవించడానికి, కాపాడటానికి, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ సిఫారసు చేసిన విధంగా అట్టి చర్యల ద్వారా కృషి చేయాలి. ఇందులో స్థానిక, రాష్ట్ర లేదా జాతీయ స్థాయిలలో అట్టి పరిజ్ఞానం రిజిస్ట్రేషన్, ప్రత్యేక విధానంతో సహా కాపాడటానికి ఇతర చర్యలు చేరి వుండవచ్చును.

**వివరణ :–** ఈ విభాగం ఉద్దేశాల కోసం

(a) "స్వస్థాన ప్రాంతం వెలుపల సంరక్షణ" అంటే జీవవైవిధ్య అంశాల సంరక్షణ వాటి సహజ ఉనికికి వెలుపల అని అర్థం.

(b) "స్వస్థాన ప్రాంతంలో సంరక్షణ" అంటే జీవావరణ వ్యవస్థ, సహజ సిద్ధ ఉనికిలోగల ప్రదేశాల సంరక్షణ. వాటి చుట్టు ప్రక్కలలో స్వయం పోషకత్వంగల జాతుల నిర్వహణ, సేకరణ, గృహసంబంధ లేదా సాగుచేసిన జాతుల సందర్భంలో, వాటి ప్రత్యేక ఆస్తుల పరిధిలో అభివృద్ధి పర్చిన చుట్టుప్రక్కలలో సంరక్షణ అని అర్థం.

## జీవవైవిధ్య వారసత్వ స్థలాలు

37. (1) ఆ సమయంలో అమలులో వున్న ఏదేని ఇతర చట్టానికి ప్రతికూలం కాకుండా, ఆయా సమయాలలో స్థానిక సంస్థలతో సంప్రదించి, ఈ చట్టం క్రింద జీవవైవిధ్యం సుసంపన్నం గల ప్రాంతాలను వారసత్వ స్థలాలుగా అధికారిక గెజిట్‌లో ప్రకటించవచ్చును.

(2) రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, అన్ని వారసత్వ స్థలాల నిర్వహణ, సంరక్షణ కోసం నియమావళులను రూపొందించవచ్చును.

(3) రాష్ట్ర ప్రభుత్వం అట్టి ప్రకటన ద్వారా ఆర్థికంగా నష్టపోయిన ఎవరేని వ్యక్తి లేదా ప్రజలలో ఏదేని వ్యర్థానికి నష్టపరిహారాన్ని లేదా పునరావాసం కల్పించడానికి పథకాలను రూపొందించాలి.

## ముప్పు తెచ్చే లేదా అంతరించిపోతున్న జాతులను ప్రకటించడానికి కేంద్ర ప్రభుత్వ అధికారం

38. ఆ సమయంలో అమలులో వున్న ఏదేని ఇతర చట్టంలోని నిబంధనలకు ప్రతికూలం కాకుండా, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వం, ఆయా సమయాలలో, నిర్మూలన అంచున వున్న లేదా భవిష్యత్తులో నిర్మూలన జరుగుతుందని భావిస్తున్న ఏవేని జాతులను ముప్పు తెచ్చే లేదా అంతరించి పోతున్న జాతులుగా ప్రకటించవచ్చును. ఏదేని ఉద్దేశంకోసం వాటికి సంబంధించిన సేకరణను నిషేదించడం లేదా క్రమబద్ధీకరించడం, ఆయాజాతుల పునరావాసానికి, భద్రపర్చడానికి సముచిత చర్యలను తీసుకోవాలి.

## విక్షిప్త స్థానాలను నిర్దేశించడానికి కేంద్ర ప్రభుత్వ అధికారం

39. (1) కేంద్ర ప్రభుత్వం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థతో సంప్రదించి జీవవనరుల వివిధ రకాలకు ఈ చట్టం క్రింద సంస్థలను నిక్షిప్త స్థానాలుగా నిర్దేశించవచ్చును.

(2) నిక్షిప్త స్థానాల వద్ద డిపాజిట్ చేసిన ఆధార నమూనాలతో సహా జీవ పదార్థాలను సురక్షితంగా భద్రపర్చాలి.

(3) ఎవరేని వ్యక్తిచే కనుగొనబడిన ఏదేని క్రొత్త జాతిని ఈ ఉద్దేశం కోసం నిర్దేశించిన నిక్షిప్త స్థానాలకు లేదా సంస్థలకు తెలియజేయాలి. ఆధార నమూనాను అట్టి నిక్షిప్త స్థానం లేదా సంస్థ వద్ద డిపాజిట్ చేయాలి.

## కొన్ని జీవవనరులకు మినహాయింపునివ్వడానికి కేంద్ర ప్రభుత్వ అధికారం

40. ఈ చట్టంలో ఏమి వున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థతో సంప్రదించి అధికార రాజపత్రంలో ప్రకటన ద్వారా సాధారణంగా వాణిజ్య సరుకులుగా లావాదేవీలు నిర్వహించే జీవవనరులతో సహా ఏదేని వస్తువులకు ఈ చట్టంలోని నిబంధనలు వర్తింపు చేయకూడదని ప్రకటించవచ్చును.

# అధ్యాయం - X

## జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు

**జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటు**

41. (1) ప్రతి స్థానిక సంస్థ జీవన అధికార పరిధిలోపు జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగం, పత్రాలు సమకూర్చడం వంటి అంశాలను అభివృద్ధి పర్చే ఉద్దేశం కోసం ఒక జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటుచేయాలి. ఇందులో వనరుల ఉనికి ప్రదేశాలను పరిరక్షించడం, భూమిలోగల జీవజాతులు, జానపదరకాలు, పంటల రకాలు, పెంచుకొనిన పశువులు, జంతువుల జాతులు, సూక్ష్మ జీవరాశుల సంరక్షణ, జీవవైవిధ్యానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని కాలక్రమంలో పొందుపర్చడం వంటి విషయాలు చేరివున్నాయి.

వివరణ :- ఈ ఉప విభాగం ఉద్దేశాల కోసం

(a) "కల్టివర్స్" అంటే ఉత్పత్తి చేసి, సాగుక్రింద వుంచిన లేదా సాగు ఉద్దేశాల కోసం నిర్ధిష్ట జాతిగా వున్న ఒకే రకమయిన మొక్కల సముదాయం అని అర్థం.

(b) "జానపద రకం" అంటే అభివృద్ధి చేసి, పెంచిన, రైతులలో అనియత పద్ధతిలో మార్పిడి చేసుకొనిన 'సాగుచేసిన రకం' అని అర్థం.

(c) "భూ జాతి" అంటే ప్రాచీన రైతులు, వారి వారసులచే పెంచబడినట్టి ప్రాచీన పంట రకం అని అర్థం.

(2) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, రాష్ట్ర జీవవైవిధ్య మండళ్లు జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ప్రాదేశిక అధికార పరిధిలోపు తటస్థించిన జీవవనరులు అట్టి జీవవనరులతో సంబంధంగల పరిజ్ఞానం వినియోగానికి సంబంధించి ఏదేని నిర్ణయాన్ని తీసుకొంటున్నప్పుడు జీవవైవిధ్య యాజమాన్య కమిటీలను సంప్రదించాలి.

(3) జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు వాటి ప్రాదేశిక అధికార పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుండి వాణిజ్య పరమయిన ఉద్దేశాల కోసం ఏదేని జీవవనరు వినియోగించుకొన్నందుకు లేదా సేకరించుకోవడానికి వచ్చిన ఎవరేని వ్యక్తి నుండి సేకరణ ఫీజులుగా ఛార్జీలను విధించవచ్చును.

# అధ్యాయం – XI

## స్థానిక జీవవైవిధ్య నిధి

### స్థానిక జీవవైవిధ్య నిధికి గ్రాంట్లు

42. రాష్ట్ర ప్రభుత్వం ఇందు కోసం శాసనం ద్వారా రాష్ట్ర శాసనసభచే తగురీతిగా ద్రవ్య వినియోగం చేసిన తరువాత, ఈ చట్టం ఉద్దేశాల కోసం వినియోగిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం యుక్తమని భావించిన విధంగా అట్టి నగదు మొత్తాలను గ్రాంట్లు లేదా రుణాల రూపంలో స్థానిక జీవవైవిధ్య నిధికి చెల్లించనగును.

### స్థానిక జీవవైవిధ్య నిధి ఏర్పాటు

43. (1) ఏదేని స్వయం పరిపాలన సంస్థ పనిచేస్తున్న చోట రాష్ట్ర ప్రభుత్వంచే ప్రకటించబడిన ప్రతి ప్రాంతంలో స్థానిక జీవవైవిధ్య నిధి అని పిలిచే ఒక నిధిని ఏర్పాటుచేయబడాలి. ఈ క్రింది వాటికి సంబంధించిన మొత్తాలను జమచేయాలి –

(a) 42వ విభాగం క్రింద మంజూరు చేసిన ఏవేని గ్రాంట్లు, రుణాలు

(b) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ మంజూరు చేయబడిన ఏవేని గ్రాంట్లు లేదా రుణాలు

(c) రాష్ట్ర జీవవైవిధ్య మండళ్లచే మంజూరు చేయబడిన ఏవేని గ్రాంట్లు లేదా రుణాలు

(d) జీవవైవిధ్య యాజమాన్య కమిటీలచే స్వీకరించబడిన 41 విభాగంలోని (3)వ ఉప విభాగంలో నిర్దేశించిన ఫీజులు

(e) రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయించబడే విధంగా అట్టి ఇతర వనరుల నుండి స్థానిక జీవవైవిధ్య నిధికి అందిన అన్ని మొత్తాలు.

## స్థానిక జీవవైవిధ్య నిధి వర్తింపు

44. (1) (2)వ ఉప విభాగంలోని నిబంధనలకు లోబడి, స్థానిక జీవవైవిధ్య నిధి నిర్వహణ, సంరక్షణ, అట్టి నిధిని వర్తింపుచేయాల్సిన ఆయా ఉద్దేశాలు రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయించే విధానంలో వుండాలి.

(2) నిధిని సంబంధిత స్థానిక సంస్థ అధికార పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో జీవవైవిధ్య సంరక్షణ, అభివృద్ధి కోసం, ఇప్పటి వరకు జీవవైవిధ్య, సంరక్షణతో సంబంధంగల అట్టి వర్గాల ప్రయోజనం కోసం వినియోగించాలి.

## జీవవైవిధ్య యాజమాన్య కమిటీల వార్షిక నివేదిక

45. స్థానిక జీవవైవిధ్య నిధి సంరక్షణను నిర్వహిస్తున్న వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించే విధంగా అట్టి రీతిలో, ప్రతి సంవత్సరం అట్టి సమయంలో గత ఆర్థిక సంవత్సరంలోని తన కార్యకలాపాల పూర్తి వివరాలను సమకూర్చుతూ తన వార్షిక నివేదికను తయారుచేసి, అందుకు సంబంధించిన ప్రతినొకదానిని సంబంధిత స్థానిక సంస్థకు సమర్పించాలి.

## జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఖాతాల పరిశీలన

46. స్థానిక జీవవైవిధ్య నిధి రాష్ట్ర అకౌంటెంట్ జనరలుతో సంప్రదించి నిర్ణయించిన విధంగా అట్టి విధానంలో నిర్వహించి, ఆడిట్ చేయాలి. స్థానిక జీవవైవిధ్య నిధి సంరక్షణను నిర్వహిస్తున్న వ్యక్తి నిర్ణయించే విధంగా అట్టి తేదీకి ముందు ఖాతాలను ఆడిట్ చేసిన ప్రతిని, దానిపై ఆడిటర్ల నివేదికతో సహా సంబంధిత స్థానిక సంస్థకు సమకూర్చాలి.

## జీవవైవిధ్య యాజమాన్య కమిటీ వార్షిక నివేదిక మొదలయినవి జిల్లా మేజిస్ట్రేట్‌కు సమర్పించడం

47. 41వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద ఒక జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటుచేస్తున్న ప్రతి స్థానిక సంస్థ, అట్టి కమిటీకి సంబంధించి వరుసగా 45, 46 విభాగాలలో నిర్దేశించిన విధంగా వార్షిక నివేదికను, ఖాతాలను ఆడిట్ చేసిన ప్రతిని, దానిపై ఆడిటర్ల నివేదికతో సహా స్థానిక సంస్థ ప్రాంతంపై అధికార పరిధిని కలిగి వున్న జిల్లా మేజిస్ట్రేట్‌కు సమర్పించాల్సిన బాధ్యత జీవవైవిధ్య యాజమాన్య కమిటీకి వుంటుంది.

# అధ్యాయం – XII

## ఇతర విషయాలు

### కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలకు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ కట్టుబడి వుండటం

48. (1) ఈ చట్టంలో పైన చెప్పిన నిబంధనలకు ప్రతికూలం కాకుండా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, ఈ చట్టం క్రింద తన కర్తవ్యాలు, విధులను నిర్వర్తించడంలో విధానాల ప్రస్తావనపై కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో దానికి వ్రాత పూర్వకంగా ఇచ్చే అట్టి ఆదేశాలకు కట్టుబడి వుండాలి. అయితే, ఈ ఉప విభాగం క్రింద ఏదేని ఆదేశాన్ని ఇవ్వడానికి ముందు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు ఆచరణ యోగ్యత మేరకు తన అభిప్రాయాలను వ్యక్తపర్చడానికి అవకాశాన్ని ఇవ్వాలి.

(2) ప్రస్తావించిన విషయం విధానంలో ఒకటిగా వున్న లేదా లేకపోయినా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తుదిగా వుండాలి.

### ఆదేశాలను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారం

49. (1) ఈ చట్టంలో పైన చెప్పిన నిబంధనలకు ప్రతికూలం కాకుండా రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఈ చట్టం క్రింద తన కర్తవ్యాలు, విధులను నిర్వర్తించడంలో విధాన ప్రస్తావనలపై రాష్ట్ర ప్రభుత్వం ఆయా సమయాలలో దానికి వ్రాత పూర్వకంగా ఇచ్చే అట్టి ఆదేశాలకు కట్టుబడి వుండాలి. అయితే, ఈ ఉప విభాగం క్రింద ఏదేని ఆదేశాన్ని ఇవ్వడానికి ముందు రాష్ట్ర జీవవైవిధ్య మండలికి ఆచరణ యోగ్యత మేరకు తన అభిప్రాయాలను వ్యక్తపర్చడానికి అవకాశాన్ని ఇవ్వాలి.

(2) ప్రస్తావించిన విషయం విధానంలో ఒకటిగా వున్న లేదా లేకపోయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తుదిగా వుండాలి.

## రాష్ట్ర జీవవైవిధ్య మండళ్ల మధ్య వివాదాల పరిష్కారం

50. (1) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, ఒక రాష్ట్ర జీవవైవిధ్య మండలి మధ్య వివాదం ఉత్పన్నమయినట్లయితే, సదరు ప్రాధికార సంస్థగాని లేదా మండలిగాని ఆయా సందర్భాన్ని బట్టి నిర్ణయించే విధంగా అట్టి సమయంలోపు కేంద్ర ప్రభుత్వానికి అపీలును దాఖలు చేయవచ్చును.

(2) (1)వ ఉప విభాగం క్రింద చేసిన ప్రతి అపీలు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే విధంగా అట్టి రీతిలో వుండాలి.

(3) ఒక అపీలును పరిష్కరించడానికి కార్యాచరణ కేంద్ర ప్రభుత్వంచే నిర్ణయించబడే విధంగా వుండాలి. అయితే, అపీలును పరిష్కరించడానికి ముందు పార్టీలకు తన వాదనలను వినిపించుకోవడానికి సహేతుకమయిన అవకాశాన్ని కల్పించాలి.

(4) రాష్ట్ర జీవవైవిధ్య మండళ్ల మధ్య వివాదం ఉత్పన్నమయినట్లయితే, కేంద్ర ప్రభుత్వం దానిని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు నిర్దేశించాలి.

(5) (4)వ ఉప విభాగం క్రింద ఏదేని వివాదాన్ని న్యాయ నిర్ణయం చేస్తున్నపుడు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు సహజ న్యాయసూత్రాలు, మార్గదర్శకంగా వుండి, కేంద్ర ప్రభుత్వంచే నిర్ణయించబడే విధంగా అట్టి కార్యాచరణను పాటించాలి.

(6) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, ఈ విభాగం క్రింద తన కర్తవ్యాలను నిర్వర్తించే ఉద్దేశాల కోసం, ఈ క్రింద అంశాలకు సంబంధించి 1908, నేరశిక్షా స్మృతి క్రింద సివిలు కోర్టుకు దాఖలు పర్చిన అవే అధికారాలను కలిగి వుంటుంది, అవేమిటంటే–

(a) ఏవరేని వ్యక్తిని హాజరుకమ్మని ఆదేశించడం, అమలుపర్చడం, ప్రమాణంపై అతనిని విచారించడం.

(b) అవసరమయిన దస్తావేజులను కనుగొని, దాఖలు చేయమని కోరడం.

(c) అఫిడవిట్ల ద్వారా సాక్ష్యాన్ని స్వీకరించడం.

(d) సాక్షులు లేదా దస్తావేజుల పరిశీలన కోసం ఆజ్ఞలు జారీ చేయడం

(e) తన నిర్ణయాలను సమీక్షించడం, సందర్భానుసారంగా ఒక దరఖాస్తును కొట్టి వేయడం లేదా దానిని ఏకపక్షంగా నిర్ణయించడం.

(f) ఏదేని దరఖాస్తును కొట్టివేసిన లేదా ఏకపక్షంగా నిర్ణయించి జారీ చేసిన ఏదేని ఉత్తరువును రద్దుపర్చడం.

(g) నిర్ణయించే విధంగా ఏదేని ఇతర విషయం.

(7) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ సమక్షంలోని ప్రతి కార్యకలాపం భారతీయ శిక్షా స్మృతిలోని 196 సెక్షను ఉద్దేశం కోసం, 193, 228 సెక్షన్ల అర్థం పరిధిలోపు ఒక న్యాయ పరమయిన కార్యకలాపం భావించాలి. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థను 1973, నేర విచారణ స్మృతిలోని 195 సెక్షను, అధ్యాయం - 26 ఉద్దేశాలన్నిటి కోసం సివిలు కోర్టుగా వుంటుందని భావించాలి.

**జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, రాష్ట్ర జీవవైవిధ్య మండలి సభ్యులు, అధికారులు మొదలగువారిని ప్రభుత్వ ఉద్యోగులుగా భావించడం.**

51. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, లేదా రాష్ట్ర జీవవైవిధ్య మండలి యొక్క సభ్యులు, అధికారులు, ఇతర ఉద్యోగులందరిని ఈ చట్టంలోని ఏవేని నిబంధనలకనుగుణంగా వ్యవహరిస్తున్నపుడు లేదా వ్యవహరించాలని ఉద్దేశించినపుడు భారతీయ శిక్షా స్మృతిలోని 21వ సెక్షను అర్థం పరిధిలోపు ప్రభుత్వ ఉద్యోగులుగా వుంటారని భావించాలి.

**అపీలు**

52. ఈ చట్టం క్రింద జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ లేదా ఒక రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఉత్తరువు లేదా ప్రయోజన పంపకం నిర్ధారణ ద్వారా నష్టపోయిన ఎవరేని వ్యక్తి ఆయా సందర్భాన్ని బట్టి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ లేదా రాష్ట్ర జీవవైవిధ్య మండలి నిర్ధారణ లేదా ఉత్తరువును ఆయనకు తెలియపర్చిన తేదీ నుండి 30రోజులలోపు హైకోర్టుకు అపీలును దాఖలు చేయవచ్చును. అయితే, హైకోర్టు, సదరు గడువుకాలంలోపు అపీలును దాఖలు చేయడానికి తగిన కారణాలతో అపీలుదారుడిని నిరోధించారని సంతృప్తి చెందినట్లయితే 60 రోజులు మించకుండా తదుపరి గడువుకాలంలోపు దానిని దాఖలు చేసుకోవడానికి అనుమతించవచ్చును.

## నిర్ధారణ లేదా ఉత్తరువు అమలుపర్చడం

53. ఈ చట్టం క్రింద జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ లేదా ఒక రాష్ట్ర జీవవైవిధ్య మండలిచే చేయబడిన ప్రతి ప్రయోజన పంపక నిర్ధారణ లేదా ఉత్తరువు లేదా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ లేదా ఒక రాష్ట్ర జీవవైవిధ్య మండలి యొక్క ఏదేని నిర్ధారణ లేదా ఉత్తరువుపై ఏదేని అపీలులో హైకోర్టు చేసిన ఉత్తరువును, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ లేదా రాష్ట్ర జీవవైవిధ్య మండలిలోని ఎవరేని అధికారి లేదా హైకోర్టు రిజిస్ట్రారు జారీచేసిన ధృవపత్రంపై ఆయా సందర్భాన్ని బట్టి సివిలు కోర్టు డిక్రీగా పరిగణించి, అదే విధానంలో అమలు పర్చవచ్చును.

వివరణ :– ఈ విభాగం, 52వ విభాగంలోని ఉద్దేశాల కోసం “రాష్ట్ర జీవవైవిధ్య మండలి” అనే వ్యక్తీకరణలో 22వ విభాగంలోని (2)వ ఉప విభాగం క్రింద ఆ ఉప విభాగంలోని మినహాయింపు నిబంధన క్రింద అధికారాలు లేదా కర్తవ్యాలను అప్పగించబడిన వ్యక్తి లేదా వ్యక్తుల సమూహం, చేరి వుంటుంది. ఈ విభాగం క్రింద అట్టి వ్యక్తి లేదా వ్యక్తుల సమూహానికి సంబంధించి ధృవపత్రాన్ని ఆయా సందర్భాన్ని బట్టి అట్టి వ్యక్తి లేదా వ్యక్తుల సమూహంచే జారీ చేయబడాలి.

## సదుద్దేశంతో తీసుకున్న చర్యకు రక్షణ

54. ఈ చట్టం క్రింద లేదా దాని క్రింద చేసిన నియమావళులు లేదా నిబంధనావళుల క్రింద సదుద్దేశంతో చేసిన లేదా చేయాలని ఉద్దేశించిన ఏదేని విషయానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వంలోని ఎవరేని అధికారి లేదా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ లేదా రాష్ట్ర జీవవైవిధ్య మండలి యొక్క ఏవరేని సభ్యుడు, అధికారి లేగా ఉద్యోగిపై ఎటువంటి దావా, విచారణ లేదా ఇతర న్యాయపరమయిన కార్యకలాపాలను చేపట్టరాదు.

## జరిమానాలు

55. (1) 3వ విభాగం లేదా 4వ విభాగం లేదా 6వ విభాగంలోని నిబంధనలను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించాలని ప్రయత్నించిన లేదా ఉల్లంఘనను ప్రేరేపించిన ఎవరినైనా ఐదు సంవత్సరాల వరకు వ్యవధిని పొడిగించదగు

కారాగారా శిక్షాకాలంతో లేదా 10 లక్షల మొత్తం వరకు పొడిగించదగు జరిమానాతోను, నష్టం 10 లక్షల రూపాయలకు మించి వున్న పక్షంలో, అట్టి జరిమానాను నష్టంతో సమానమైన మొత్తంతో లేదా రెండింటితో కలిపి శిక్షించడమవుతుంది.

(2) 7వ విభాగంలోని నిబంధనలను లేదా 24వ విభాగం (2)వ ఉప విభాగం క్రింది చేసిన ఏదేని ఉత్తరువును ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించాలని ప్రయత్నించిన లేదా ఉల్లంఘనను ప్రేరేపించిన ఎవరినైనా మూడు సంవత్సరాల వరకు వ్యవధిని పొడిగించదగు కారాగారా శిక్షాకాలంతో లేదా ఐదులక్షల రూపాయల వరకు పొడిగించదగు జరిమానాతో లేదా రెండింటితో శిక్షించడమవుతుంది.

## కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, రాష్ట్ర జీవవైవిధ్య మండళ్ల ఆదేశాల ఉల్లంఘనకు జరిమానా

56. ఎవరేని వ్యక్తి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, లేదా రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఇచ్చిన ఏదేని ఆదేశం లేదా చేసిన ఉత్తరువును ఉల్లఘించినట్లయితే, అందుకోసం విడిగా ఈ చట్టం క్రింద ఎటువంటి శిక్షను సమకూర్చనందున, ఆయనకు / ఆమెకు ఒక లక్ష రూపాయల వరకు పొడిగించదగు జరిమానాతోను, రెండవ లేదా తరువాతి నేరం సందర్భంలో రెండు లక్షల రూపాయల వరకు పొడిగించదగు జరిమానాతోను, నిరంతరం ఉల్లంఘిస్తున్న సందర్భంలో ఉల్లం ఘన కొనసాగినంతకాలంలో ప్రతిరోజు అదనంగా రెండు లక్షల రూపాయల వరకు పొడిగించదగు జరిమానాతో శిక్షించడమవుతుంది.

## కంపెనీలచే నేరాలు

57. (1) ఈ చట్టం క్రింద ఒక కంపెనీ నేరం లేదా ఉల్లంఘనకు పాల్పడిన పక్షంలో నేరం లేదా ఉల్లంఘన జరిగిన సమయంలో కంపెనీ వ్యవహార నిర్వహణ కోసం కంపెనీకి బాధ్యుడుగా వున్న మరియు బాధ్యతగల ప్రతివ్యక్తి అలాగే కంపెనీ నేరం లేదా ఉల్లంఘనకు పాల్పడిన దోషిగా భావించి, వారిపై చట్టరిత్యా చర్య తీసుకోవడానికి, ఆ ప్రకారంగా శిక్షింపబడటానికి పాత్రులవుతారు. అయితే,

ఈ చట్టంలో సమకూర్చిన ఏదేని శిక్షకు పాత్రులయిన ఎవరేని అట్టి వ్యక్తి, అతని నేరం లేదా ఉల్లంఘనను అతనికి తెలియకుండా జరిగిందని లేదా అట్టి నేరం లేదా ఉల్లంఘనకు పాల్పడే చర్యను నివారించేందుకు తాను తగిన శ్రద్ధతో వ్యవహరించానని నిరూపించినట్లయితే ఈ ఉప విభాగంలోనిది ఏదీ వర్తించదు.

(2) (1)వ ఉప విభాగంలో ఏమి వున్నప్పటికీ, ఒక కంపెనీచే ఈ చట్టం క్రింద నేరానికి లేదా ఉల్లంఘనకు పాల్పడిన పక్షంలో కంపెనీలోని ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర అధికారి సమ్మతితో కుమ్మక్కయి లేదా వారి పక్షాన ఏదేని నిర్లక్ష్యాన్ని, దానికి ఆపాదించబడిన ఏదేని విషయం నిరూపణ అయినపుడు అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా అధికారి నేరం లేదా ఉల్లంఘనకు పాల్పడిన దోషిగా భావించి, వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడానికి ఆ ప్రకారంగా శిక్షింపబడటానికి పాత్రులవుతారు.

వివరణ :- ఈ విభాగంలోని ఉద్దేశాల కోసం

(a) "కంపెనీ" అంటే ఏదేని రిజిస్టరు కాబడిన సంఘటిత సంస్థ అని అర్థం. ఇందులో సంస్థలు లేదా వ్యక్తిగత సంఘాలు చేరి వుంటాయి.

(b) "డైరక్టరు" ఒక సంస్థకు సంబంధించిన అంటే ఆ సంస్థలో ఒక భాగస్వామి అని అర్థం.

## విచారణ యోగ్యమయిన, జామీను ఇవ్వదగనివిగా వుండే నేరాలు

58. ఈ చట్టం క్రింద నేరాలు విచారణ యోగ్యమయినవిగాను, జామీను ఇవ్వదగనివిగా వుంటాయి.

## ఇతర చట్టాలకు అదనంగా ప్రభావం వుండే చట్టం

59. ఈ చట్టంలోని నిబంధనలు అడవులు లేదా వన్యప్రాణులకు సంబంధించిన ఆయా సమయంలో అమలులో వున్న ఏదేని ఇతర చట్టంలోని నిబంధనలను తగ్గించకుండా అదనంగా వుంటాయి.

## రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలను ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వ అధికారం

60. ఈ చట్టంలోని ఏవేని నిబంధనలు లేదా దాని క్రింద చేసిన ఏదేని నియమం లేదా నిబంధన లేదా ఉత్తరువును రాష్ట్రంలో అమలులోకి తీసుకొని రావడానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏదేని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వవచ్చును.

## నేరాల విచారణార్హత

61. ఈ క్రింది వారిచే ఫిర్యాదు చేసినపుడు మినహా, ఈ చట్టం క్రింద ఏ కోర్టు ఏదేని నేరాన్ని విచారణను చేపట్టరాదు–

(1) కేంద్ర ప్రభుత్వం లేదా ఎవరేని అధికార వర్గం లేదా ఆ ప్రభుత్వంచే ఇందుకోసం అధికారం పొందిన అధికారి; లేదా

(2) అట్టి నేరానికి సంబంధించి, కేంద్ర ప్రభుత్వానికి లేదా అధికార వర్గానికి లేదా పైన చెప్పిన విధంగా అధికారం పొందిన అధికారికి ఫిర్యాదు చేయాలని అతని ఉద్దేశంగా వుండి నిర్ణయించిన విధానంలో 30 రోజులకు తక్కువ కాకుండా నోటీసును ఇచ్చిన ఎవరేని ప్రయోజన హక్కుదారుడు.

## నియమావళులను చేయడానికి కేంద్ర ప్రభుత్వ అధికారం

62. (1) కేంద్ర ప్రభుత్వం ఈ చట్టంలోని ఉద్దేశాలను నేరవేర్చడం కోసం అధికారిక రాజపత్రంలో ప్రకటన ద్వారా నియమావళులను చేయవచ్చును.

(2) నిర్థిష్టంగా, పైన చెప్పిన అధికారం సాధారణతకు ప్రతికూలం కాకుండా, ఈ క్రింది అంశాలలో అన్నిటికి లేదా ఏదేని ఒకదానికి నియమావళులను చేయవచ్చును, అవేవంటే :–

(a) 9వ విభాగం క్రింద ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ సభ్యుల ఉద్యోగ నియమనిబంధనలు

(b) 10వ విభాగం క్రింద ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ అధికారులు, విధులు

(c) సమావేశాలలో వ్యవహారం లావాదేవీకి సంబంధించి 12వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద కార్య విధానం

(d) 19వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద కొన్ని కార్యకలాపాలను చేపట్టడం కోసం దరఖాస్తు ఫారం, ఫీజుల చెల్లింపు

(e) 19వ విభాగంలోని (2)వ ఉప విభాగం క్రింద దరఖాస్తు చేయడానికి ఫారం, విధానం.

(f) 20వ విభాగంలోని (2) ఉప విభాగం క్రింద జీవవనరు లేదా పరిజ్ఞానం బదిలీ కోసం దరఖాస్తు ఫారం, విధానం.

(g) 28వ విభాగం క్రింద జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ తయారుచేయాల్సిన వార్షిక నివేదిక విధానం, ప్రతి ఆర్థిక సంవత్సరం చేయాల్సినట్టి సమయం, ఖాతాలు ఆడిట్ చేసిన ప్రతిని, దానిపై ఆడిటర్ల నివేదికతో సహా ఏ తేదీకి ముందు సమకూర్చాలనే విషయంలోను.

(h) 29వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద ఏ విధానంలో వార్షిక ఖాతా వివరణను తయారుచేయాలనే విషయంలోను.

(i) 50వ విభాగం క్రింద అపీలును దాఖలు సమయంలోను ఒక అపీలును పరిష్కరించే కార్య విధానంలోను, న్యాయ నిర్ణయ కార్య విధానంలోను చేపట్టవలసినట్టి విధానం, ఆ విధంగా ఎంతకాలపరిమితిలోపు చేయాలనే విషయంలోను.

(j) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ 50వ విభాగంలోని (6)వ ఉప విభాగం, (హెచ్) ఖండం క్రింద సివిలు కోర్టు అధికారాలను ఏయే అదనపు అంశాలలో ఉపయోగించవచ్చు, అనే విషయంలోను,

(k) 61వ విభాగంలోని (బి) ఖండం క్రింద నోటీసును ఇచ్చే విధానం.

(l) నిర్ణయించాల్సినట్టి లేదా నిర్ణయించదగు ఏదేని ఇతర విషయం లేదా నియమావళి ద్వారా ఏయే నిబంధనను చేయాలనే విషయంలోను.

(3) ఈ విభాగం క్రింద చేసిన ప్రతి నియమాన్ని, ఈ చట్టం క్రింద చేసిన ప్రతి నిబంధనను వీలైనంత తొందరగా, దానిని చేసిన తరువాత, పార్లమెంటులో ప్రతిని సభాసమక్షంలో సమావేశంలో వున్నప్పుడు లేదా ఒక సమావేశం లేదా రెండు లేదా అంతకంటే ఎక్కువ క్రమానుగత సమావేశాల కాలాల్లో మొత్తం

30 రోజులలో అయితే సరిగ్గా తరువాతి సమావేశం ముగియడానికి ముందుగా వుంచాలి. పైన చెప్పిన సమావేశం లేదా క్రమానుగత సమావేశాల్లో రెండు సభలు నియమం లేదా నిబంధనలో ఏదేని మార్పులు చేయడానికి ఏకీభవించడం, లేదా రెండు సభలు నియమం లేదా నిబంధనను చేయకూడదని ఏకీభవించడం జరిగినపుడు ఆ నియమం లేదా నిబంధన ఆయా సందర్భాన్ని బట్టి ఆ తరువాత అట్టి మార్పు చేసిన రూపంలో మాత్రమే ప్రభావాన్ని కలిగి వుండటం లేదా ఎట్టి ప్రభావం లేకుండాను వుంటుంది. ఏవైనప్పటికీ, ఆ నియమం లేదా నిబంధన క్రింద ఇంతకుమునుపు చేసిన ఏదేని విషయం చెల్లుబాటుకు ప్రతికూలం కాకుండా ఏదేని అట్టి మార్పు లేదా రద్దు వుండాలి.

## నియమావళిని చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారం

63. (1) రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టంలోని ఉద్దేశాలను నెరవేర్చడం కోసం అధికారిక రాజ పత్రంలో ప్రకటన ద్వారా నియమావళులను చేయవచ్చును.

(2) నిర్దిష్టంగా, పైన చెప్పిన అధికారం సాధారణతకు ప్రతికూలం కాకుండా ఈ క్రింది అంశాలలో అన్నిటి కోసం లేదా ఏదేని ఒక దానికి అట్టి నియమావళు లను చేయవచ్చును, అవేమిటంటే –

(a) 23వ విభాగంలోని (c) ఖండం క్రింద రాష్ట్ర జీవవైవిధ్య మండలిచే నిర్వర్తించాల్సిన ఇతర కర్తవ్యాలు.

(b) 24వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద ముందస్తు సమాచారాన్ని ఇవ్వవలసినట్టి ఫారం విషయంలోను.

(c) 33వ విభాగం క్రింద వార్షిక నివేదికను తయారుచేయాల్సినట్టి ఫారం, ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఏ సమయంలో చేయాలనే విషయంలోను.

(d) 34వ విభాగం క్రింద, రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఖాతాలను నిర్వహించడానికి, ఆడిట్ చేయడానికి విధానం విషయంలోను, ఖాతాలు ఆడిట్ చేసిన ప్రతిని, దానిపై ఆడిటర్ల నివేదికతో సహా ఏ తేదీకి ముందు సమకూర్చాలనే విషయంలోను.

(e) 37వ విభాగం క్రింద జాతీయ జీవవైవిధ్య వారసత్వ స్థలాల నిర్వహణ, సంరక్షణ.

(f) 44వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద స్థానిక జీవవైవిధ్య నిధి నిర్వహణ, సంరక్షణ విధానం, అట్టి నిధిని ఏయే ఉద్దేశాలకు ఉపయోగించాలి అనే విషయంలోను.

(g) 45వ విభాగం క్రింద వార్షిక నివేదిక ఫారం, ప్రతి ఆర్థిక సంవత్సరం ఏ సమయంలో అట్టి నివేదికను తయారుచేయాలి అనే విషయంలోను.

(h) 46వ విభాగం క్రింద స్థానిక జీవవైవిధ్య నిధి ఖాతాలను నిర్వహించడానికి, ఆడిట్ చేయడానికి విధానం విషయంలోను, ఖాతాలను ఆడిట్ చేసిన ప్రతిని, దానిపై ఆడిటర్ల నివేదికతో సహా ఏ తేదీకి ముందు సమకూర్చాలనే విషయంలోను.

(i) నిర్దిష్ట పర్చాల్సిన లేదా నిర్దిష్టపర్చదగు ఏదేని ఇతర సమాచారం.

(3) ఈ విభాగం క్రింద రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతి నియమాన్ని వీలైనంత తొందరగా, దానిని చేసిన తరువాత, రెండు సభలు వున్న పక్షంలో శాసనమండలి ప్రతి సభాసమక్షంలోను లేదా అట్టి శాసనమండలి ఒకే సభను కలిగివున్న పక్షంలో ఆ సభా సమక్షంలో వుంచాలి.

## నిబంధనావళులను చేయడానికి అధికారం

64. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఈ చట్టంలోని ఉద్దేశాలను నేరవేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వ పూర్వ అనుమతితో అధికారిక రాజపత్రంలో ప్రకటన ద్వారా నిబంధనావళులను చేస్తుంది.

## ఇబ్బందులను తొలగించే అధికారం

65. (1) ఈ చట్టంలోని నిబంధనలను అమలుపర్చడంలో ఏదేని ఇబ్బంది ఉత్పన్నమయితే, కేంద్ర ప్రభుత్వం, ఈ చట్టంలోని నిబంధనలకు విరుద్ధం కాకుండా, ఉత్తరువు

ద్వారా, ఇబ్బందిని తొలగించవచ్చును. అయితే, ఈ చట్టం ప్రారంభమయినప్పటి నుండి రెండు సంవత్సరాల కాలపరిమితి ముగిసిన తరువాత, అట్టి ఉత్తరువును చేయరాదు.

(2) ఈ విభాగం క్రింద చేసిన ప్రతి ఉత్తరువును వీలైనంత తొందరగా దానిని చేసిన తరువాత పార్లమెంటులో ప్రతిని సభాసమక్షంలో వుంచాలి.

**సుభాష్ సి. జైన్,**
**భారత ప్రభుత్వ కార్యదర్శి**

# జీవవైవిధ్య నియమనిబంధనలు, 2004
# భారత రాజ పత్రం

**(అసాధారణ)**

**భాగం (2) - విభాగం 3 - ఉప విభాగం (1)**

**అధికారిక ప్రచురణ**

**పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ**

**న్యూఢిల్లీ, గురువారం, ఏప్రిల్ 15, 2004**

జి.ఎస్.ఆర్. 261 (ఇ) – జీవవైవిధ్య చట్టం 2002లోని 62వ విభాగం ద్వారా లభించిన అధికారాలను, 2003, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఛైర్‌పర్సన్/ఛైర్మన్ ఇతర సభ్యుల జీతం, భత్యాలు, ఉద్యోగ నిబంధనలు) నియమావళి అధిక్రమణం చేయడాన్ని పురస్కరించుకొని, అట్టి అధిక్రమణం చేయడానికి ముందు చేసిన లేదా చేయాలని వదిలివేసిన పనులకు సంబంధించి మినహా కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ఈ క్రింది నియమావళిని చేస్తున్నది, అదేమిటంటే:–

## 1. సంగ్రహ నామం, ప్రారంభం

(1) ఈ నియమావళిని జీవవైవిధ్య నియమావళి 2004, అని పిలువవచ్చును.

(2) ఈ నియమావళి ఏప్రిల్ 15వ తేదీ 2004, నుండి అమలులోకి వస్తుంది.

## 2. నిర్వచనాలు

సందర్భం ఇతర విధంగా అవసరమయినపుడు మినహా, ఈ నియమావళిలో

(a) "చట్టం" అంటే జీవవైవిధ్య చట్టం, 2002. (2003లో 18వ చట్టం)

(b) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార "సంస్థ" అంటే 8వ విభాగంలో (1)వ ఉప విభాగం క్రింద ఏర్పాటు చేయబడిన జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

(c) "జీవవైవిధ్య యాజమాన్య కమిటీ" అంటే 41వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద స్థానిక సంస్థచే ఏర్పాటు చేయబడిన జీవవైవిధ్య యాజమాన్య కమిటీ

(d) "ఛైర్‌పర్సన్ / ఛైర్మన్" అంటే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ లేదా ఆయా సందర్భాన్ని బట్టి రాష్ట్ర జీవవైవిధ్య మండలి

(e) "ఫీజు" అంటే అనుసూచిలో నిబంధించబడిన ఫీజు

(f) "ఫారం" అంటే ఈ నియమావళికి జతపర్చిన ఫారం

(g) "సభ్యుడు" అంటే ఆయా సందర్భాన్ని బట్టి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌తో సహా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ లేదా రాష్ట్ర జీవవైవిధ్య మండలి సభ్యుడు

(h) "విభాగం" అంటే చట్టంలోని ఒక విభాగం

(i) "కార్యదర్శి" అంటే సంస్థ పూర్తికాలిక కార్యదర్శి అని అర్థం

(j) ఈ నియమావళిలో ఉపయోగించబడి, అయితే నిర్వచించకుండా చట్టంలో నిర్వచించబడిన పదాలు, పదజాలాలకు చట్టంలో వాటికి వరుసగా నిర్దేశించిన అదే అర్థాన్ని కలిగి వుంటాయి.

## 3. ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ఎంపిక, నియామక విధానం

(1) ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించడమవుతుంది.

(2) ప్రతి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ నియామకాన్ని (1)వ ఉప విభాగం క్రింద డెప్యుటేషన్ ప్రాతిపదికన లేదా కేంద్ర ప్రభుత్వం వెలుపల నుండి ఎంపిక ద్వారా గాని చేయాలి. నియామకం డెప్యూటేషన్ ద్వారా అయిన సందర్భంలో, దరఖాస్తుదారు హోదా కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి హోదా కంటే తక్కువ వుండకూడదు.

## 4. ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ పదవీ కాలపరిమితి

(1) ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌కు మూడు సంవత్సరాల పదవీ కాలం వర్తింపు వుంటుంది. పునర్ నియామకానికి అర్హత వుంటుంది.

(2) అయితే ఛైర్‌పర్సన్ / ఛైర్మన్, ఆయనకు / ఆమెకు 65 సంవత్సరాల వయస్సు పూర్తయిన తరువాత లేదా ఆయన పదవీ కాలం ముగిసినపుడు ఈ రెండింటిలో ఏదీ ముందు అయితే అపుడు పదవీ కాలం వర్తింపు ముగుస్తుంది.

(3) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ కేంద్ర ప్రభుత్వానికి కనీసం ఒక నెల నోటీసును వ్రాత పూర్వకంగా ఇస్తూ తన పదవికి రాజీనామా చేయవచ్చును.

## 5. ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ వేతనం, భత్యాలు

(1) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ నెలకు రూ. 26,000/–ల నిర్ణీత వేతనాన్ని పొందడానికి హక్కును కలిగి వుంటారు. విశ్రాంత ఉద్యోగిని ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌గా నియమించిన సందర్భంలో, అట్టి ఉద్యోగులకు వర్తించదగు కేంద్ర ప్రభుత్వ ఉత్తరువులననుసరించి అతని వేతనాన్ని నిర్ణయించాలి.

(2) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో నిర్ణయించే విధంగా అట్టి భత్యాలు, సెలవు, పించను, భవిష్యనిధి, ఇల్లు, ఇతర భత్యాలు పొందడానికి హక్కును కలిగివుంటారు.

## 6. అనధికారిక సభ్యుల పదవీకాలం, భత్యాలు

(1) ప్రాధికార సంస్థలోని ప్రతి అనధికార సభ్యుడు అతని నియామకాన్ని అధికారిక రాజపత్రంలో ప్రచురించిన తేదీ నుండి ఒక పర్యాయంలో మూడు సంవత్సరాల కాల పరిమితిని దాటకుండా పదవిలో వుంటారు.

(2) ప్రాధికార సంస్థ సమావేశానికి హాజరవుతున్న ప్రతి అనధికార సభ్యుడు కేంద్ర ప్రభుత్వ కమీషన్లు, కమిటీల అనధికారిక సభ్యులకు అట్టి కమీషన్లు లేదా కమిటీల

సమావేశాలకు హాజరవుతున్నందుకు వర్తించే సమావేశ భత్యం, ప్రయాణ ఖర్చులు, దినసరి భత్యం, అట్టి ఇతర భత్యాలు పొందడానికి హక్కును కలిగి వుంటారు.

## 7. అనధికారిక సభ్యుల ఖాళీలను భర్తీ చేయడం

(1) ప్రాధికార సంస్థలోని అనధికారిక సభ్యుడు కేంద్ర ప్రభుత్వానికి తన చేవ్రాలుతో వ్రాత పూర్వకంగా తెలియపరుస్తూ ఏ సమయంలోనైనా తన పదవికి రాజీనామా చేయవచ్చును.

(2) ప్రాధికార సంస్థలోని అనధికారిక సభ్యుని ఆకస్మిక ఖాళీని తాజా ఎంపిక ద్వారా భర్తీ చేయాలి. ఖాళీ భర్తీ చేయడానికి ఎంపికయిన వ్యక్తి ఎవరి స్థానంలో ఆయన ఎంపిక కాబడినారో ఆ సభ్యుని పదవీ కాలపరిమితిలో మిగిలిన కాలానికి మాత్రమే పదవిలో వుంటారు.

## 8. ప్రాధికార సంస్థ సభ్యుల తొలగింపు

చట్టంలోని 11వ విభాగంలో నిర్ధిష్టపర్చిన ఏదేని కారణంపై కేంద్ర ప్రభుత్వంచే ఈ ఉద్దేశం కోసం నియమించబడిన భారత ప్రభుత్వ కార్యదర్శి హెూదాకు తక్కువ కానట్టి అధికారిచే తగురీతిగా సక్రమంగా విచారణ జరుపకుండాను, సభ్యునికి తన వాదనను వినిపించుకోవడానికి సహేతుకమయిన అవకాశాన్ని ఇవ్వకుండాను ఏ సభ్యుడ్ని పదవి నుండి తొలగించరాదు.

## 9. ప్రాధికార సంస్థ కార్యదర్శి

(1) ప్రాధికార సంస్థ దానికోసం ఒక కార్యదర్శిని నియమిస్తుంది.

(2) కార్యదర్శి నియామకం నియమనిబంధనలను ప్రాధికార సంస్థ నిబంధనావళి ద్వారా నిర్ణయిస్తుంది.

(3) ప్రాధికార సంస్థ సమావేశాలను సమన్వయపర్చడం, సమావేశపర్చడం కోసం ప్రాధికార సంస్థ కార్యకలాపాల రికార్డుల నిర్వహణ, ప్రాధికార సంస్థచే అతనికి నిర్దేశించే అట్టి ఇతర విషయాలకు కార్యదర్శికి బాధ్యత వుంటుంది.

## 10. ప్రాధికార సంస్థ సమావేశాలు

(1) ప్రాధికార సంస్థ ప్రధాన కార్యస్థానంలో లేదా ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌చే నిర్ణయించే విధంగా అట్టి ఇతర ప్రదేశంలో సాధారణంగా మూడు నెలల తరువాత సంవత్సరంలో కనీసం నాలుగు పర్యాయాలకు తక్కువ కాకుండా ప్రాధికార సంస్థ సమావేశమవ్వాలి.

(2) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ప్రాధికార సంస్థలోని ఐదుగురుకు తక్కువ కాకుండా సభ్యులకు ఇచ్చిన వ్రాత పూర్వక అభ్యర్థన పైన లేదా కేంద్ర ప్రభుత్వం ఆదేశంపైన ప్రాధికార సంస్థ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చును.

(3) ఒక సాధారణ సమావేశాన్ని జరుపడానికి 15 రోజుల నోటీసును, ప్రత్యేక సమావేశాన్ని జరుపడానికి 3 రోజుల నోటీసును అట్టి సమావేశాన్ని జరుపబోయే ప్రదేశం, సమయం, ఉద్దేశాన్ని తెలియపరుస్తూ సభ్యులకు నోటిసు ఇవ్వాలి.

(4) ప్రతి సమావేశానికి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ అధ్యక్షత వహించాలి. ఆయన / ఆమె గైరుహాజరీలో హాజరయిన సభ్యులచే వారిలో నుండి ఎన్నుకొనబడ్డ ప్రిసైడింగు అధికారి అధ్యక్షత వహించాలి.

(5) సమావేశంలో ప్రాధికార సంస్థ నిర్ణయాన్ని అవసరమయినట్లయితే హాజరయిన సభ్యుల ఓటింగు ద్వారా సాధారణ మెజారిటీతో తీసుకోవాలి. ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ లేదా అతని గైరుహాజరీలో అధ్యక్షత వహించిన సభ్యుడు రెండవ లేదా నిర్ణాయక ఓటును కలిగివుంటారు.

(6) ప్రతి సభ్యుడు ఒక ఓటును కలిగి వుంటారు.

(7) ప్రాధికార సంస్థ సమావేశానికి ఐదుగురు సభ్యుల కోరం వుండాలి.

(8) సభ్యుడు 10 రోజుల నోటీసు ఇవ్వకుండా ఏదేని విషయాన్ని సమావేశం పరిశీలన కోసం ముందుకు తీసుకొని వచ్చే హక్కును కలిగివుండరు. అయితే, ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ తన విచక్షణతో ఆ విధంగా చేయమని అతనిని ఆదేశించినపుడు మినహాయింపు వుంటుంది.

(9) సభ్యులకు సమావేశం నోటీసును మెసెంజరు ద్వారా దానిని బట్వాడా చేయడం ద్వారా లేదా తెలిసిన అతని చివరి నివాసం లేదా వ్యాపార చిరునామాకు రిజిస్టర్డు పోస్ట్ ద్వారా లేదా సంస్థ కార్యదర్శి ఆయా కేసు పరిస్థితులలో యుక్తమని అనుకొనిన విధంగా అట్టి ఇతర విధానంలో ఇవ్వవచ్చును.

## 11. ప్రాధికార సంస్థచే నిపుణుల సంఘం నియామకం, వాటి హక్కులు

(1) పూర్తిగా సభ్యులతో లేదా పూర్తిగా ఇతర సభ్యులతో లేదా కొంతమంది సభ్యులతో లేదా కొంతమంది ఇతర సభ్యులతో ప్రాధికార సంస్థ యుక్తమని భావించిన విధంగా అట్టి ఉద్దేశాల కోసం ప్రాధికార సంస్థ ఎన్ని సంఘాలనైనా ఏర్పాటు చేయవచ్చును.

(2) ప్రాధికార సంస్థ సభ్యులు కానట్టి సంఘంలోని ఇతర సభ్యులకు సమావేశాలకు హాజరుకావడం కోసం ప్రాధికార సంస్థ యుక్తమని భావించిన విధంగా అట్టి సమావేశ భత్యాలను, ప్రయాణ ఖర్చులు చెల్లించడమవుతుంది.

## 12. ప్రాధికార సంస్థ సాధారణ విధులు

ప్రాధికార సంస్థ ఈ క్రింది విధులను నిర్వహించవచ్చును. అవేమిటంటే –

(i) 3, 4, 6 విభాగాల క్రింద సమకూర్చిన కార్యకలాపాలను నిర్వర్తించడానికి కార్యవిధానాన్ని, మార్గదర్శకాలను నిర్ధారించాలి.

(ii) జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవవనరులు, పరిజ్ఞాన వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల నిష్పాక్షిక, న్యాయోచిత పంపకానికి సంబంధించిన ఏదేని విషయంపై కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం.

(iii) రాష్ట్ర జీవవైవిధ్య మండళ్ల కార్యకలాపాలను సమన్వయపర్చడం.

(iv) రాష్ట్ర జీవవైవిధ్య మండళ్లకు సాంకేతిక సహాయాన్ని, మార్గదర్శకత్వాన్ని సమకూర్చడం.

(v) అధ్యయనాలను నిర్వహించడం, దర్యాప్తులు, పరిశోధనలకు బాధ్యత వహించడం.

(vi) ప్రాధికార సంస్థ దాని విధులను సమర్థవంతంగా నిర్వర్తించడం కోసం ప్రాధికార సంస్థకు సాంకేతిక సహాయాన్ని అందించడానికి మూడు సంవత్సరాలకు మించకుండా ఒక నిర్దిష్ట కాలానికి నిపుణులను నియమించడం. అయితే, ఎవరేని నిపుణిడిని మూడు సంవత్సరాలకు మించి నియమించాల్సిన ఆవశ్యకత, తప్పనిసరి సందర్భం అయినట్లయితే ప్రాధికార సంస్థ అట్టి నియమాకానికి కేంద్ర ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతిని తీసుకోవాలి.

(vii) జీవావరణ జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవవనరులు, పరిజ్ఞానం వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల నిష్పాక్షిక, న్యాయోచిత పంపకం అంశాలకు సంబంధించి సాంకేతిక, గణాంక సమాచారం, నియమనిబంధనలు, సంహితలు లేదా మార్గదర్శకాల సేకరణను సంకలనాల ప్రచురణను చేపట్టడం.

(viii) జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవవనరుల పరిజ్ఞాన వినియోగం ద్వారా సమకూరిన ప్రయోజనాలను నిష్పాక్షిక, న్యాయోచిన పంపకం అంశాలకు సంబంధించి ప్రసారమాధ్యమాల ద్వారా ఒక సమగ్ర కార్యక్రమాన్ని ఏర్పాటుచేయాలి.

(ix) జీవావరణ జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం కార్యక్రమాలలో నియుక్తులయిన లేదా నియుక్తులను చేయాలనుకొంటున్న సిబ్బందికి శిక్షణ కార్యక్రమాల రూపకల్పన, నిర్వహణ.

(x) ప్రాధికార సంస్థ తన స్వంత రాబడులు, అంతేగాక కేంద్ర ప్రభుత్వం నుండి రాబడులను దృష్టిలో వుంచుకొని వార్షిక బడ్జెట్‌ను తయారుచేయడం. అయితే కేంద్ర ప్రభుత్వంచే చేయబడిన కేటాయింపులను కేంద్ర ప్రభుత్వంచే ఆమోదించిన బడ్జెట్ నిబంధనలకనుగుణంగానే నిర్వహించాలి.

(xi) ప్రాధికార సంస్థ తన విధులను పటిష్టవంతంగా నిర్వర్తించడానికి, కేంద్ర ప్రభుత్వానికి పదవులను ఏర్పాటుచేయడానికి సిఫార్సు చేయడం. అయితే, అట్టి పదవులను ఏర్పాటు చేసే సందర్భంలో శాశ్వత / తాత్కాలిక లేదా ఏదేని స్వభావంలో గల అట్టి పదవిని కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా నియామకం చేయరాదు.

(xii) ప్రాధికార సంస్థ అధికారుల, సిబ్బంది నియామక విధానాన్ని ఆమోదించడం.

(xiii) సమర్థవంతమయిన నిర్వహణ, అభివృద్ధి, సుస్థిర వినియోగాలు వుండేలా చూడటానికి జీవవైవిధ్య రిజిస్టర్లు, ఎలక్ట్రానిక్ డేటాబేస్‌ల ద్వారా జీవవనరులు, సహసంప్రదాయక పరిజ్ఞానాల కోసం డేటాబేస్‌లను స్థాపించడానికి, సమాచారం, పత్రాలను సమకూర్చే వ్యవస్థలను కల్పించడానికి చర్యలను తీసుకోవడం.

(xiv) చట్టాన్ని సమర్థవంతంగా అమలుపర్చడం కోసం రాష్ట్ర జీవవైవిధ్య మండళ్ళు, జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు వ్రాత పూర్వకంగా ఆదేశాలను ఇవ్వడం.

(xv) ప్రాధికార సంస్థ పని తీరు, చట్టం అమలు గురించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం.

(xvi) ఎప్పటికప్పుడు జీవవనరులకు సంబంధించి 6వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద ప్రయోజన పంపక రుసుమును సిఫారసు చేయడం, సవరించడం, వసూలు చేయడం లేదా 19వ విభాగంలోని (2)వ ఉప విభాగం క్రింద రాయల్టీల మార్పులు.

(xvii) నిర్దిష్ట ఉద్దేశాల కోసం రాష్ట్ర జీవవైవిధ్య మండళ్లు, జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు సహాయక గ్రాంట్లు, గ్రాంట్లు మంజూరు చేయడం.

(xviii) చట్టం అమలు సందర్భంగా ఏదేని ప్రాంతానికి సంబంధించి భౌతిక తనిఖీని చేపట్టడం.

(xix) అక్రమ పద్ధతిలో భారత దేశం నుండి పొందిన ఏదేని జీవవనరు, సహపరిజ్ఞానంపై భారత దేశం వెలుపల ఏదేని దేశంలో మేథోసంపత్తి హక్కు మంజూరును వ్యతిరేకించడానికి న్యాయనిపుణుల నియామకంతో సహా అవసరమయిన చర్యలను తీసుకోవడం.

(xx) ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన లేదా ఆదేశించిన విధంగా అట్టి ఇతర విధులను నిర్వహించడం.

## 13. ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ అధికారాలు, విధులు

(1) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ సంస్థ రోజువారీ కార్యకలాపాలపై సమగ్ర నియంత్రణను కలిగి వుంటారు.

(2) 10వ విభాగంలోని నిబంధనలకు లోబడి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ప్రాధికార సంస్థలోని సిబ్బంది, అధికారులపై సాధారణ అజమాయిషీ అధికారాలను కలిగి వుంటారు. ప్రాధికార సంస్థ వ్యవహారాల నిర్వర్తన, నిర్వహణ కోసం అవసరమయిన ఆదేశాలను జారీ చేయవచ్చును.

(3) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ప్రాధికార సంస్థ యొక్క రహస్య పత్రాలు, రికార్డులకు ఇన్‌ఛార్జీగా వుంటారు. వాటి సంరక్షణ బాధ్యత వుంటుంది.

(4) ప్రాధికార సంస్థ జారీచేయబోయే అన్ని సూచనలు, అన్ని ఉత్తరువులు ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ సంతకంతో లేదా ప్రాధికార సంస్థ దీని కోసం దాని తరపున అధికారం ఇవ్వబడిన ఎవరేని ఇతర అధికారి సంతకంతో వుండాలి.

(5) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ స్వయంగా గాని లేదా ఈ ఉద్దేశం కోసం అధికారం పొందిన అధికారి ద్వారా గాని ఆమోదిత బడ్జెటు నుండి అన్ని చెల్లింపులకు మంజూరులను, బట్వాడాలను చేయవచ్చును.

(6) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ అన్ని అంచనాలకు పరిపాలక, సాంకేతిక మంజూరులను ఇవ్వడానికి పూర్తి అధికారాలను కలిగివుంటారు.

(7) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ప్రాధికార సంస్థ అన్ని సమావేశాలను నిర్వహించి అధ్యక్షత వహించాలి. ప్రాధికార సంస్థ తీసుకొనిన అన్ని నిర్ణయాలు సక్రమ విధానంలో అమలు జరిగేలా చూడాలి.

(8) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ప్రాధికార సంస్థ లేదా కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో అతనికి అప్పగించిన విధంగా అట్టి ఇతర అధికారాలను ఉపయోగించి తదితర విధులను నిర్వర్తించాలి.

## 14. జీవావరణ వనరులు, సహ సంప్రదాయక పరిజ్ఞానాల వినియోగం కోసం కార్యాచరణ

(1) పరిశోధన లేదా వాణిజ్య వినియోగం కోసం జీవవనరులు, సహ సంప్రదాయక పరిజ్ఞానం వినియోగం కోసం ప్రాధికార సంస్థ నుండి ఆమోదాన్ని ఆశిస్తున్న ఏవరేని వ్యక్తి ఫారం–1లో దరఖాస్తు చేయాలి.

(2) (1)వ ఉప విభాగం క్రింద ప్రతి దరఖాస్తుతో పాటు పదివేల రూపాయల ఫీజును చెక్ లేదా ప్రాధికార సంస్థ పేరిట తీసుకొనిన డ్రాఫ్టు రూపంలో నిధిగా జత చేయాలి.

(3) ప్రాధికార సంస్థ సంబంధిత స్థానిక సంస్థలతో సంప్రదించి, అది అవసరమని భావించిన విధంగా దరఖాస్తు దారు, ఇతర వనరుల నుండి అట్టి అదనపు సమాచారాన్ని సేకరిస్తూ, సాధ్యమైనంతవరకు దరఖాస్తు అందిన తేదీ నుండి ఆరు నెలల కాల పరిమితి లోపల దరఖాస్తును పరిష్కరించాలి.

(4) దరఖాస్తు యోగ్యత విషయంలో సంతృప్తి చెందుతున్న మీదట, ప్రాధికార సంస్థ అది యుక్తమని భావించిన విధంగా అట్టి నియమ నిబంధనలను విధించడానికి లోబడి జీవవనరుల, సహపరిజ్ఞాన వినియోగం కోసం ఆమోదాన్ని మంజూరు చేయనగును.

(5) వినియోగ ఆమోదం ప్రాధికార సంస్థ ఆధీకృత అధికారి, దరఖాస్తు దారునిచే సంతకం చేయబడిన ఒక వ్రాత పూర్వక ఒప్పందం రూపంలో వుంటుంది.

(6) (5) ఉప నియమం క్రింద నిర్దేశించిన ఒప్పందం ఫారం ప్రాధికార సంస్థచే నిర్ధారించడమవుతుంది. అందులో ఈ క్రింది అంశాలు చేరివుండాలి, అవేమిటంటే –

(i) ఆమోదాన్ని కోరుతున్న దరఖాస్తు సాధారణ లక్ష్యాలు, ఉద్దేశం

(ii) సమాచారంతో సహా జీవవనరులు, సంప్రదాయక పరిజ్ఞానం వివరణ

(iii) జీవవనరుల వినియోగ ఉద్దేశాలు (పరిశోధన, పెంపకం, వాణిజ్య వినియోగం మొదలైనవి)

(iv) ఏయే షరతుల క్రింద దరఖాస్తుదారు మేథోసంపత్తి హక్కులను కోరవచ్చును

(v) ద్రవ్య సంబంధ, ఇతర అనుషంగిక ప్రయోజనాల పరిమాణం. అవసరమయినట్లయితే, ప్రత్యేకించి ఒక జీవ పదార్థాన్ని పరిశోధన ఉద్దేశాలకు తీసుకొని, దరిమిలా వాణిజ్య వినియోగాలకు వినియోగించుకొంటామని అభ్యర్థించిన సందర్భంలోను, అంతేగాక, తరువాతి కాలంలో అందుకు సంబంధించిన వినియోగంలో ఏదేని ఇతర మార్పు వున్న సందర్భంలోను తాజాగా ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికి వాగ్ధానం చేయడం

(vi) వినియోగించుకొనిన జీవవనరులు, సంప్రదాయక పరిజ్ఞానాలను ప్రాధికార సంస్థ ముందస్తు ఆమోదం లేకుండా తృతీయ పక్షానికి బదిలీ చేయడంపై ఆంక్షలు

(vii) దరఖాస్తుదారుడు వినియోగాన్ని కోరుతున్నట్టి జీవవనరుల పరిమాణం, నాణ్యత అంశాలపై ప్రాధికార సంస్థచే నిర్ణయించిన పరిమితిని పాటించడం

(viii) వినియోగించుకోవాలని అభ్యర్థించిన జీవవనరు 'రిఫరెన్సు శాంపిల్'ను 39వ విభాగంలో గుర్తించిన నిక్షిప్త స్థానంలో డిపాజిట్ చేయడానికి హామీ.

(ix) పరిశోధన, ఇతర అభివృద్ధి అంశాలపై క్రమం తప్పకుండా జన స్థాయి నివేదిక ప్రాధికార సంస్థకు సమర్పించడం

(x) చట్టం, నియమావళిలోని నిబంధనలు, దేశంలో అమలులో వున్న ఇతర సంబంధిత చట్టాలకు నిబద్ధులవుతామని వాగ్దానం

(xi) వినియోగించుకొనిన జీవవనరుల సంరక్షణ, సుస్థిర వినియోగం కోసం చర్యలకు సదుపాయాలను కల్పించడానికి వాగ్దానం

(xii) సేకరణ కార్యకలాపాలు పర్యావరణ ప్రభావాలను కనిష్టతరం చేయడానికి వాగ్దానం.

(xiii) ఒప్పందం కాలపరిమితి, ఒప్పందం రద్దుకు నోటీసువంటి న్యాయ సంబంధ నిబంధనలు

(xiv) వ్యక్తిగత షరతుల స్వతంత్ర అమలు సామర్థత, ఒప్పందం తొలగింపు అనంతరం వుండే ప్రయోజన పంపకంలో బాధ్యతల ఏర్పాటు. చెల్లింపు బాధ్యతలను పరిమితం చేయు సంఘటనలు (ప్రకృతి వైపరిత్యాలు), మధ్య వర్తిత్వం, ఏదేని రహస్య సంబంధ షరతులు.

(7) వినియోగ షరతులలో వినియోగాన్ని మంజూరు చేస్తున్నట్టి జీవవనరుల సంరక్షణ, పరిరక్షణ కోసం నిర్దిష్టంగా చర్యలను సూచించవచ్చును.

(8) ప్రాధికార సంస్థ అభ్యర్థన సమ్మతించదగినదిగా లేదని అది భావించినట్లయితే అందుకు గల కారణాలను వ్రాత పూర్వకంగా నమోదు చేసి, దరఖాస్తును తిరస్కరించవచ్చును.

(9) దరఖాస్తుదారుడు తన వాదనను వినిపించుకోవడానికి సహేతుకమయిన అవకాశాన్ని కల్పించిన మీదట మాత్రమే దరఖాస్తును తిరస్కరించాలి.

(10) ప్రాధికార సంస్థ మంజూరు చేసిన ఆమోదాల గురించి వార్తాపత్రికలు లేదా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కోసం చర్యలు తీసుకోవాలి. ఆమోదాన్ని ఇచ్చినట్టి ఆయా షరతులను నెరవేర్చడాన్ని నిర్ణీత నియమితకాలికంగా సమీక్షించాలి.

## 15. వినియోగం / ఆమోదం రద్దు

(1) ప్రాధికార సంస్థ ఏదేని ఫిర్యాదుపైన లేదా తనంతతానుగా 15వ నియమం క్రింద వినియోగం కోసం ఇచ్చిన మంజూరును ఉపసంహరించుకోవచ్చును. ఈ క్రింది షరతుల క్రింద వ్రాత పూర్వక ఒప్పందాన్ని రద్దు చేయవచ్చును, అవేమిటంటే –

(i) ఆమోదం మంజూరును పొందినట్టి వ్యక్తి చట్టంలోని ఏదేని నిబంధనలను లేదా ఆమోదం మంజూరు షరతులను ఉల్లంఘించారని సహేతుకమయిన విశ్వాస ప్రాతిపదికపైన

(ii) వ్యక్తి ఒప్పందంలోని నిబంధనలను పాటించడంలో విఫలమయినపుడు

(iii) వినియోగ షరతులలో దేనినైనా నెరవేర్చడంలో విఫలమయినపుడు

(iv) పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణల అంశాలలో ప్రజా ప్రయోజనానికి విఘాతం కలిగిన సందర్భంలో

(2) ప్రాధికార సంస్థ అది జారీ చేసిన ప్రతి రద్దు ఉత్తరువు నకలును వినియోగాన్ని నిషేదించడం కోసం అలాగే ఏదేని నష్టం వాటిల్లితే మదింపు చేసి ఆ నష్టాన్ని రాబట్టడానికి చర్యలను తీసుకొనేందుకు సంబంధిత రాష్ట్ర జీవవైవిధ్య మండలికి, జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు పంపాలి.

## 16. జీవవసరుల వినియోగానికి సంబంధించిన కార్యకలాపాలపై ఆంక్షలు

(1) ప్రాధికార సంస్థ అది అవసరమని, సముచితమని భావించినట్లయితే ఈ క్రింది కారణాల చేత జీవ వనరుల వినియోగ అభ్యర్థనపై ఆంక్షలు విధించడానికి లేదా నిషేదించడం కోసం చర్యలు తీసుకోవాలి, అవేమిటంటే –

(i) వినియోగ అభ్యర్థనను ఏదేని అపాయకర, అంతరించిపోతున్న జాతుల కోసం చేయడమయింది

(ii) వినియోగ అభ్యర్థనను ఏదేని విలక్షణ, అరుదైన జాతుల కోసం చేయడమయింది.

(iii) వినియోగ అభ్యర్థన స్థానిక ప్రజల వృత్తుల వారిపై ప్రతికూల ప్రభావానికి దారి తీయవచ్చును.

(iv) వినియోగానికి చేసిన అభ్యర్థన, నియంత్రణ, తగ్గింపులకు ఇబ్బందికరంగా పరిణమించే ప్రతికూల పర్యావరణ ప్రభావానికి దారి తీయవచ్చును.

(v) వినియోగ అభ్యర్థన జన్యు సంబంధ క్రమక్షయానికి లేదా జీవావరణ వ్యవస్థ పనితీరును ప్రభావితపర్చడానికి దారి తీయవచ్చును.

(vi) వనరుల వినియోగ ఉద్దేశం జాతీయ ప్రయోజనాలకు భారతదేశం కుదుర్చుకొన్న ఇతర సంబంధిత అంతర్జాతీయ ఒప్పందాలకు విరుద్ధంగా ఉండడం.

## 17. పరిశోధన ఫలితాలను బదిలీ చేయడం కోసం ఆమోదం పొందేందుకు కార్యాచరణ

(1) భారతదేశం నుండి పొందిన జీవవనరులకు సంబంధించిన పరిశోధన ఫలితాలను నగదు ప్రతిఫలం కోసం విదేశీ జాతీయులకు, కంపెనీలకు, ప్రవాస భారతీయులకు బదిలీ చేయాలని ఆకాంక్షిస్తున్న ఎవరేని వ్యక్తి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఫారం–2లో దరఖాస్తు చేయాలి.

(2) (1)వ ఉప నియమం క్రింద ప్రతి దరఖాస్తుతో పాటు రూ. 5,000/–ల రుసుమును జీవవైవిధ్య ప్రాధికార సంస్థ పేరిట తీసుకొనిన బ్యాంకు డ్రాఫ్టు లేదా చెక్ రూపంలో జతపర్చాలి.

(3) (1)వ ఉప నియమం క్రింద ప్రతి దరఖాస్తును ప్రాధికార సంస్థ సాధ్యమైనంత వరకు అది అందిన తేదీ నుండి మూడు నెలల కాలపరిమితి లోపల పరిష్కరించాలి.

(4) దరఖాస్తుదారుడు అన్ని అవసరాలను నెరవేర్చారని సంతృప్తి చెందిన మీదట, ప్రాధికార సంస్థ ప్రతి కేసులో అది యుక్తమని భావించిన విధంగా విధించబోయే అట్టి నియమనిబంధనలకు లోబడి పరిశోధన ఫలితాలను బదిలీచేయడానికి ఆమోదాన్ని మంజూరు చేయవచ్చును.

(5) బదిలీ ఆమోదాన్ని ప్రాధికార సంస్థ ఆధీకృత అధికారి, దరఖాస్తుదారులచే తగురీతిగా సంతకం చేయబడిన ఒక వ్రాతపూర్వక ఒప్పందం ద్వారా మంజూరు చేయడమవుతుంది. ఒప్పంద పత్రాలు ప్రాధికార సంస్థచే నిర్ణయించబడే విధంగా వుండాలి.

(6) ప్రాధికార సంస్థ దరఖాస్తును అనుమతించలేమని అది భావించినట్లయితే అందుకు గల కారణాలను వ్రాతపూర్వకంగా నమోదుచేసి దరఖాస్తును తిరస్కరించవచ్చును.

(7) అయితే, దరఖాస్తుదారుడు తన వాదనను వినిపించుకోవడానికి సహేతుకమయిన అవకాశాన్ని కల్పించిన మీదట మాత్రమే దరఖాస్తును తిరస్కరించాలి.

## 18. మేథోసంపత్తి హక్కు కోసం దరఖాస్తు చేయడానికి ముందస్తు ఆమోదాన్ని పొందడానికి కార్యాచరణ

(1) భారతదేశం నుండి పొందిన జీవవనరు సహపరిజ్ఞానంపై పరిశోధన ఆధారంగా పేటెంట్ లేదా ఏదేని ఇతర మేథోసంపత్తి హక్కు కోసం దరఖాస్తు చేయాలని ఆశిస్తున్న ఎవరేని వ్యక్తి ఫారం–3లో దరఖాస్తు చేయాలి.

(2) (1)వ ఉప నియమం క్రింద ప్రతి దరఖాస్తుతోపాటు ఐదువేల రూపాయల ఫీజును చెల్లించాలి.

(3) ప్రాధికార సంస్థ దరఖాస్తును తగురీతిగా మదింపుచేసిన తరువాత, ఏదేని అదనపు సమాచారాన్ని సేకరించిన తరువాత, యోగ్యత ప్రాతిపదికపై సాధ్యమైనంతవరకు అది అందిన తేదీ నుండి మూడు నెలల కాలపరిమితి లోపుగా దరఖాస్తును పరిష్కరించాలి.

(4) దరఖాస్తుదారు అవసరమయిన అన్ని అవసరాలను నెరవేర్చారని సంతృప్తి చెందుతున్న మీదట, ప్రతి కేసులో అది యుక్తమని భావించిన విధంగా విధించబోయే అట్టి నియమనిబంధనలకు లోబడి పేటెంట్ లేదా ఏదేని మేథోసంపత్తి హక్కుకు దరఖాస్తు చేసుకోవడానికి ఆమోదాన్ని ఇవ్వవచ్చును.

(5) ఆమోదాన్ని ప్రాధికార సంస్థ ఆధీకృత అధికారి, దరఖాస్తుదారుచే తగురీతిగా సంతకం చేయబడిన ఒక వ్రాత పూర్వక ఒప్పందం ద్వారా మంజూరు చేయడమవుతుంది. ప్రాధికార సంస్థ ఒప్పందం ఫారాన్ని నిర్ణయించవచ్చును.

(6) ప్రాధికార సంస్థ అభ్యర్థనను అనుమతించలేమని అది భావించినట్లయితే అందుకుగల కారణాలను వ్రాత పూర్వకంగా నమోదుచేసి దరఖాస్తును తిరస్కరించవచ్చును. తిరస్కరణ ఉత్తరువు జారీ చేయడానికి ముందు దరఖాస్తుదారునికి వాదన వినిపించుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించాలి.

## 19. 20వ విభాగంలోని (2)వ ఉప విభాగం క్రింద తృతీయ పక్ష బదిలీకి కార్యాచరణ

(1) జీవవనరులు, సహపరిజ్ఞానం వినియోగించుకోవడానికి ఆమోదాన్ని పొందిన వ్యక్తులు వినియోగించుకొనిన జీవవనరు లేదా పరిజ్ఞానాన్ని ఏవరేని ఇతర వ్యక్తికి లేదా సంస్థకు బదీలి చేయాలని ఉద్దేశించినపుడు, ఫారం–4లో ప్రాధికార సంస్థకు దరఖాస్తు చేయాలి.

(2) (1)వ ఉప నియమం క్రింద ప్రతి దరఖాస్తుతో పాటు పదివేల రూపాయల ఫీజును జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ పేరిట తీసుకొనిన బ్యాంకు డ్రాఫ్టు లేదా చెక్ రూపంలో జతపర్చాలి.

(3) ప్రాధికార సంస్థ ఏదేని అదనపు సమాచారాన్ని సేకరించిన తరువాత సాధ్యమైనంతవరకు దరఖాస్తు అందిన తేదీ నుండి మూడు నెలల లోపుగా పరిష్కరించాలి.

(4) దరఖాస్తుదారు అవసరమయిన అన్ని అవసరాలను నెరవేర్చారని సంతృప్తి చెందుతున్న మీదట, ప్రతికేసులో అది యుక్తమని భావించిన విధంగా విధించబోయే అట్టి నియమనిబంధనలకు లోబడి 'తృతీయపక్ష' బదిలీ కోసం ఆమోదాన్ని మంజూరు చేయవచ్చును.

(5) ఆమోదాన్ని (4)వ ఉప నియమం క్రింద ప్రాధికార సంస్థ ఆధీకృత అధికారి, దరఖాస్తుదారుచే తగురీతిగా సంతకం చేయబడిన ఒక వ్రాతపూర్వక ఒప్పందం ద్వారా మంజూరు చేయవచ్చును.

(6) ఒప్పందం ఫారం ప్రాధికార సంస్థచే నిర్ణయించబడే విధంగా వుండాలి.

(7) అభ్యర్థనను అనుమతించలేమని అది భావించినట్లయితే, అందుకుగల కారణాలను వ్రాత పూర్వకంగా నమోదుచేసి దరఖాస్తును తిరస్కరించవచ్చును. అయితే, అట్టి దరఖాస్తును దరఖాస్తుదారునికి తన వాదనను వినిపించుకోవడానికి అవకాశాన్ని కల్పించకుండా తిరస్కరించరాదు.

## 20. న్యాయోచిత ప్రయోజన పంపకం కోసం అర్హత ప్రమాణం (21వ విభాగం)

(1) ప్రాధికార సంస్థ అధికారిక గెజిట్‌లో ప్రకటన ద్వారా మార్గదర్శకాలను రూపొందించి ప్రయోజన పంపకం సూత్రీకరణను వివరిస్తుంది.

(2) ద్రవ్య సంబంధ అంశాలు, రాయల్టీ, జాయింట్ వెంచర్లు, టెక్నాలజీ బదిలీ, ఉత్పత్తి అభివృద్ధి, విద్య అవగాహనను పెంపొందించే కార్యకలాపాలు, సంస్థాగత సామర్థ్యం, నిర్మాణం, వెంచర్ క్యాపిటల్ ఫండ్ వంటి ఇతర ప్రయోజనాలను మార్గదర్శకాలలో సమకూర్చడమవుతుంది.

(3) ప్రయోజన పంపకం కోసం సూత్రీకరణను కేసువారీ ప్రాతిపదికన నిర్ణయించడమవుతుంది.

(4) ప్రాధికార సంస్థ అందుబాటులోగల జీవవనరు, సహపరిజ్ఞానాలను వినియోగానికి లేదా పరిశోధన ఫలితాలు బదిలీ కోసం లేదా పేటెంట్, మేథోసంపత్తి హక్కును దరఖాస్తు చేయడానికి లేదా తృతీయ పక్షానికి బదిలీ కోసం ఎవరేని వ్యక్తికి ఆమోదాన్ని ఇస్తూ అందుబాటులోగల జీవవనరులు, సహపరిజ్ఞానం ద్వారా సమకూరిన ప్రయోజనాల న్యాయోచిత పంపకం జరిగేలా చూడటం కోసం నియమనిబంధనలను విధించవచ్చును.

(5) ప్రయోజనాల పరిమాణం అట్టి ఆమోదం కోసం దరఖాస్తు చేస్తున్న వ్యక్తులు, స్థానిక సంస్థలు, ప్రయోజన హక్కు దారులలో సంప్రదించి ప్రాధికార సంస్థ మధ్య పరస్పర అంగీకారంపై వుంటుంది. వినియోగ పరిధి, నిర్వహణ ధృక్పదం, ప్రభావం ఆశిస్తున్న ఫలితం స్థాయిలు, జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగం కోసం చర్యలతో సహా నిర్ధారించిన ప్రమాణాల విషయంలోను నిర్ణయించవచ్చును.

(6) ప్రతి కేసును బట్టి ప్రాధికార సంస్థ స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలకు ప్రయోజన పంపకం మదింపు కోసం కాలపరిమితిని నిబంధిస్తుంది.

(7) ప్రాధికార సంస్థ ప్రయోజనాలు జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగం కోసం అనువుగా వుండేలా నిర్ణయించాలి.

(8) ఒక నిర్ధష్ట వ్యక్తి నుండి లేదా వ్యక్తుల సమూహం లేదా సంస్థల నుండి జీవవనరులు లేదా పరిజ్ఞానాన్ని వినియోగించుకొనిన సందర్భంలో అంగీకరించిన మొత్తాన్ని జిల్లా యంత్రాంగం ద్వారా వారికి చెల్లించేలా చూడటానికి ప్రాధికార సంస్థ చర్యలు తీసుకోవచ్చును. అట్టి వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహం లేదా సంస్థలను గుర్తించలేనపుడు, ద్రవ్య ప్రయోజనాలను జాతీయ జీవవైవిధ్య నిధిలో జమచేయాలి.

(9) వినియోగ ప్రయోజనాలలో 5 శాతాన్ని పరిపాలక, సర్వీసు ఛార్జీల నిమిత్తం ఆయా సందర్భాన్ని బట్టి ప్రాధికార సంస్థ లేదా మండలికి ప్రత్యేకించాలి.

(10) ప్రాధికార సంస్థ (4)వ ఉప నియమం క్రింద నిర్ణయించిన విధంగా అది నిర్ణయించిన విధానంలో ప్రయోజనాల అంశాలను పర్యవేక్షించాలి.

## 21. జాతీయ జీవవైవిధ్య నిధి వర్తింపు

(1) జాతీయ జీవవైవిధ్య నిధిని ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ లేదా ఈ విషయంలో ఆధీకృతం ఇచ్చిన విధంగా అట్టి ఇతర అధికారి నిర్వహించాలి.

(2) జాతీయ జీవవైవిధ్య నిధి రెండు ప్రత్యేక ఖాతా పద్దులను కలిగి వుంటుంది. ఒకటి కేంద్ర ప్రభుత్వం నుండి అందే రాబడులకు సంబంధించినది. మరోకటి ప్రాధికార సంస్థ ఫీజు, లైసెన్సు ఫీజు రాయల్టీ, ఇతర రాబడులకు సంబంధించినది.

## 22. జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటు

(1) ప్రతి స్థానిక సంస్థ తన అధికార పరిధిలోపు ఒక జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటు చేయాలి.

(2) (1)వ ఉప నియమం క్రింద ఏర్పాటు అయిన జీవవైవిధ్య యాజమాన్య కమిటీలో స్థానిక సంస్థచే ఎంపిక చేయబడిన ఒక ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ఆరుగురుకు మించని వ్యక్తులతో వుండాలి. వీరిలో 1/3 వంతుకు తక్కువకాకుండా మహిళలు, 18 శాతానికి తక్కువకాకుండా షెడ్యూల్డు కులాలు / షెడ్యూల్డు తరగతులకు చెందిన వారు వుండాలి.

(3) జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌ను స్థానిక సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ అధ్యక్షత వహించే సమావేశంలో కమిటీ సభ్యులలో నుండి ఒకరిని ఎన్నుకోవడమవుతుంది. ఓట్లు సమానంగా వచ్చిన సందర్భంలో స్థానిక సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ నిర్ణాయక ఓటును వేయడానికి అధికారాన్ని కలిగి వుంటారు.

(4) జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌కు మూడు సంవత్సరాల పదవీ కాలపరిమితి వర్తింపులో వుంటుంది.

(5) స్థానిక శాసనసభ సభ్యులు, శాసన పరిషత్తు సభ్యులు, పార్లమెంటు సభ్యులు కమిటీ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా వుంటారు.

(6) జీవవైవిధ్య యాజమాన్య కమిటీ స్థానిక ప్రజలతో సంప్రదించి ప్రజా జీవవైవిధ్య రిజిస్టరును తయారు చేయడం ప్రధాన కర్తవ్యంగా వుంటుంది. రిజిస్టరులో స్థానిక జీవవనరుల లభ్యత, సహపరిజ్ఞానం వాటి వైద్య లేదా ఏదేని ఇతర వినియోగం లేదా వాటి సహసంబంధిత, ఇతర సంప్రదాయక పరిజ్ఞానంపై సమగ్ర సమాచారాన్ని కలిగివుండాలి.

(7) జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఇతర విధులుగా ఆమోదాన్ని మంజూరు చేయడానికి రాష్ట్ర జీవవైవిధ్య మండలి లేదా ప్రాధికార సంస్థచే దానికి నిర్దేశించబడిన ఏదేని అంశంపై సలహా ఇవ్వడం, జీవవనరులను ఉపయోగిస్తున్న స్థానిక చికిత్సలు, ప్రాక్టీషనర్ల గురించిన సమగ్ర సమాచారాన్ని నిర్వహించడం వున్నాయి.

(8) ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ల నమూనాను, అది కలిగి వుండాల్సిన వివరాలను, ఎలక్ట్రానిక్ డేటాబేస్ కోసం ఫార్మాట్‌ను నిర్ధిష్టపర్చడానికి ప్రాధికార సంస్థ చర్యలు తీసుకోవాలి.

(9) ప్రాధికార సంస్థ, రాష్ట్ర జీవవైవిధ్య మండళ్లు ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ల తయారు చేయడం కోసం జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు మార్గదర్శకత్వాన్ని, సాంకేతిక మద్దతును సమకూర్చాలి.

(10) జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లను చెల్లుబాటు అయ్యేలా చేస్తాయి.

(11) జీవవనరులు, సంప్రదాయక పరిజ్ఞాన వినియోగం కోసం ఇచ్చిన మంజూరుల వివరాలు, విధించిన ఫీజు వసూలు వివరాలు, పొందిన ప్రయోజనాల వివరాలు, వాటి పంపకం విధానం వివరాలతో కమిటీ ఒక రిజిస్టరును కూడా నిర్వహించాలి.

## 23. 50వ విభాగం క్రింద వివాదాల పరిష్కారం కోసం అపీలు చేయడం

(1) ప్రాధికార సంస్థ లేదా మండలి మధ్య లేదా ఒక మండలి, ఇతర మండళ్ల మధ్య ఏదేని ఉత్తరువు / ఆదేశం లేదా విధాన నిర్ణయంలో ఏదేని అంశంపైన వివాదం ఏర్పడినట్లయితే ప్రభావిత పక్షాలలో ఏదో ఒకటి అంటే ప్రాధికార సంస్థ మండలి ఆయా సందర్భాన్ని బట్టి చట్టంలోని 50వ విభాగం క్రింద ఫారం–5లో ఒక అపీలును కేంద్ర పర్యావరణ అడవుల మంత్రిత్వశాఖ కార్యదర్శికి దాఖలు చేయవచ్చును.

(2) ఒక రాష్ట్ర జీవవైవిధ్య మండలి, మరొక రాష్ట్ర జీవవైవిధ్య మండలి లేదా మండళ్ల మధ్య వివాదం ఏర్పడిన సందర్భంలో ప్రభావిత మండలి లేదా మండళ్లు వివాద అంశం లేదా అంశాలను కేంద్ర ప్రభుత్వానికి దాఖలు చేయాలి. అది దానిని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు నిర్దేశించచడమవుతుంది.

(3) అపీలు పత్రంలో కేసు వాస్తవాలు, అపీలును దాఖలు చేయడం కోసం అపీలుదారు విశ్వసించిన కారణాలను, దాని ద్వారా అభ్యర్థించిన సహాయ వివరాలు వుండాలి.

(4) అపీలు పత్రంతో పాటు అపీలు దారుడు దేని ద్వారా అయితే నష్టపోతున్నారో ఆయా సందర్భాన్ని బట్టి అట్టి ఉత్తరువు, ఆదేశం లేదా విదాన నిర్ణయం యొక్క అధికారిక నకలును జతచేయాలి. అపీలు పత్రంపై అపీలుదారు అధికారిక ప్రతినిధిచే తగురీతిగా సంతకం చేయాలి.

(5) అపీలు పత్రాన్ని అపీలుదారు ఆక్షేపించిన ఉత్తరువు, ఆదేశం లేదా విధాన నిర్ణయం తేదీ నుండి 30 రోజుల లోపు నాలుగు ప్రతులతో స్వయంగా గాని లేదా తిరుగు రశీదుతో రిజిస్టరు పోస్టు ద్వారా గాని సమర్పించాలి. అయితే కేంద్ర ప్రభుత్వం అపీలును దాఖలు చేయడంలో జాప్యానికి, సహేతుకమయిన తగిన కారణం వుందని సంతృప్తి చెందినట్లయితే, అందుకు గల కారణాలకు

వ్రాత పూర్వకంగా నమోదు చేసి పైన తెలిపిన 30 రోజుల కాలపరిమితి ముగిసిన తరువాత అయితే ఆయా సందర్భాన్ని బట్టి ఆక్షేపించిన ఉత్తరువు, ఆదేశం లేదా విధాన నిర్ణయం తేదీ నుండి 45 రోజులు కాలం ముగియడానికి ముందు అపీలును దాఖలు చేయడానికి అనుమతించవచ్చును.

(6) అపీలు విచారణ కోసం నోటీసును తిరుగు రశీదుతో రిజిస్టరు పోస్టు ద్వారా ఫారం–6లో ఇవ్వాలి.

(7) కేంద్ర ప్రభుత్వం అపీలుదారు, ఇతర పక్షాల వాదనలు విన్న తరువాత అపీలు పరిష్కరించాలి.

(8) అపీలును పరిష్కరించే సమయంలో ఆక్షేపించిన ఉత్తరువు, ఆదేశం, లేదా విధానాన్ని ఆయా సందర్భాన్ని బట్టి మార్చడం, సవరించడం లేదా రద్దు చేయడంగా గాని వుండవచ్చును.

(9) వివాదాన్ని పరిష్కరించడంలో సంస్థకు సహజ న్యాయ సూత్రాలు సాధ్యమైన మేరకు ఆచరణాత్మకంగాను ఈ నియమం క్రింద కేంద్ర ప్రభుత్వం అనుసరించాల్సినట్టి అదే విధానాన్ని పాటించడానికి మార్గదర్శకంగా వుండాలి.

## 24. 61వ విభాగం క్రింద నోటీసును ఇచ్చే విధానం

(1) 61వ విభాగం (బి) ఖండం క్రింద నోటీసును ఇచ్చే విధానం ఈ క్రింది విధంగా వుండాలి. అదేవిటంటే–

(i) నోటీసు వ్రాత పూర్వకంగా ఫారం–VII లో వుండాలి

(ii) వ్యక్తి ఇస్తున్న నోటీసును ఈ క్రింది విధంగా పంపవచ్చును

(a) ఆరోపిత నేరం ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో జరిగినట్లయితే, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌కు పంపాలి.

(b) ఆరోపిత నేరం రాష్ట్రంలో జరిగినట్లయితే, రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌కు పంపాలి.

(2) (1)వ ఉప నియమం నిర్దేశించిన నోటీసును తిరుగు రశీదుతో రిజిస్టరు పోస్ట్ ద్వారా పంపాలి.

(3) 61వ విభాగం (బి) ఖండం క్రింద పేర్కొనిన 30 రోజుల కాలపరిమితిని (1)వ ఉప నియమంలో పేర్కొనిన సంస్థలకు నోటీసు అందిన తేదీ నుండి లెక్కగట్టాలి.

# ఫారం - I

## (14వ నియమం)

## జీవవనరులు, సహసంప్రదాయక పరిజ్ఞాన వినియోగం కోసం ధరఖాస్తు ఫారం.

### భాగం - ఏ

**1. దరఖాస్తుదారుని పూర్తి వివరాలు**

(i) పేరు

(ii) శాశ్వత చిరునామా

(iii) భారతదేశంలో సంప్రదించవలసిన వ్యక్తి / ఏజెంట్ చిరునామా ఏదైనా వున్నట్లయితే,

(iv) వ్యవస్థ స్వరూపం వర్ణన (దరఖాస్తుదారు ఒక వ్యక్తి అయిన సందర్భంలో వ్యక్తి గత వివరాలు) దయ చేసి ప్రమాణీకరణకు సంబంధించిన పత్రాలను జతపర్చండి.

(v) వ్యాపార స్వభావం

(vi) సంస్థ టర్నోవరు రూపాయలలో మరియు అమెరికా డాలర్లలో

**2) అభ్యర్థించిన వినియోగ స్వభావం, జీవావరణ పదార్ధం మరియు / లేదా వినియోగించు కోవాలను కొంటున్న సహపరిజ్ఞానం గురించి వివరాలు, నిర్ధిష్ట సమాచారం.**

(a) జీవవనరులు, వాటి సంప్రదాయక వినియోగం గుర్తింపు (శాస్త్రీయ నామం)

(b) ప్రతిపాదిత సేకరణ భౌగోళిక ప్రదేశం

(c) సంప్రదాయక పరిజ్ఞానం వివరణ / స్వభావం (మౌఖిక పత్రాలను సమకూర్చండి)

(d) సంప్రాదాయక పరిజ్ఞానాన్ని కలిగివున్న ఎవరేని గుర్తించిన వ్యక్తి / వర్గం

(e) సేకరించవలసిన జీవవనరు పరిమాణం (వివరణ పట్టికను ఇవ్వండి)

(f) జీవవనరును సేకరించాలని ప్రతిపాదించినట్టి కాల పరిమితి.

(g) సేకరణ చేయడానికి కంపెనీచే అధికారం ఇవ్వబడిన వ్యక్తుల పేర్లు, సంఖ్య.

(h) అభ్యర్థించిన వినియోగ ఉద్దేశం, పరిశోధన తరహా, పరిధితో సహా, దాని నుండి పొందుతున్న, పొందాలని ఆశిస్తున్న వాణిజ్య వినియోగం తదితర వివరాలు.

(i) ఏదేని వనరు సేకరణ జీవవైవిధ్యంలోని ఏదేని అంశానికి అపాయకరమా ? వినియోగం ద్వారా ఉత్పన్నమయ్యే ప్రమాదం వివరాలు.

3) పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలలో పాల్గొనే ఏదేని జాతీయ సంస్థ వివరాలు.

4) అందుబాటులో గల వనరు ప్రాథమిక గమ్యస్థానం, పరిశోధన అభివృద్ధిని చేపట్టే ప్రదేశం గుర్తింపు.

5) దరఖాస్తుదారునికి లేదా అతను / ఆమెకు చెందిన దేశానికి ఉద్దేశించిన లేదా ప్రాప్తించదగు ఆర్థిక, ఇతర ప్రయోజనాలు. ఇందులో వినియోగించికొనిన జీవవనరులు, పరిజ్ఞానం ద్వారా పొందిన ఏదేని మేథోసంపతి హక్కు, పేటెంట్ వల్ల సమకూడిన ప్రయోజనాలు చేరివుంటాయి.

6) వినియోగించుకొనిన జీవవనరులు, పరిజ్ఞానం ద్వారా పొందిన వాటిలో దరఖాస్తుదారునికి లేదా అతను / ఆమెకు చెందిన దేశానికి ఉద్దేశించిన లేదా ప్రాప్తించే బయోటెక్నాలజికల్, శాస్త్రీయ, సామాజిక లేదా ఏదేని ఇతర ప్రయోజనాలు.

| నేరు నియామకం కోసం అవసరమయిన విద్యా, ఇతర అర్హతలు | నేరు నియమాకాల కోసం నిర్ణయించిన వయస్సు, విద్యార్హతలు పదోన్నతి పొందినవారి విషయంలో వర్తింపవుతాయా | ప్రొబేషన్ కాలపరిమితి ఏదేని వున్నట్లయితే | నియామక విధానం: నియామకాలను నేరు నియామకం ద్వారా లేదా పదోన్నతి ద్వారా లేదా డెప్యుటేషన్ / విలీనం ద్వారా చేయడం జరుగుతుందా? వివిధ విధానాల ద్వారా భర్తీ చేయబోయే పదవుల శాతం | నియామకం పదోన్నతి / డెప్యుటేషన్ / విలీనం ద్వారా అయిన సందర్భంలో ఏయే గ్రేడుల నుండి డెప్యుటేషన్ / విలీనాలను చేయడం జరుగుతుంది | శాఖ పదోన్నతి కమిటీ అమలులో వున్నట్లయితే దాని కూర్పు ఏమిటి; | నియామకాలను చేయడంలో ఏయే పరిస్థితులలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను సంప్రదించడం జరుగుతుంది |
|---|---|---|---|---|---|---|
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| <u>ఆవశ్యక అర్హతలు:-</u><br><br>గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి బ్యాచిలర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హత, కార్యాలయ పనిలో ఉపయోగకరమైన కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాంల వాడకంలో విషయపరిజ్ఞానం<br><br><u>అనుభవం :</u><br>ప్రభుత్వ శాఖలు / స్వయం ప్రతిపత్తి గల సంస్థలు / ప్రయివేటు రంగంలో పరిపాలన విషయాలలో 5 సం॥రాల అనుభవం వుండాలి. | వర్తించదు | రెండు సంవత్సరాలు | డెప్యుటేషన్ ద్వారా లేని పక్షంలో నేరు నియామకం ద్వారా | **డెప్యుటేషన్: కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలలో**<br>ఎ) 1) రెగ్యులర్ ప్రాతిపదికపై పోలికగల పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>2) రూ. 4,000 - 100 - 6,000 శ్రేణిలో పదవిని లేదా కనీసం 2 సం॥రాల పాటు రెగ్యులరు ప్రాతిపదికపై మాతృకేడర్ / శాఖలో తత్సమాన పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>బి) సంబంధిత రంగంలోను అలాగే పరిపాలనలో అనుభవాన్ని కలిగి వున్న అధికారులు<br>**గమనిక :**<br>1) డెప్యుటేషన్ కాలపరిమితి సాధారణంగా 3 సం॥రాలకు మించి వుండకూడదు. ఇందులో అదే సంస్థలో / శాఖలో లేదా మరొక దానిలో ఈ నియామకానికి సరిగ్గా ముందు నిర్వహించిన ఎక్స్-కేడర్ పదవి డెప్యుటేషన్ కాలపరిమితి కూడా చేరివుంటుంది.<br>2) డెప్యుటేషన్ ద్వారా నియామకం కోసం గరిష్ట వయోపరిమితి దరఖాస్తుల స్వీకరణ ముగింపు తేదీ నాటికి 56 సం॥రాలను మించి వుండరాదు. | గ్రూపు-సి శాఖీయ పదోన్నతి కమిటీ ఈ క్రింది వారితో ఇమిడి వుంటుంది.<br>1) కార్యదర్శి - జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - ఛైర్మన్<br>2) పరిపాలక అధికారి- జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - సభ్యుడు<br>3) ఒక సహ ఎంపిక సభ్యుడు ప్రాధాన్యత ముఖ్యంగా భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ హోదాకు తక్కువకాకుండా షెడ్యూల్డు కులాలు, లేదా షెడ్యూల్డు తెగలకు చెందిన వారు - సభ్యుడు | వర్తించదు |

| పదవి పేరు | పదవుల సంఖ్య | పదవి వర్గీకరణ | వేతన శ్రేణి | సెలక్షన్ పదవిగా లేదా సెలక్షన్‌యేతర పదవిగా వున్నదా | 1972, కేంద్ర సివిలు సర్వీసుల (పింఛను) నియమావళిలోని 30వ నియమం క్రింద సర్వీసు సంవత్సరాల ప్రయోజనాన్ని అనుమతించడం జరుగుతుంది | నేరు నియామకానికి వయోపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| టెక్నికల్ అసిస్టెంటు | 1 *(2006) పని భారంపై ఆధారపడి మార్పుకు లోబడి | గ్రూపు-సి నాన్-గెజిటెడ్ (మినిస్టీరియల్) | రూ. 5,500-175-9,000 | వర్తించదు | లేదు | 20 నుండి 27 సంవత్సరాలు (ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో జారీ చేసిన ఆదేశాలు లేదా ఉత్తరువులకనుగుణంగా జనరలు అభ్యర్థుల విషయంలో 40 సంవత్సరాల వరకు, షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డు తెగల వారికి చెందిన అభ్యర్థుల విషయంలో 45 సంవత్సరాల వరకు సడలింపు వుంటుంది).<br><br>**గమనిక:** వయోపరిమితిని నిర్ణయించేందుకు నిర్ణాయక తేదీగా భారతదేశంలోని అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణకు ముగింపు తేదీ వుంటుంది. (అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని లడక్ డివిజను, లాహూల్, స్పిటి జిల్లా, చంబా జిల్లాలోని పంగి సబ్ డివిజన్, హిమాచల్ ప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులు లేదా లక్ష ద్వీప్‌లలో వున్నవారికి నిర్ణయించిన ముగింపు తేదీ కాదు). |

| నేరు నియామకం కోసం అవసరమయిన విద్యా, ఇతర అర్హతలు | నేరు నియమాకాల కోసం నిర్ణయించిన వయస్సు, విద్యార్హతలు పదోన్నతి పొందినవారి విషయంలో వర్తింపవుతాయా | ప్రొబేషన్ కాలపరిమితి ఏదేని వున్నట్లయితే | నియామక విధానం: నియామకాలను నేరు నియామకం ద్వారా లేదా పదోన్నతి ద్వారా లేదా డెప్యుటేషన్ / విలీనం ద్వారా చేయడం జరుగుతుందా? వివిధ విధానాల ద్వారా భర్తీ చేయబోయే పదవుల శాతం | నియామకం పదోన్నతి / డెప్యుటేషన్ / విలీనం ద్వారా అయిన సందర్భంలో ఏయే గ్రేడుల నుండి డెప్యుటేషన్ / విలీనాలను చేయడం జరుగుతుంది | శాఖ పదోన్నతి కమిటీ అమలులో వున్నట్లయితే దాని కూర్పు ఏమిటి; | నియామకాలను చేయడంలో ఏయే పరిస్థితులలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను సంప్రదించడం జరుగుతుంది |
|---|---|---|---|---|---|---|
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| <u>ఆవశ్యక అర్హతలు:-</u><br>గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి జువాలజీ, బోటనీ, మరైన్ బయోలజీ / మత్స్య శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హత.<br><u>అనుభవం :</u><br>వర్గీకరణ శాస్త్రంలో పరిశోధన / జీవవైవిధ్య సంబంధ పనిలో 2 సం॥రాల అనుభవం వుండాలి.<br><u>వాంఛనీయ అర్హతలు</u><br>కంప్యూటర్ వాడకంలో విషయపరిజ్ఞానం | వర్తించదు | రెండు సంవత్సరాలు | డెప్యుటేషన్ ద్వారా లేని పక్షంలో నేరు నియామకం ద్వారా | డెప్యుటేషన్: కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలలో<br>ఎ) 1) రెగ్యులర్ ప్రాతిపదికపై పోలికగల పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>2) రూ. 4,000 – 100 – 6,000 శ్రేణిలో పదవిని లేదా కనీసం 2 సం॥రాల పాటు రెగ్యులరు ప్రాతిపదికపై మాతృకేడర్ / శాఖలో తత్సమాన పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>బి) సంబంధిత రంగంలోను అలాగే పరిపాలనలో అనుభవాన్ని కలిగి వున్న అధికారులు<br>**గమనిక :**<br>1) డెప్యుటేషన్ కాలపరిమితి సాధారణంగా 3 సం॥రాలకు మించి వుండకూడదు. ఇందులో అదే సంస్థలో / శాఖలో లేదా మరొక దానిలో ఈ నియామకానికి సరిగ్గా ముందు నిర్వహించిన ఎక్స్-కేడర్ పదవి డెప్యుటేషన్ కాలపరిమితి కూడా చేరివుంటుంది.<br>2) డెప్యుటేషన్ ద్వారా నియామకం కోసం గరిష్ట వయోపరిమితి దరఖాస్తుల స్వీకరణ ముగింపు తేదీ నాటికి 56 సం॥రాలను మించి వుండరాదు. | గ్రూపు-సి శాఖీయ పదోన్నతి కమిటీ ఈ క్రింది వారితో ఇమిడి వుంటుంది.<br>1) కార్యదర్శి - జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - ఛైర్మన్<br>2) పరిపాలక అధికారి - జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - సభ్యుడు<br>3) ఒక సహ ఎంపిక సభ్యుడు ప్రాధాన్యత ముఖ్యంగా భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ హోదాకు తక్కువకాకుండా షెడ్యూల్డు కులాలు, లేదా షెడ్యూల్డు తెగలకు చెందిన వారు - సభ్యుడు | వర్తించదు |

| పదవి పేరు | పదవుల సంఖ్య | పదవి వర్గీకరణ | వేతన శ్రేణి | సెలక్షన్ పదవిగా లేదా సెలక్షన్‌యేతర పదవిగా వున్నదా | 1972, కేంద్ర సివిలు సర్వీసుల (పింఛను) నియమావళిలోని 30వ నియమం క్రింద సర్వీసు సంవత్సరాల ప్రయోజనాన్ని అనుమతించడం జరుగుతుంది | నేరు నియామకానికి వయోపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| స్టెనోగ్రాఫర్ (గ్రేడ్-సి) | 1 *(2006) పని భారంపై ఆధారపడి మార్పుకు లోబడి | గ్రూపు-సి నాన్-గెజిటెడ్ (మినిస్టీరియల్) | రూ. 5,500-175-9,000 | వర్తించదు | లేదు | 18 నుండి 27 సంవత్సరాలు (ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో జారీ చేసిన ఆదేశాలు లేదా ఉత్తరువులకనుగుణంగా జనరలు అభ్యర్థుల విషయంలో 40 సంవత్సరాల వరకు, షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డు తెగల వారికి చెందిన అభ్యర్థుల విషయంలో 45 సంవత్సరాల వరకు సడలింపు వుంటుంది).<br><br>**గమనిక** :వయోపరిమితిని నిర్ణయించేందుకు నిర్ణాయక తేదీగా భారతదేశంలోని అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణకు ముగింపు తేదీ వుంటుంది. (అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని లడక్ డివిజను, లాహూల్, స్పిటి జిల్లా, చంబా జిల్లాలోని పంగి సబ్ డివిజన్, హిమాచల్ ప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులు లేదా లక్ష ద్వీప్‌లలో వున్నవారికి నిర్ణయించిన ముగింపు తేదీ కాదు). |

| నేరు నియామకం కోసం అవసరమయిన విద్యా, ఇతర అర్హతలు | నేరు నియమాకాల కోసం నిర్ణయించిన వయస్సు, విద్యార్హతలు పదోన్నతి పొందినవారి విషయంలో వర్తింపవుతాయా | ప్రొబేషన్ కాలపరిమితి ఏదేని వున్నట్లయితే | నియామక విధానం: నియామకాలను నేరు నియామకం ద్వారా లేదా పదోన్నతి ద్వారా లేదా డెప్యుటేషన్ / విలీనం ద్వారా చేయడం జరుగుతుందా? వివిధ విధానాల ద్వారా భర్తీ చేయబోయే పదవుల శాతం | నియామకం పదోన్నతి / డెప్యుటేషన్ / విలీనం ద్వారా అయిన సందర్భంలో ఏయే గ్రేడుల నుండి డెప్యుటేషన్ / విలీనాలను చేయడం జరుగుతుంది | శాఖ పదోన్నతి కమిటీ అమలులో వున్నట్లయితే దాని కూర్పు ఏమిటి; | నియామకాలను చేయడంలో ఏయే పరిస్థితులలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను సంప్రదించడం జరుగుతుంది |
|---|---|---|---|---|---|---|
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| **ఆవశ్యక అర్హతలు:-**<br>1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి బ్యాచిలర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హత.<br>2. ఇంగ్లీషు టైపింగు నిమిషానికి 100 పదాల షార్టుహ్యాండ్ స్పీడ్‌తో (హైయరు) కంప్యూటరులో పరిజ్ఞానం<br>**అనుభవం :**<br>(వాంఛనీయం) | వర్తించదు | రెండు సంవత్సరాలు | డెప్యుటేషన్ ద్వారా లేని పక్షంలో నేరు నియామకం ద్వారా | డెప్యుటేషన్: కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలలో<br>ఎ) 1) రెగ్యులర్ ప్రాతిపదికపై పోలికగల పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>2) రూ. 4,000 - 100 - 6,000 శ్రేణిలో పదవిని లేదా కనీసం 2 సం॥రాల పాటు రెగ్యులరు ప్రాతిపదికపై మాతృకేడర్ / శాఖలో తత్సమాన పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>బి) సంబంధిత రంగంలోను అలాగే పరిపాలనలో అనుభవాన్ని కలిగి వున్న అధికారులు<br>**గమనిక :**<br>1) డెప్యుటేషన్ కాలపరిమితి సాధారణంగా 3 సం॥రాలకు మించి వుండకూడదు. ఇందులో అదే సంస్థలో / శాఖలో లేదా మరొక దానిలో ఈ నియామకానికి సరిగ్గా ముందు మరొక ఎక్స్-కేడర్ పదవి డెప్యుటేషన్ కాలపరిమితి కూడా చేరివుంటుంది.<br>2) డెప్యుటేషన్ ద్వారా నియామకం కోసం గరిష్ట వయోపరిమితి దరఖాస్తుల స్వీకరణ ముగింపు తేదీ నాటికి 56 సం॥రాలను మించి వుండరాదు. | గ్రూపు-సి శాఖీయ పదోన్నతి కమిటీ ఈ క్రింది వారితో ఇమిడి వుంటుంది.<br>1) కార్యదర్శి - జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - ఛైర్మన్<br>2) పరిపాలక అధికారి - జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - సభ్యుడు<br>3) ఒక సహ ఎంపిక సభ్యుడు ప్రాధాన్యత ముఖ్యంగా భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ హోదాకు తక్కువకాకుండా షెడ్యూల్డు కులాలు, లేదా షెడ్యూల్డు తెగలకు చెందిన వారు - సభ్యుడు | వర్తించదు |

| పదవి పేరు | పదవుల సంఖ్య | పదవి వర్గీకరణ | వేతన శ్రేణి | సెలక్షన్ పదవిగా లేదా సెలక్షన్‌యేతర పదవిగా వున్నదా | 1972, కేంద్ర సివిలు సర్వీసుల (పింఛను) నియమావళిలోని 30వ నియమం క్రింద సర్వీసు సంవత్సరాల ప్రయోజనాన్ని అనుమతించడం జరుగుతుంది | నేరు నియామకానికి వయోపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| స్టెనోగ్రాఫర్ (గ్రేడ్–డి) | 1 *(2006) పని భారంపై ఆధారపడి మార్పుకు లోబడి | గ్రూపు–సి నాన్–గెజిటెడ్ (మినిస్టీరియల్) | రూ. 4,000–100–6,000 | వర్తించదు | లేదు | 18 నుండి 27 సంవత్సరాలు (ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో జారీ చేసిన ఆదేశాలు లేదా ఉత్తరువులకనుగుణంగా జనరలు అభ్యర్థుల విషయంలో 40 సంవత్సరాల వరకు, షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డు తెగల వారికి చెందిన అభ్యర్థుల విషయంలో 45 సంవత్సరాల వరకు సడలింపు వుంటుంది).<br><br>**గమనిక** :వయోపరిమితిని నిర్ణయించేందుకు నిర్ణాయక తేదీగా భారతదేశంలోని అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణకు ముగింపు తేదీ వుంటుంది. (అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని లడక్ డివిజను, లాహూల్, స్పిటి జిల్లా, చంబా జిల్లాలోని పంగి సబ్ డివిజన్, హిమాచల్ ప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులు లేదా లక్ష ద్వీప్‌లలో వున్నవారికి నిర్ణయించిన ముగింపు తేదీ కాదు). |

| నేరు నియామకం కోసం అవసరమయిన విద్యా, ఇతర అర్హతలు | నేరు నియమాకాల కోసం నిర్ణయించిన వయస్సు, విద్యార్హతలు పదోన్నతి పొందినవారి విషయంలో వర్తింపవుతాయా | ప్రొబేషన్ కాలపరిమితి ఏదేని వున్నట్లయితే | నియామక విధానం: నియామకాలను నేరు నియామకం ద్వారా లేదా పదోన్నతి ద్వారా లేదా డెప్యుటేషన్ / విలీనం ద్వారా చేయడం జరుగుతుందా? వివిధ విధానాల ద్వారా భర్తీ చేయబోయే పదవుల శాతం | నియామకం పదోన్నతి / డెప్యుటేషన్ / విలీనం ద్వారా అయిన సందర్భంలో ఏయే గ్రేడుల నుండి డెప్యుటేషన్ / విలీనాలను చేయడం జరుగుతుంది | శాఖ పదోన్నతి కమిటీ అమలులో వున్నట్లయితే దాని కూర్పు ఏమిటి; | నియామకాలను చేయడంలో ఏయే పరిస్థితులలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను సంప్రదించడం జరుగుతుంది |
|---|---|---|---|---|---|---|
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| <u>**ఆవశ్యక అర్హతలు:-**</u><br>1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన అర్హత.<br>2. ఇంగ్లీషు టైపింగు (హైయరు) నిమిషానికి 80 పదాల స్పీడ్‌తో షార్టుహ్యాండ్, కంప్యూటరులో పరిజ్ఞానం. | వర్తించదు | రెండు సంవత్సరాలు | డెప్యుటేషన్ ద్వారా లేని పక్షంలో నేరు నియామకం ద్వారా | డెప్యుటేషన్: కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలలో<br>ఎ) 1) రెగ్యులర్ ప్రాతిపదికపై పోలికగల పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>2) రూ. 3,050 – 75 – 4,590 శ్రేణిలో పదవిని లేదా కనీసం 2 సం॥రాల పాటు రెగ్యులరు ప్రాతిపదికపై మాతృకేడర్ / శాఖలో తత్సమాన పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>బి) సంబంధిత రంగంలోను అలాగే పరిపాలనలో అనుభవాన్ని కలిగి వున్న అధికారులు<br>**గమనిక :**<br>1) డెప్యుటేషన్ కాలపరిమితి సాధారణంగా 3 సం॥రాలకు మించి వుండకూడదు. ఇందులో అదే సంస్థలో / శాఖలో లేదా మరొక దానిలో ఈ నియమాకానికి సరిగ్గా ముందు మరొక ఎక్స్–కేడర్ పదవి డెప్యుటేషన్ కాలపరిమితి కూడా చేరివుంటుంది.<br>2) డెప్యుటేషన్ ద్వారా నియామకం కోసం గరిష్ట వయోపరిమితి దరఖాస్తుల స్వీకరణ ముగింపు తేదీ నాటికి 56 సం॥రాలను మించి వుండరాదు. | గ్రూపు–సి శాఖీయ పదోన్నతి కమిటీ ఈ క్రింది వారితో ఇమిడి వుంటుంది.<br>1) కార్యదర్శి – జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ – ఛైర్మెన్<br>2) పరిపాలక అధికారి – జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ – సభ్యుడు<br>3) ఒక సహ ఎంపిక సభ్యుడు ప్రాధాన్యత ముఖ్యంగా భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ హోదాకు తక్కువకాకుండా షెడ్యూల్డు కులాలు, లేదా షెడ్యూల్డు తెగలకు చెందిన వారు – సభ్యుడు | వర్తించదు |

| పదవి పేరు | పదవుల సంఖ్య | పదవి వర్గీకరణ | వేతన శ్రేణి | సెలక్షన్ పదవిగా లేదా సెలక్షన్‌యేతర పదవిగా వున్నదా | 1972, కేంద్ర సివిలు సర్వీసుల (పింఛను) నియమావళిలోని 30వ నియమం క్రింద సర్వీసు సంవత్సరాల ప్రయోజనాన్ని అనుమతించడం జరుగుతుంది | నేరు నియామకానికి వయోపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| ఫ్యూన్ - దాఫ్త్రి (రెండు అవుట్ సోర్సింగు ద్వారా, రెండు వేతన శ్రేణిలో) | 4 *(2006) పని భారంపై ఆధారపడి మార్పుకు లోబడి | గ్రూపు-డి నాన్-గెజిటెడ్ (మినిస్టీరియల్) | రూ. 2,550-55 - 2,660-60 - 3,200 | వర్తించదు | లేదు | 18 నుండి 25 సంవత్సరాలు (ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో జారీ చేసిన ఆదేశాలు లేదా ఉత్తరువులకనుగుణంగా జనరలు అభ్యర్థుల విషయంలో 40 సంవత్సరాల వరకు, షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డు తెగల వారికి చెందిన అభ్యర్థుల విషయంలో 45 సంవత్సరాల వరకు సడలింపు వుంటుంది).<br><br>గమనిక :వయోపరిమితిని నిర్ణయించేందుకు నిర్ణాయక తేదీగా భారతదేశంలోని అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణకు ముగింపు తేదీ వుంటుంది. (అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని లడక్ డివిజను, లాహూల్, స్పిటి జిల్లా, చంబా జిల్లాలోని పంగి సబ్ డివిజన్, హిమాచల్ ప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులు లేదా లక్ష ద్వీప్‌లలో వున్నవారికి నిర్ణయించిన ముగింపు తేదీ కాదు). |

| నేరు నియామకం కోసం అవసరమయిన విద్యా, ఇతర అర్హతలు | నేరు నియమాకాల కోసం నిర్ణయించిన వయస్సు, విద్యార్హతలు పదోన్నతి పొందినవారి విషయంలో వర్తింపవుతాయా | ప్రొబేషన్ కాలపరిమితి ఏదేని వున్నట్లయితే | నియామక విధానం: నియామకాలను నేరు నియామకం ద్వారా లేదా పదోన్నతి ద్వారా లేదా డెప్యుటేషన్ / విలీనం ద్వారా చేయడం జరుగుతుందా? వివిధ విధానాల ద్వారా భర్తీ చేయబోయే పదవుల శాతం | నియామకం పదోన్నతి / డెప్యుటేషన్ / విలీనం ద్వారా అయిన సందర్భంలో ఏయే గ్రేడుల నుండి డెప్యుటేషన్ / విలీనాలను చేయడం జరుగుతుంది | శాఖ పదోన్నతి కమిటీ అమలులో వున్నట్లయితే దాని కూర్పు ఏమిటి; | నియామకాలను చేయడంలో ఏయే పరిస్థితులలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను సంప్రదించడం జరుగుతుంది |
|---|---|---|---|---|---|---|
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| <u>ఆవశ్యక అర్హతలు:-</u><br>1. మిడిల్ స్కూలు సర్టిఫికేట్<br>2. ఏదేని ప్రఖ్యాతి సంస్థ నుండి బైండింగు పనిలో జాబ్ సర్టిఫికేట్<br><u>వాంఛనీయ అర్హతలు</u><br>1. హిందీలో చదవడం, వ్రాయగలిగే నైపుణ్యం<br>2. అధికారులు, ఇతర ఉ ద్యోగులతో కలిసి క్షేత్రస్థాయి విధులను నిర్వహించగలిగే సామర్థ్యం<br>3. జిరాక్స్ మిషన్లను నిర్వహించగలిగే సామర్థం | వర్తించదు | నేరు నియామకాలకు ఆరు నెలలు | నేరు నియామకం | వర్తించదు | గ్రూపు-సి శాఖీయ పదోన్నతి కమిటీ ఈ క్రింది వారితో ఇమిడి వుంటుంది.<br>1) కార్యదర్శి - జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - ఛైర్మెన్<br>2) పరిపాలక అధికారి - జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - సభ్యుడు<br>3) ఒక సహ ఎంపిక సభ్యుడు ప్రాధాన్యత ముఖ్యంగా భారత ప్రభుత్వ అండర్ సెక్రటరి హెూదాకు తక్కువకాకుండా షెడ్యూల్డు కులాలు, లేదా షెడ్యూల్డు తెగలకు చెందిన వారు - సభ్యుడు | వర్తించదు |

# భారత ప్రభుత్వం
# పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ

## ప్రకటన

## న్యూఢిల్లీ, డిసెంబరు 5, 2005

ఎస్.ఓ. 1689 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 28, 29 విభాగాలలో పాటుగా 62వ విభాగంలో (2)వ ఉప విభాగంలోని (జి) (హెచ్) ఖండాలు, (1) ఉప విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ఈ క్రింది నియమావళిని చేస్తున్నది, అదేమిటంటే.

### 1) సంగ్రహనామం, ప్రారంభం

1) ఈ నియమావళిని 2005, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (వార్షిక నివేదిక, ఖాతాల వార్షిక వివరణ) నియమావళి అని పిలువవచ్చును.

2) ఈ నియమావళి అధికారిక రాజపత్రంలో దానిని ప్రచురించిన తేది నుండి అమలులోకి వస్తుంది.

### 2) నిర్వచనాలు

సందర్భం ఇతర విధంగా అవసరమయినపుడు మినహా ఈ నియమావళిలో

ఎ) “చట్టం” అంటే 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)

బి) “ప్రాధికార సంస్థ” అంటే 8వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద ఏర్పాటు చేయబడిన ‘జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ’.

సి) “ఛైర్‌పర్సన్ / ఛైర్మన్” అంటే ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్

డి) "సభ్యుడు" అంటే ప్రాధికార సంస్థ సభ్యుడు

ఇ) "విభాగం" అంటే చట్టంలోని ఒక విభాగం అని అర్థం.

## 3) సంస్థ వార్షిక నివేదిక

1) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ లేదా దాని తరపున ఛైర్మన్‌చే తగురీతిగా అధికారం ఇవ్వబడిన ప్రాధికార సంస్థలోని ఎవరేని ఇతర అధికారి చట్టంలోని 28వ విభాగంలో నిర్దేశించిన వార్షిక నివేదికను ఆ నివేదికకు సంబంధించినట్టి ఆర్థిక సంవత్సరం తరువాత జూలై 31వ తేదీన లేదా ఆ తేదీకి ముందుగా ఫారం-1లో తయారుచేయాలి.

2) పై (1)వ ఉప నియమంలో నిర్దేశించిన వార్షిక నివేదికను ప్రాధికార సంస్థచే ఆమోదించబడిన తరువాత, ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ సంతకం చేసి, ప్రమాణీకరించాలి.

3) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ప్రమాణీకరించిన నివేదిక ప్రతాలను చట్టంలోని 30వ విభాగం క్రింద అవసరమయిన కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవడానికి వీలుగా వార్షిక నివేదికకు సంబంధించినట్టి ఆ సంవత్సరం తరువాత ఆగష్టు చివరినాటికి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలి.

## 4) ప్రాధికార సంస్థ ఖాతాలు

1) ప్రతి ఆర్థిక సంవత్సరం కోసం ప్రాధికార సంస్థ ఖాతాల వార్షిక వివరణను ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ లేదా దాని తరపున ఛైర్మన్‌చే అధికారం ఇవ్వబడిన విధంగా ప్రాధికార సంస్థలోని అట్టి అధికారి తయారుచేయాలి.

2) ఖాతాల వార్షిక వివరణ ప్రాధికార సంస్థచే తగురీతిగా ఆమోదించబడిన తరువాత, ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ కేంద్ర ప్రభుత్వంచే నిర్ధిష్టపర్చే విధంగా అట్టి తేదీ నాటికి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలి.

3) ప్రాధికార సంస్థ కేంద్ర ప్రభుత్వం కోరినప్పుడల్లా ఖర్చు చేసిన వ్యయం, ఆర్థిక సంవత్సరంలో మిగిలిన కాలానికి ఖర్చు చేయాలని అనుకొంటున్న వ్యయం

అంశాల ప్రగతికి సంబంధించిన త్రైమాసిక నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి పంపాలి.

4) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ప్రాధికార సంస్థ ఖాతాల నిర్వహణకు, ఆర్థిక వివరణ, రిటర్న్‌ల సంకలనాన్ని పర్యవేక్షిస్తారు. అంతేగాక ప్రాధికార సంస్థ ఖాతాల ఆడిట్ చేసే ఉద్దేశం కోసం ఆడిట్ అధికారికి అవసరమయిన సంస్థకు చెందిన అన్ని ఖాతాలు, పుస్తకాలు, సంబంధిత ఓచర్లు, ఇతర దస్తావేజులు, పత్రాలను అధికారికి పరిష్కారం కోసం దాఖలు చేసేలా చూస్తారు.

5) ప్రారంభ ఖాతాలతో సహ ప్రాధికార సంస్థ ఖాతాలను అది ఏర్పాటయిన తేదీ నుండి ఫారం–II నుండి VI లో నిర్వహించాలి.

6) ఖాతాల వార్షిక వివరణపై ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ సంతకంచేసి ప్రమాణీకరించాలి.

7) ఖాతాల వార్షిక వివరణను ఖాతాలకు సంబంధించినట్టి సంవత్సరం తరువాత జూన్ 30వ తేదీన లేదా ఆ తేదీకి ముందుగా ఆడిట్ అధికారికి సమర్పించాలి. ఆడిట్ అధికారి ఖాతాలను ఆడిట్ చేసి వాటిపై నివేదికను ఇస్తారు.

8) ప్రాధికార సంస్థ అడిట్ నివేదిక అందిన 30 రోజుల లోపు, అందులో లేవనెత్తిన నష్టనివారణ, ఏదేని లోపం లేదా అవకతవకలు వాటిపై దానిచే తీసుకొనబడిన చర్య నివేదికను కేంద్ర ప్రభుత్వానికి, ఆడిట్ అధికారికి నివేదించాలి.

**ఎఫ్. నెం. జె. 22018/46/2003–సి.ఎస్.సి (బిసి)**
**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

# ఫారం – I

## (3వ నియమం)

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

## ఏప్రిల్ 1, 20_____ నుండి మార్చి 31, 20_____

## ఆర్థిక సంవత్సరానికి వార్షిక నివేదిక

| | | |
|---|---|---|
| 1వ అధ్యాయం | – | పరిచయం |
| 2వ అధ్యాయం | – | ప్రాధికార సంస్థ ఏర్పాటు. అందులోని మార్పులతో సహా |
| 3వ అధ్యాయం | – | ప్రాధికార సంస్థ సమావేశాలు, వాటిలో తీసుకొన్న ప్రధాన నిర్ణయాలతో |
| 4వ అధ్యాయం | – | ప్రాధికార సంస్థచే ఏర్పాటు చేయబడిన కమిటీలు, వాటి కార్యకలాపాలు |
| 5వ అధ్యాయం | – | జీవవనరుల వినియోగాన్ని, నిష్పాక్షిక, న్యాయోచిత ప్రయోజన పంపకాన్ని క్రమబద్ధీకరించే కార్యకలాపాలు. |
| 6వ అధ్యాయం | – | 2002, జీవవైవిధ్య చట్టంలోని 3,4,6 విభాగాలలో నిర్దేశించిన విధంగా కార్యకలాపాలను చేపట్టడం కోసం ఇచ్చిన ఆమోదాల వివరాలు. |
| 7వ అధ్యాయం | – | జన్యుసంబంధ వనరులు, సహపరిజ్ఞానాలకు సంబంధించి మేధోసంపత్తి హక్కుల విషయంలో తీసుకొనిన చర్యలు. |
| 8వ అధ్యాయం | – | జీవవనరుల వినియోగం కోసం ప్రాధికార సంస్థచే మంజూరు చేయబడిన ఆమోదాలు. |

9వ అధ్యాయం - మేధోసంపత్తి హక్కులు, ప్రజాభాగస్వామ్యమునకు సంబంధించిన అవగాహన

10వ అధ్యాయం - 2002, జీవవైవిధ్య చట్టంలోని 64వ విభాగం క్రింద జారిచేసిన నిబంధనావళులు

11వ అధ్యాయం - ప్రాధికార సంస్థ ఆర్థిక ఖాతాలు.

12వ అధ్యాయం - తరువాతి సంవత్సరపు వార్షిక ప్రణాళిక

13వ అధ్యాయం - ప్రాధికార సంస్థ వ్యవహరిస్తున్న ఏదేని ఇతన ముఖ్యమయిన విషయం

**జతపర్చినవి**

1) ప్రాధికార సంస్థ సభ్యుల వివరాలు

2) వ్యవస్థాపన పటం

3) నియామకాలతో సహా సిబ్బంది సంఖ్య

- ప్రచురణలు
- ఏర్పాటుచేసిన లేదా హాజరయిన శిక్షణా కోర్సులు / సెమినార్లు. వర్కుషాపులు
- ఖాతాల వివరణ

# ఫారం – II

## (4వ నియమం)

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

## 20_____ మార్చి 31, నాటికి ముగిసిన సంవత్సరానికి

## రాబడులు, చెల్లింపులు

| గత సంవత్సరం (1) | రాబడులు (2) | గత సంవత్సరం (3) | చెల్లింపులు (4) |
|---|---|---|---|
| ప్రారంభ నిల్వ<br>1. అందిన గ్రాంట్లు<br>(ఎ) ప్రభుత్వం నుండి ___________<br>(బి) ఇతర ఏజన్సీల నుండి _________ | | 1) మూలధన వ్యయం<br>(1) పనులు ___________<br>(2) స్థిరాస్తులు ________________<br>(3) ఇతర ఆస్తులు ________________ | |
| 2. ఫీజులు<br>(బి) వాహనాలు<br>(సి) నివేశన సామాగ్రి, స్థాపిత వసతులు<br>(డి) శాస్త్రీయ పరికరాలు, మరియు<br>(ఇ) పనిముట్లు, యంత్ర పరికరాలు | | (ఎ) లేబరేటరీ పరికరాలు | |
| 3. జరిమానాలు, జప్తులు<br>4. పెట్టుబడుల వడ్డీ<br>5. వివిధ రాబడులు | | 2) రెవెన్యూ వ్యయం ______________<br>(ఎ) పరిపాలక ________________<br>(1) అధికారుల వేతనం | |

| | |
|---|---|
| 6. వివిధ అడ్వాన్సులు | (2) సిబ్బంది వేతనం, భత్యాలు, గౌరవ భత్యాలు<br>(3) సెలవు జీతం,ఫింఛను,విరాళం ఆగంతక ఖర్చు __________ |
| 7. డిపాజిట్లు | రికవరీల తగ్గింపు __________________ |
| మొత్తం | |
| | (బి) (1) మండలి లేబరేటరీ<br>(2) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు చెల్లించాల్సిన ఛార్జీలు<br>(సి) వాహనాల నిర్వహణ..................<br>(డి) నిర్వహణ, మరమ్మతులు<br>(1) ఏవేని వున్నట్లయితే అద్దెలతోసహా భవనం, భూమి, డ్రయినేజి<br>(2) పనులు ...................<br>(3) నివేశన సామాగ్రి, స్థాపిత వస్తువులు<br>(4) శాస్త్రీయ పరికరాలు, కార్యాలయ ఉపకరణాలు, మరమ్మతులు<br>(5) పనిముట్లు, యంత్రాలు ..............<br>(6) తాత్కాలిక పనులు (నిర్వహణ, మరమ్మతులతో సహా)<br>(ఇ) కన్సెల్టెంట్‌లు, స్పెషలిస్టులకు ఫీజులు<br>(ఎఫ్) న్యాయపరమయిన ఛార్జీలు<br>(జి) వివిధ ఖర్చులు / చెల్లింపులు |

| | |
|---|---|
| | (హెచ్) ఆడిట్ కోసం ఛార్జీలు<br><br>3) కొనుగోళ్లు .................<br><br>4) వివిధ ఖర్చులు / చెల్లింపులు<br><br>5) అడ్వాన్సులు<br><br>6) డిపాజిట్లు .................. |
| | ముగింపు నిల్వ |
| | మొత్తం |

అకౌంట్ల అధికారి కార్యదర్శి ఛైర్‌పర్సన్ /ఛైర్మన్

# ఫారం – III

## (4వ నియమం)

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

## 20_____మార్చి 31, నాటికి ముగిసిన సంవత్సరానికి

## ఆధాయం, వ్యయం

| గత సంవత్సరం | వ్యయం వివరాలు | ఉప పద్దు మొత్తం | పెద్ద పద్దు మొత్తం | గత సంవత్సరం | ఆదాయం వివరాలు | ఉప పద్దు మొత్తం | పెద్ద పద్దు మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| ఈ క్రింది వాటికి<br>రెవెన్యూ వ్యయం<br>(ఎ)పరిపాలక వ్యయం<br><br>1. అధికారుల వేతనం<br>2. సిబ్బంది వేతనం<br>3. భత్యాలు, గౌరవ భత్యం<br>4. సెలవు జీతం, ఫించను విరాళాలు<br>5. సిబ్బంది భీమా నిధికి ప్రాధికార సంస్థ యొక్క విరాళాలు<br>6. ఆగంతక వ్యయం, తగ్గింపు/రికవరీలు | | | | ఈ క్రింద వాటి ద్వారా<br>1) అందిన గ్రాంట్లు<br>(ఎ) ప్రభుత్వం నుండి<br>(బి) ఇతర ఏజన్సీల నుండి<br><br>తగ్గింపు :<br>మొత్తాన్ని మూలధనవ్యయానికి వినియోగించడమయింది. | | | |

| | |
|---|---|
| | నికర గ్రాంటు రెవెన్యూ వ్యయం కోసం లభ్యతగా వుంది. |
| (బి)లేబరేటరీ నిర్వహణ ఖర్చులు | 2) ఫీజులు |
| | 3) సర్వీసు అద్దె ఛార్జీలు |
| | 4) జరిమానాలు జప్తులు |
| | 5) పెట్టుబడులపై వడ్డీ |
| | 6) వివిధ రాబడులు |
| సి) వాహనాల రన్నింగు, నిర్వహణ | 7) ఆదాయానికి మించిన వ్యయం |
| డి) నిర్వహణ, మరమ్మతులు | |
| 1. భవనాలు, భూమి, డ్రయినేజి | |
| 2. పనులు | |
| 3. నివేశన సామాగ్రి, స్థాపిత వస్తువులు | |
| 4. శాస్త్రీయ పరికరాలు, కార్యాలయ ఉపకరణాలు | |
| 5. పనిముట్లు, యంత్రాలు | మొత్తం |
| ఇ) తాత్కాలిక పనులు (నిర్వహణ, మరమ్మతులతో సహా) | |
| ఎఫ్) కన్సెల్టెంట్‌లు, స్పెషలిస్టులకు ఫీజులు | |
| జి) న్యాయపరమయిన ఛార్జీలు | |
| హెచ్) తరుగుదల | |
| 1. భవనాలు | |
| 2. లేబరేటరీ సామాగ్రి | |
| 3. వాహనాలు | |

| | |
|---|---|
| 4. నివేశన సామాగ్రి, స్థాపిత వస్తువులు | |
| 5. శాస్త్రీయ పరికరాలు, కార్యాలయ ఉపకరణాలు, మరమ్మతులు | |
| 6. పనిముట్లు, యంత్ర పరికరాలు | |
| ఐ) వివిధ | |
| 1. నష్టాలను తీసివేయడం (జతపర్చిన వివరణలో వివరాల ప్రకారం) | |
| 2. ఇతర వివిధ రకాల వ్యయం | |
| జె) ఆడిట్ కోసం ఫీజులు | |
| కె) వ్యయానికి మించిన ఆదాయం | |
| మొత్తం | |

అకౌంట్ల అధికారి     కార్యదర్శి     ఛైర్‌పర్సన్ /ఛైర్మన్

# ఫారం – IV

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

## ఖాతాల వార్షిక వివరణ

## 20_____ మార్చి, నాటికి జమాఖర్చు పట్టిక

| గత సంవత్సరం | వ్యయం వివరాలు | ఉప పద్దు మొత్తం | పెద్ద పద్దు మొత్తం | గత సంవత్సరం | ఆదాయం వివరాలు | ఉప పద్దు మొత్తం | పెద్ద పద్దు మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |

(ఎ)మూలధన నిధి

1) మూలధన వ్యయం కోసం ప్రభుత్వం నుండి అందిన గ్రాంట్లు

(ఎ) 20____ మార్చి 31 వరకు వినియోగించిన మొత్తం

(బి) 20____ మార్చి 31 వరకు వినియోగించని నిల్వ మొత్తం

2) మూలధన వ్యయం కోసం ఇతర ఏజన్సీల నుండి గ్రాంటు

ఎ) 20____ మార్చి 31 వరకు వినియోగించని మొత్తం

1) పనులు ____
(ఫారం – 8 ప్రకారం)

2) స్థిర ఆస్తులు (ఫారం – 9 ప్రకారం)

(ఎ) ప్రభుత్వం సమకూర్చిన భూమి విలువ (ధర)

(బి) భవనాలు ....

చివరి జమాఖర్చు పట్టిక ప్రకారం నిల్వ
ఈ సంవత్సరంలో అదనపు చేర్పులు ______

మొత్తం ___________

తగ్గింపు :

బి) 20____ మార్చి 31 వరకు

వినియోగించిన నిల్వ

బి) మూలధన రాబడులు

సి) 1) వెలుపలి సంస్థల నుండి పనుల కోసం

ఎ) అందిన డిపాజిట్లు ____________

బి) ఇతర డిపాజిట్లు ____________

డి) బాకీ మొత్తాలు ____________

1) కొనుగోళ్లు

2) ఇతరములు

ఇ) వ్యయానికి మించి వున్న ఆదాయం______

1) 20____ మార్చి 31 వరకు _______

2) ఈ సంవత్సరం కోసం కలిపినవి

3) తగ్గింపు - ఆదాయానికి మించి

వున్న వ్యయం

సంవత్సరంలో తరుగుదల (          )

మొత్తం ____________

3) ఇతర ఆస్తులు (ఫారం-9 ప్రకారంగా)

(ఎ) చివరి జమాఖర్చుల పట్టిక ప్రకారం
లేబరేటరీ సామాగ్రి

ఈ సంవత్సరంలో అదనపు చేర్పులు ______

మొత్తం ____________

తగ్గింపు :

ఈ సంవత్సరంలో తరుగుదల __________

మొత్తం ____________

(బి) చివరి జమాఖర్చు పట్టిక ప్రకారం
వాహనాలు

ఈ సంవత్సరంలో అదనపు చేర్పులు ______

మొత్తం ____________

తగ్గింపు :

ఈ సంవత్సరంలో తరుగుదల __________

మొత్తం ____________

(సి) నివేశన సామాగ్రి, స్థాపిత వసతులు,

చివరి జమాఖర్చు పట్టి ప్రకారం

మొత్తం :

మొత్తం :

ఈ సంవత్సరంలో అదనపు చేర్పులు ______

మొత్తం ____________

ఈ సంవత్సరంలో తరుగుదల___________

మొత్తం ____________

(డి) శాస్త్రీయ పరికరాలు, కార్యాలయ

ఉపకరణాలు ______

చివరి జమాఖర్చు పట్టి ప్రకారం

ఈ సంవత్సరంలో అదనపు చేర్పులు ______

(ఇ) పనిముట్లు, ప్లాంట్లు ___________

చివరి జమాఖర్చు పట్టి ప్రకారం

ఈ సంవత్సరంలో అదనపు చేర్పులు ______

తగ్గింపు :

ఈ సంవత్సరంలో తరుగుదల __________

మొత్తం ____________

4) వివిధ రుణగ్రస్తులు : ____________

(ఎ) ఖర్చుచేసిన వ్యయం కోసం వెలుపలి సంస్థల నుండి రావాల్సిన బకాయి మొత్తాలు ____________ వ్యయం అందిన తక్కువ మొత్తం __________

(బి) ఇతర వివిధ రుణగ్రస్తులు

| | |
|---|---|
| | 5) అడ్వాన్సులు : ____________<br><br>(ఎ) వివిధ అడ్వాన్సులు<br><br>(బి) వసూలు చేయదగ్గ ఇతర మొత్తం<br><br>నగదు ____________<br><br>(సి) నోటీసు / స్వల్పకాలిక డిపాజిట్లు<br><br>(డి) చేతి నగదు ____________<br><br>(ఇ) సంచారణ నగదు ____________ |
| మొత్తం ____________ | మొత్తం ____________ |

అకౌంట్ల అధికారి　　　　కార్యదర్శి　　　　ఛైర్‌పర్సన్ /ఛైర్మన్

# ఫారం – V

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

## ఖాతాల వార్షిక వివరణ

## 20_____ మార్చి 31, నాటికి వివిధ పనులపై వ్యయం

| వరుస సంఖ్య | పనిపేరు | 20____ మార్చి 31 వరకు | | | 20____ సం॥లో మార్చి 31 వరకు | | | 20____ మార్చి 31 వరకు | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ప్రత్యక్ష వ్యయం | వ్యవస్థా వ్యయాలు | మొత్తం వ్యయం | ప్రత్యక్ష వ్యయం | వ్యవస్థా వ్యయాలు | మొత్తం వ్యయం | ప్రత్యక్ష వ్యయం | వ్యవస్థా వ్యయాలు | మొత్తం వ్యయం |
| | | | | | | | | | | |

మొత్తం

అకౌంట్ల అధికారి          కార్యదర్శి          ఛైర్‌పర్సన్ /ఛైర్మన్

# ఫారం – VI

## జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

## ఖాతాల వార్షిక వివరణ

## 20____ మార్చి 31, నాటికి జమా ఖర్చు పట్టిక
## (అంశం - 2 జమా ఖర్చు పట్టిక ఆస్తులు)

## 20_____ మార్చి 31, నాటికి స్థిర ఆస్తులు (అంశం - 3 మిగులు ఆస్తులు)

| వరుస సంఖ్య | ఆస్తుల వివరములు | 20___ మార్చి 31 నాటికి నిల్వ | ఈ సం॥లో అదనపు చేర్పులు | ఈ సం॥లో అధీనమ-యినవి | ఈ సం॥లో విక్రయాల ద్వారా తీసివేసినవి | 20___ మార్చి చివరి నాటికి నిల్వ | 20___ మార్చి చివరి నాటికి సంచారణ తరుగుదల |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

మొత్తం

అకౌంట్ల అధికారి కార్యదర్శి ఛైర్‌పర్సన్ /ఛైర్మన్

# భారత రాజపత్రం

## అసాధారణ

### భాగం (2) - 3వ విభాగంలోని (2)వ ఉప విభాగం

### అధికారిక ప్రచురణ

### న్యూఢిల్లీ, బుధవారం అక్టోబరు 1, 2003 / ఆశ్విని 9, 1925

### పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ

### ప్రకటన

### న్యూఢిల్లీ, అక్టోబరు 1, 2003

జి.ఎస్.ఆర్. 779 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 62వ విభాగంలోని (2)వ ఉపవిభాగం (ఎ) ఖండంతో పాటుగా (1)వ ఉప విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఇందుములంగా ఈ క్రింది నియమావళిని చేస్తున్నది, అదేమిటంటే.

**1) సంగ్రహ నామం, ప్రారంభం**

(1) ఈ నియమావళిని 2003, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఛైర్‌పర్సన్ / ఛైర్మన్, ఇతర సభ్యుల జీతం, భత్యాలు, ఉద్యోగ నిబంధనలు) నియమావళి అని పిలువవచ్చును.

(2) ఇది 2003, అక్టోబరు 1వ తేదీ నుండి అమలులోకి వస్తుంది.

## 2) నిర్వచనాలు

సందర్భం ఇతర విధంగా అవసరమయినపుడు మినహా ఈ నియమావళిలో

ఎ) "చట్టం" అంటే 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)

బి) "ప్రాధికార సంస్థ" అంటే 8వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద ఏర్పాటు చేయబడిన జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ.

సి) "ఛైర్ పర్సన్ / ఛైర్మన్" అంటే ప్రాధికార సంస్థ ఛైర్ పర్సన్ / ఛైర్మన్

డి) "సభ్యుడు" అంటే ప్రాధికార సంస్థ సభ్యుడు

ఇ) "విభాగం" అంటే చట్టంలోని ఒక విభాగం అని అర్థం.

## 3) పదవీకాలం

ప్రాధికార సంస్థ ఛైర్ పర్సన్ / ఛైర్మన్ ఆయన పదవిలో చేరిన తేదీ నుండి మూడు సంవత్సరాల కాలం పదవిలో వుంటారు. అయితే మరో మూడు సంవత్సరాల పాటు పునర్ నియామకానికి అర్హతను కలిగివుంటారు.

అయితే, ఛైర్ పర్సన్ / ఛైర్మన్ ఆయనకు 65 సంవత్సరాల వయస్సు పూర్తయిన తరువాత ఈ రెండింటిలో ఏదీ ముందు అయితే అప్పుడు పదవిని నిర్వహించరాదు.

## 4. ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ వేతనం, భత్యాలు

1) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ నెలకు రూ. 26,000/-ల నిర్ణీత వేతనాన్ని పొందడానికి అర్హత వుంటుంది. విశ్రాంత ఉద్యోగి ఛైర్ పర్సన్ / ఛైర్మన్ గా నియమించిన సందర్భంలో, అట్టి వ్యక్తులకు వర్తించదగు కేంద్ర ప్రభుత్వం ఉత్తరువులకు అనుగుణంగా అతని వేతనాన్ని నిర్ధారించాలి.

2) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో నిర్ణయించే విధంగా అట్టి భత్యాలు, సెలవు, ఫింఛను, భీమానిధి, ఇల్లు, ఇతర భత్యాలను పొందడానికి హక్కును కలిగివుంటారు.

## 5) అనధికారిక సభ్యుల పదవీకాలం, భత్యాలు

(ఎ) ప్రాధికార సంస్థలోని ప్రతి అనధికారిక సభ్యుడు అతని నియామకాన్ని అధికారిక రాజపత్రంలో ప్రచురించిన తేదీ నుండి ఒక పర్యాయంలో మూడు సంవత్సరాల కాల పరిమితిని దాటకుండా పదవి కాలం వర్తింపులో వుంటుంది.

(బి) ప్రాధికార సంస్థ సమావేశానికి హాజరవుతున్న ప్రతి అనధికారిక సభ్యుడు కేంద్ర ప్రభుత్వ కమీషన్ల, కమిటీల అనధికారిక సభ్యులకు అట్టి కమీషన్లు, కమిటీల సమావేశాలకు హాజరవుతున్నందుకు వర్తించే అట్టి సమావేశ భత్యం, ప్రయాణ ఖర్చులు, దినసరి భత్యం, అట్టి ఇతర భత్యాలు పొందడానికి హక్కును కలిగివుంటారు.

## 6) అనధికారిక సభ్యుల ఖాళీలను భర్తీచేయడం

(ఎ) ప్రాధికార సంస్థలోని అనధికారిక సభ్యుడు కేంద్ర ప్రభుత్వానికి తన చేవ్రాలుతో వ్రాత పూర్వకంగా తెలియపరుస్తు, ఏ సమయంలోనైనా తన పదవికి రాజీనామా చేయవచ్చును. ప్రాధికార సంస్థలో ఆ సభ్యుని స్థానం ఖాళీ అవుతుంది.

(బి) ప్రాధికార సంస్థలోని అనధికారిక సభ్యుని ఆకస్మిక ఖాళీని తాజా నామినేషన్ ద్వారా భర్తీ చేయాలి. ఖాళీ భర్తీ చేయడానికి ఎంపిక అయిన వ్యక్తి ఎవరి స్థానంలో ఆయన నామినేటు కాబడినారో ఆ సభ్యుని పదవీ కాలపరిమితిలో మిగిలిన కాలానికి మాత్రమే పదవిలో వుంటారు.

## 7) ప్రాధికార సంస్థ సభ్యుల తొలగింపు

చట్టంలో 11వ విభాగంలో నిర్థిష్ట పర్చిన ఏదేని కారణంపై కేంద్ర ప్రభుత్వంచే ఈ ఉద్దేశం కోసం నియమించబడిన భారత ప్రభుత్వ కార్యదర్శి హోదాకు తక్కువ కానట్టి అధికారిచే తగురీతిగా, సక్రమంగా విచారణ జరుపకుండాను, సభ్యునికి తన వాదనను వినిపించుకోవడానికి అవకాశాన్ని ఇవ్వకుండాను ఏ సభ్యుడ్ని పదవి నుండి తొలగించరాదు.

**ఎఫ్. నెం. జె. 22018/46/2003–సి.ఎస్.సి (బిసి)**
**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

# భారత రాజపత్రం

## (అసాధారణ)

## భాగం (2) - 3వ విభాగంలోని (2)వ ఉప విభాగం

## అధికారిక ప్రచురణ

## న్యూఢిల్లీ, బుధవారం అక్టోబరు 1, 2003 / ఆశ్విని 9, 1925

## పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ

## ప్రకటన

## న్యూఢిల్లీ, అక్టోబరు 1, 2003

ఎస్.ఓ. 1146 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టంలోని (2003లో 18వ చట్టం) 1వ విభాగం (3)వ ఉప విభాగం ద్వారా సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా 2003, అక్టోబరు 1వ తేదీన అవి అమలులోకి వచ్చే తేదిగా, సదరు చట్టంలోని ఈ క్రింది విభాగాలను సమకూరుస్తున్నది, అవేమిటంటే.

1) 1,2 విభాగాలు

2) విభాగం 8 నుంచి 17 (రెండూ కలిసివున్న)

3) 48,54,59,62,63,64,65 విభాగాలు

**ఎఫ్. నెం. జె. 22018/46/2003–సి.ఎస్.సి (బిసి)**
**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

# భారత రాజపత్రం

## (అసాధారణ)

## భాగం (2) - 3వ విభాగంలోని (2) ఉప విభాగం

## అధికారిక ప్రచురణ

## న్యూఢిల్లీ, బుధవారం అక్టోబరు 1, 2003 / ఆశ్విని 9, 1925

## పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ

## ప్రకటన

## న్యూఢిల్లీ, అక్టోబరు 1, 2003

1. ఎస్.ఓ. 1147 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టంలోని (2003లో 18వ చట్టం)లోని 8వ విభాగంలోని (1) (4) ఉప విభాగాల ద్వారా సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఇందుములంగా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అని పిలవబడే ఒక సంస్థకు ఈ క్రింది సభ్యులతో సదరు చట్టంలోని ఉద్దేశాలకోసం 2003, అక్టోబరు 1వ తేదీన, ఆ తేదీ నుండి ఏర్పాటు చేస్తున్నది, వారెవరంటే –

8వ విభాగంలో (4)వ ఉప విభాగం (ఎ) ఖండం క్రింద

సభ్యుడ్ని ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌గా నియమించడమయింది.

(ఎ) శ్రీ విశ్వనాథ్ ఆనంద్, ఛైర్‌పర్సన్ – 8వ విభాగంలోని (4)వ ఉప విభాగం (బి) ఖండం క్రింద పదవీరిత్యా సభ్యులుగా వుండేవారిని నియమించడమయింది.

(బి) కేంద్ర పభుత్వ సంయుక్త కార్యదర్శి, గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ

(సి) అదనపు డైరక్టరు జనరలు (అడవులు) పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం

(డి) పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖలో ఈ విషయానికి సంబంధించిన వ్యవహారాలను చూస్తున్న భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి 8వ విభాగంలోని (4)వ ఉప విభాగం (ఇ) ఖండం క్రింద పదవిరిత్యా సభ్యుల్ని నియమించడమయింది.

(ఇ) వ్యవసాయ మంత్రిత్వశాఖ వ్యవసాయ, పరిశోధన, విద్య విభాగంలో ఈ విషయవ్యవహారాలను చూస్తున్న భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి.

(ఎఫ్) బయోటెక్నాలజీ శాఖలో ఈ విషయవ్యవహారాలను చూస్తున్న భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి.

(జి) సముద్ర అభివృద్ధి శాఖలో ఈ విషయవ్యవహారాలను చూస్తున్న భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి.

(హెచ్) వ్యవసాయ, సహకార శాఖలో ఈ విషయవ్యవహారాలను చూస్తున్న భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి.

(ఐ) భారతీయ ఔషధ, హోమియోపతి వ్యవస్థల శాఖలో ఈ విషయవ్యవహారాలను చూస్తున్న భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి.

(జె) శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖలో ఈ విషయవ్యవహారాలను చూస్తున్న భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి.

(కె) శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన శాఖలో ఈ విషయవ్యవహారాలను చూస్తున్న భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి.

8వ విభాగంలోని (4)వ ఉప విభాగం (డి) ఖండం క్రింద అనధికారిక సభ్యులను నియమించడమయింది.

(ఎల్) ఖాళీ;

(ఎమ్) ఖాళీ;

(ఎన్) ఖాళీ;

(ఓ) ఖాళీ;

(పి) ఖాళీ;

2. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ సభ్యుల పదవీ కాలం 2003, అక్టోబరు 1వ తేదీ నుండి 3 సంవత్సరాల కాలపరిమితి వర్తింపులో ఉంటుంది. అయితే, శ్రీ విశ్వనాథ్ ఆనంద్ ఛైర్మన్‌గా ఆయన పదవీ కాలం 2004, జూలై 14వ తేదీ వరకు లేదా రెగ్యులరు ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌గా నియమించేంత వరకు ఈ రెండింటిలో ఏదీ ముందు అయితే అది వర్తింపులో వుంటుంది.

**ఎఫ్.నెం. జె-22018/46/2003-సిఎస్‌సి (బిసి)**
**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

# భారత రాజపత్రం

## (అసాధారణ)

## భాగం (2) - 3వ విభాగంలోని (2) ఉప విభాగం

## అధికారిక ప్రచురణ

## న్యూఢిల్లీ, గురువారం ఏప్రిల్ 15, 2004 / చైత్ర 26, 1926

## పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ

## ప్రకటన

## న్యూఢిల్లీ, ఏప్రిల్ 15, 2004

ఎస్.ఓ. 497 (ఇ) – 2003, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఛైర్‌పర్సన్ / ఛైర్మన్, ఇతర సభ్యుల జీతం, భత్యాలు, ఉద్యోగ నిబంధనలు) నియమావళిలోని 5వ నియమంలోని (1)వ ఉప నియమంతో పాటుగా 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 8వ విభాగం (1) (4) ఉప విభాగాల ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని ఈ ప్రకటన అధికారిక రాజపత్రంలో ప్రచురించిన తేదీ నుండి, ఆ తేదీన జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు, క్రింది అనధికారిక సభ్యులను కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా నియమిస్తున్నది. ఆ ఉద్దేశం కోసం 2003, అక్టోబరు 1వ తేదీ గల నెం. ఎస్.ఓ. 147 (ఇ) ప్రకటనను సవరిస్తున్నది, అదేమిటంటే –

సదరు ప్రకటనలో, వరుస సంఖ్య 12 నుండి 16 వరకు గల వరుస సంఖ్యల కోసం, అందుకు సంబంధించిన నమోదుల స్థానంలో ఈ క్రింది వరుస సంఖ్యలు, నమోదులను బదులుగా చేర్చాలి, అవేమిటంటే –

**12. ప్రొఫెసరు రాఘవేందర్ గడేకర్**
సెంటర్ ఫర్ ఎకలాజికల్ సైన్సు, బి.ఎస్‌సి.,
బెంగుళూరు (కర్నాటక) - 12 (2006, సెప్టెంబరు 30వ తేదీ వరకు నియమించడమయింది)

**13. ప్రొఫెసరు అనిల్ గుప్తా**
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంటు (ఐఐఎం)
వస్త్రపూర్, అహ్మదాబాద్ (గుజరాత్) (2006, సెప్టెంబరు 30వ తేదీ వరకు నియమించడమయింది)

**14. డాక్టర్ పి. పుష్పాంగదన్,** డైరెక్టరు
నేషనల్ బొటానికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, అన్నామలై
లక్నో (ఉ.ప్ర.) (2006, సెప్టెంబరు 30వ తేదీ వరకు నియమించడమయింది)

**15. ప్రొఫెసరు ఎల్. కన్నన్,** డైరెక్టరు,
రీసెర్చ్, అన్నామలై యూనివర్సిటీ,
తమిళనాడు (2006, సెప్టెంబరు 30వ తేదీ వరకు నియమించడమయింది)

**16. డాక్టర్ ఎ.కె. ఘోష్,** మాజీ డైరెక్టరు
జువాజికల్ సర్వే ఆఫ్ ఇండియా,
29, జోధ్‌పూర్ పార్కు
కోల్‌కత్తా – 700 068. (2006, సెప్టెంబరు 30వ తేదీ వరకు నియమించడమయింది)

అంతేగాక, సదరు ప్రకటనలో వరుస సంఖ్య (2) మరియు (4) నుంచి (11)లలో "సంయుక్త కార్యదర్శి" అనే పదాలకు బదులుగా "సంయుక్త కార్యదర్శి లేదా తత్సమాన హోదా గల అధికారి" అనే పదాలను వరుసగా చేర్చాలి.

**ఎఫ్.నెం. జె–22018/46/2003–సిఎస్‌సి (బిసి)**
**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

పాదసూచిక : ప్రధాన ప్రకటనను 2003 అక్టోబరు 1వ తేదీగల ఎస్.ఓ. 1147 (ఇ) ద్వారా భారత రాజపత్రం, అసాధారణ, భాగం–2, 3వ విభాగం, (2)వ ఉప విభాగంలో ప్రచురించడం జరిగింది.

# భారత రాజపత్రం

## (అసాధారణ)

### భాగం (2) - 3వ విభాగంలోని (2) ఉప విభాగం

### అధికారిక ప్రచురణ

### న్యూఢిల్లీ, గురువారం జూలై 1, 2004 / ఆషాఢ 10, 1926

### పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ

### ప్రకటన

### న్యూఢిల్లీ, జూలై 1, 2004

ఎస్.ఓ. 753 (ఇ), జీవవైవిధ్య చట్టం 2002, (2003లో 18వ చట్టం)లోని 1వ విభాగం (3) ఉప విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని 2004, జూలై 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ఈ క్రింది విభాగాలను 2004, జూలై 1వ తేదీన అవి అమలులోకి వచ్చే విధంగా సమకూరుస్తున్నది, అవేమిటంటే –

1. 3 నుంచి 7 విభాగాలు (రెండూ కలిసివున్న)

2. 18 నుంచి 47 విభాగాలు (రెండూ కలిసివున్న)

3. 49 నుంచి 53 విభాగాలు (రెండూ కలిసివున్న)

4. 55 నుంచి 58 విభాగాలు (రెండూ కలిసివున్న)

5. 60, 61 విభాగాలు

అంతేగాక, సదరు ప్రకటనలో వరుస సంఖ్య (2), (4) నుంచి (11)లలో "సంయుక్త కార్యదర్శి" అనే పదాలకు బదులుగా "సంయుక్త కార్యదర్శి లేదా తత్సమాన హోదా గల కార్యదర్శి" అనే పదాలను వరుసగా చేర్చాలి.

**ఎఫ్.నెం. జె. 22018/46/2003-సిఎస్‌సి (బిసి)**
**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

# పర్యావరణ అడవుల మంత్రిత్వశాఖ

## ప్రకటన

## న్యూఢిల్లీ, నవంబరు 8, 2006

ఎస్.ఓ. 1911 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 5వ విభాగం, (3)వ ఉప విభాగం, (ఎ) ఖండం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించకొని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ఈ క్రింది మార్గదర్శకాలను చేస్తున్నది, అవేమిటంటే–

1. (ఎ) ఈ మార్గదర్శకాలను ప్రభుత్వ ప్రతిపాదిత సంస్థలు, ఇతర దేశాలలోని అట్టి సంస్థలతో సహా సంస్థల మధ్య జీవవనరులు లేదా వాటికి సంబంధించి సమాచారం బదిలీ లేదా మార్పిడి అంశాలు ఇమిడి వున్న అంతర్జాతీయ సహయోగ పరిశోధన ప్రాజెక్టుల కోసం మార్గదర్శకాలు అని పిలువవచ్చును.

(బి) అవి వాటిని అధికారిక రాజపత్రంలో ప్రచురించిన తేదీ నుండి అమలులోకి వస్తాయి.

(సి) సహయోగ పరిశోధన ప్రాజెక్టులకు 2002, జీవవైవిధ్య చట్టం (ఇక నుంచి చట్టంగా నిర్దేశించచడమవుతుంది)లోని 8వ విభాగం క్రింద ఏర్పాటు చేయబడిన జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆమోదం పొందడం నుండి మినహాయింపునివ్వడం, అంతర్జాతీయ సహయోగ పరిశోధన ప్రాజెక్టుల క్రింద, ద్వైపాక్షిక, బహుపాక్షిక ఒప్పందాలు, అవగాహన పత్రం, వర్కుప్లాను మొదలగు వాటి క్రింద ప్రతిపాదించిన అట్టి ప్రాజెక్టులలో జీవవనరుల బదిలీ, మార్పిడి కోసం గల ఆవశ్యకతను న్యాయవిరుద్ధమని తోసిపుచ్చడం కుదరదనే వాస్తవాలను దృష్టిలో వుంచుకొని అట్టి పరిశోధన ప్రాజెక్టుల కోసం, చట్టంలోని అట్టి నిబంధనల పాటింపు కోసం పర్యావరణ అడవుల మంత్రిత్వశాఖ ఇందుమూలంగా ఈ మార్గదర్శకాలను ప్రకటిస్తున్నది.

(డి) (1) సహయోగ పరిశోధన ప్రాజెక్టు ప్రతిపాదనలో ఈ క్రింది విషయాలను స్పష్టంగా తెలియపర్చాలి.

(ఎ) సహయోగం చేస్తున్న సంస్థలో అన్ని పాటింపుల కోసం బాధ్యత వహించే ముఖ్య పరిశోధకుడు (లు). ఏదేని ఉల్లంఘున సందర్భంలో ఈ వ్యక్తి బాధ్యత వహించాల్సి వుంటుంది. ముఖ్య పరిశోధకుడు గుర్తింపులో మార్పులను సంబంధిత శాఖకు / కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖకు తెలియపర్చాలి.

(బి) భారతదేశంలో తటస్థించిన జీవవనరులు, వాటికి సంబంధించిన సహపరిజ్ఞానం, ప్రాజెక్టు క్రింద మార్పిడి లేదా బదిలీ చేయాలని ఉద్దేశించిన వాటికి సంబంధించి జీవావరణ పేరు, పరిమాణం, ఉద్దేశం, మూలం, సేకరణ, ప్రదేశం, అట్టి ఇతర కార్యకలాపాలు వంటి వివరాలు.

(సి) జీవవనరు, సహపరిజ్ఞానాలకు విలువ చేర్పు అంశాలు ఏవైన వున్నట్లయితే.

(డి) పై (బి) లో నిర్దేశించిన జీవవనరు భారతదేశంలో అమలులో వున్న ఏదేని చట్టం లేదా ఏదేని అంతర్జాతీయ ఒప్పందం క్రింద ప్రత్యేక స్థితిని కలిగివున్న సందర్భంలో సమర్థ అధికారి నుండి అవసరమయిన ఆమోదాలతో సహా దానికి సంబంధించిన వివరాలను సమకూర్చవచ్చును.

(2) సహయోగులు ప్రస్తుతం వున్న జాతీయ చట్టాలు, నియంత్రణ యంత్రాంగాలు, అంతర్జాతీయ ఒప్పందాలు లేదా ఒడంబడికలలోని నిబంధనలకు కట్టుబడి వుండాలి.

(3) అట్టి ప్రాజెక్టుల క్రింద మార్పిడి లేదా బదిలీ చేయాలని ఉద్దేశించిన జీవవనరు(లు) సహపరిజ్ఞానాలను పై (1)వ ఉప పేరాలోని (బి) ఖండంలో నిర్ధిష్టపర్చిన పరిశోధన ఉద్దేశం కోసం మాత్రమే ఉపయోగించడమవుతుంది.

(4) బదిలీ లేదా మార్పిడి చేయాలని ఉద్దేశించిన జీవవనరు(లు) పరిమాణాన్ని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థచే అభివృద్ధి పర్చిన వినియోగం, పదార్థం బదిలీ మార్గదర్శకాల ప్రకారం, ప్రతిపాదనలో నిర్ధిష్టపర్చిన విధంగా ప్రయోగాత్మక ఉద్దేశం కోసం అవసరమయిన పరిమాణానికి పరిమితం చేయడమవుతుంది.

(5) ఈ ప్రాజెక్టు ద్వారా పరిశోధన ఫలితాలు దరిమిలా ఏవేని మేథోసంపత్తి హక్కులకు దారి తీయవచ్చునని నిరూపణ అయిన సందర్భంలో, మేథోసంపత్తి హక్కు(లు) కోసం దరఖాస్తును దాఖలు చేయడానికి ముందు చట్టంలోని 6వ విభాగం నిబంధనలకనుగుణంగా ప్రయోజన పంపకం వుండేలా చూడటానికి సహయోగ భాగస్వాములు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (చట్టంలోని 8వ విభాగం క్రింద ఏర్పాటుచేసిన)తో ఒక తాజా ఒప్పందాన్ని కుదుర్చుకోవడమవుతుంది.

(6) ప్రాజెక్ట్ క్రింద బదిలీ లేదా మార్పిడి చేసినట్టి భారతదేశంలో తటస్థించిన జీవవనరు ఆధార నమూనాను చట్టంలోని 39వ విభాగానికి అనుగుణంగా నిర్దేశించిన నిక్షిప్త స్థానానికి పంపడమవుతుంది.

(7) స్పష్టమయిన ప్రాచీన వర్గీకరణ శాస్త్ర అధ్యయనాలలో నిమగ్నమయివున్నట్టి భారతదేశంలోని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు ప్రామాణిక శాస్త్రవేత్తలు / ప్రొఫెసర్లకు అవసరమయిన విధంగా వర్గీకరణ శాస్త్ర అధ్యయనాల కోసం రుణం లేదా ఇతర నిబంధనలపై భారతదేశానికి చెందిన వాడుకలో లేని లేదా భద్రపర్చిన నమూనా(లు) మరియు / లేదా మూలికాగణాల వనరుల మార్పిడి; బదిలీతో ఇమిడివున్న సహయోగ పరిశోధన ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వ సంబంధిత శాఖలు / మంత్రిత్వ శాఖల ఆమోదంతో చేపట్టడమవుతుంది.

8) సహయోగులు సహయోగ ప్రాజెక్టు పరిశోధన ఫలితాలను దీని కోసం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థతో ఒప్పందం కుదుర్చుకోకుండా ఏదేని విధానంలో తృతీయపక్షానికి తెలియ చేయడం లేదా బదిలీ చేయడం చేయకూడదు.

9) అట్టి ప్రాజెక్టుల పరిశోధన ఫలితాల ఆధారంగా పరిశోధన పత్రం(లు), పుస్తకం(లు), నమోదు పూర్వక ప్రవేశ చర్య(లు) ఉత్పత్తి(లు) ఆంశాల ప్రచురణను భారతీయ సహయోగి ముందస్తు ఆమోదం లేకుండా చేయకూడదు.

10) ప్రాజెక్టు అమలులో భాగంగా, భారతదేశం నుండి మార్పిడి లేదా బదీలీ చేసుకొన్న సహ పరిజ్ఞానాన్ని అట్టి పరిజ్ఞానానికి పత్రాలు సమకూర్చడానికి వీలుగా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు నివేదించడమవుతుంది.

11) సహయోగ ప్రాజెక్టు క్రింద భారతదేశం నుండి మార్పిడి చేసుకొన్న మరియు / లేదా బదిలీ చేసుకొన్న జీవవనరుతో సహపరిజ్ఞానానికి సంబంధించిన ఏదేని ప్రచురణ(లు)లో ఈ పరిజ్ఞానాన్ని అందించిన పరిజ్ఞాన హక్కుదారులకు గుర్తింపునివ్వడమవుతుంది.

12) ప్రాజెక్టు ద్వారా కనుగొనిన లేదా అభివృద్ధి పర్చిన ఏదేని కొత్త శాస్త్ర వర్గీకరణ; జాతి(లు), జన్యుసంబంధ సమూహం(లు), సాగు(లు), ధోరణి(లు) లేదా శ్రేణి(లు)లను జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు నివేదించడమవుతుంది. ఒక ఆధారనమూనాను చట్టానికి అనుగుణంగా నిర్దేశించిన నిక్షిప్త స్థానంలో డిపాజిట్ చేయడమవుతుంది.

13) సహయోగ పరిశోధన ప్రాజెక్టుకు రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం సంబంధిత మంత్రిత్వ శాఖ / శాఖ ఆమోదించాల్సివుంది.

14) అన్ని సంబంధిత వివరాలతో పాటుగా ఆమోదం ప్రతిని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు పంపడమవుతుంది.

15) జీవవైవిధ్య చట్టం 2002 జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, సంబంధిత ఆంశాల గురించి మరింత సమాచారం కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎస్‌బిఎఇండియా.ఓఆర్‌జి ను చూడండి.

**ఎఫ్. నెం. జె. 22018/46/2003 సి.ఎస్.సి (బిసి)**
**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

## నెం. 26-15/2007 - సిఎస్‌సి

## భారత ప్రభుత్వం

## పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ

**పర్యావరణ్ భవన్**
**సిజిఓ కాంప్లెక్స్, లోథిరోడ్,**
**న్యూఢిల్లీ - 110003**
**తేదీ : ఆగష్టు 28, 2008**

# ఉత్తరువు

**విషయం :** జీవవైవిధ్య చట్టం 2002 క్రింద నిక్షిప్త స్థానాలను నిర్దేశించడం.

2006, నవంబరు 8వ తేదీ గల ఎస్.ఓ. 1911 (ఇ) ప్రకటనలో 6, 12, విభాగాలతో పాటుగా జీవవైవిధ్య చట్టం 2002లోని 39వ విభాగం (1)వ ఉప విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని పర్యావరణ అడవుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం ఇందుమూలంగా జీవవనరుల వివిధ రకాలకు చట్టం క్రింద నిక్షిప్త స్థానాలుగా వ్యవహారించేందుకు ఈ క్రింది సంస్థలను నిర్దేశిస్తున్నది.

| వరుస సంఖ్య | సంస్థ పేరు | జీవ వనరు రకం |
|---|---|---|
| 1. | బోటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, కోలకత్తా | వృక్ష జాతులు (సంవృత బీజవృంతములు) వివృత బీజవృంతములు |

| | | |
|---|---|---|
| 2. | నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రీసోర్సెస్, న్యూఢిల్లీ. (జాతీయ జన్యు సంబంధిత జన్యువనరుల సంస్థ, న్యూఢిల్లీ) | టెరిడోఫైట్స్, పాచి జాతి మొక్కలు పూతలేని మొలకలు, పెద్ద శిలీంద్రాలు, శైవలాలు వృక్ష జన్యు సంబంధ వనరులు |
| 3. | నేషనల్ బోటానికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, లక్నో | వృక్ష జాతులు (సంవృత బీజవృంతములు వివృత బీజవృంతములు, ఫెరిడోఫైట్స్, పాబిజాతిమొక్కలు, పూతలేని మొలకలు, పెద్ద శిలీంద్రాలు, శైవలాలు |
| 4. | భారతీయ అటవీశాస్త్ర పరిశోధన, విద్యా మండలి, డెహ్రాడూన్ (అటవీ పరిశోధన సంస్థ, డెహ్రాడూన్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ జెనెటిక్స్ ట్రీ బ్రీడింగ్, కొయంబత్తూరు, ట్రాఫికల్ ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, జబల్పూర్, మ.ప్ర) | వృక్ష జాతులు, బీజవృంతములు (సంవృత బీజవృంతములు, ఆవృత బీజవృంతములు టెరిడోఫైట్స్, పాచి జాతి మొక్కలు, పూత లేని మొక్కలు, పెద్ద శిలింద్రాలు, శైవలాలు) |
| 5. | జూలాజికల్ సర్వే అఫ్ ఇండియా, కోలకత్తా | జంతుజాతి సంబంధ జీవవనరులు |
| 6. | నేషనల్ బ్యూరో ఆఫ్ యానిమల్ జెనెటిక్ రీసోర్సెస్, కర్నాల్, హర్యాన రాష్ట్రం | పెంపుడు జంతువుల జన్యుసంబంధ వనరులు |
| 7. | నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనిటిక్ రీసోర్సెస్ లక్నో, ఉత్తర్ప్రదేశ్ | మత్స్య జన్యుసంబంధ వనరులు |
| 8. | నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ గోవా | సముద్ర జన్యుసంబంధవనరులు |
| 9. | భారత వన్య ప్రాణుల సంస్థ, డెహ్రాడూన్ | రక్షిత ప్రాంతాలలో జంతుసంబంధ వనరులు |

| | | |
|---|---|---|
| 10. | జాతీయ వ్యవ సాయ పరంగా ముఖ్యమైన సూక్ష్మజీవుల సంస్థ, మౌనాత్ భంజన్, ఉత్తర్‌ప్రదేశ్ | వ్యవసాయపరంగా ముఖ్యమయిన సూక్ష్మజీవులు |
| 11. | ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైక్రోబియల్ టెక్నాలజీ, చండీఘర్ | సూక్ష్మజీవులు |
| 12. | నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, పూణె | వైరస్‌లు |
| 13. | భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, న్యూఢిల్లీ | సూక్ష్మజీవులు / శిలీంద్రాలు |

2. చట్టంలోని 39వ విభాగం (2)వ ఉప విభాగాన్ని నను సరించి, నిర్దేశించిన నిక్షిప్త స్థానాలు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బిఏ)చే కోరిన విధంగా డిఎన్ఏ ఫింగర్ ప్రింట్స్ వంటి పదార్థానికి సంబంధించిన సంబంధిత సమాచారంతో సహా చట్టంలోని 19వ విభాగం నిబంధనలకనుగుణంగా వినియోగించిన జీవావరణ పదార్థం ఆధార నమునాలుగా ప్రాతినిధ్య నమునాలను సురక్షిత సంరక్షణలో వుంచాలి.

3. వరుస సంఖ్య 1,3,4,5,10,11,12,13 లలోని నిర్దేశిత నిక్షిప్త స్థానాలు ఒక కొత్త శాస్త్ర వర్గీకరణను కనుగొనిన ఎవరేని వ్యక్తిచే నిక్షప్తం చేయబడిన తరహా నమూనాను కూడా చట్టంలోని 39వ విభాగం, (3)వ ఉప విభాగాననుసరించి సురక్షిత సంరక్షణలో వుంచాలి.

4. ఈ ఉత్తరువును సమర్థ అధికారి ఆమోదంతో జారీచేయడమయింది.

**(ఎఫ్ నెం. 28-14/2008 సి.ఎస్.3 (ఎన్‌బిఏ)**

**ఏ.కె.గోయల్, సంయుక్త కార్యదర్శి**

**ఈ క్రింది వారికి**

1) డైరెక్టర్, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, సిజిఓ కాంప్లెక్స్, థర్డ్ ఎంఎస్ఓ బిల్డింగ్, బ్లాక్-ఎఫ్, డిఎల్-బ్లాక్, సెక్టార్-1, సాల్ట్‌లేక్ సిటీ, కోలకత్తా - 700 064.

2) డైరెక్టర్, జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, (జెడ్ఎస్ఐ) ప్రాణి విజ్ఞాన భవన్, ఎం-బ్లాక్, న్యూ ఆలిపోర్, కోల్‌కత్తా - 700 053.

3) డైరెక్టర్, నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్ (జాతీయ జన్యుసంబంధిత జన్యువనరుల సంస్థ) పూస క్యాంపస్, న్యూఢిల్లీ - 110012.

4) డైరెక్టర్, నేషనల్ బొటానికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, రాణాప్రతాప్ మార్గ్, పి.పి.నెం. 436, లక్నో - 226001, ఉత్తర్ ప్రదేశ్.

5) డైరెక్టర్ జనరలు, భారతీయ అటవీశాస్త్ర పరిశోధన, విద్యా మండలి, పి.ఓ. న్యూ ఫారెస్ట్, డెహ్రాడూన్ - 248 006, ఉత్తరాఖండ్

6) డైరెక్టర్ నేషనల్ బ్యూరో ఆఫ్ యానిమల్ జెనెటిక్ రిసోర్సెస్ (జాతీయ జన్యుసంబంధిత పశువనరుల సంస్థ) మకరాంపూర్ క్యాంపస్, జి.టి.రోడ్ బైపాస్, బసంతవిహార్ సమిపంలో, పి.ఓ.బాక్స్ 129, కర్నాల్ (హర్యానా) - 132001.

7) డైరెక్టర్ నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనెటిక్ రిసోర్సెస్ (జాతీయ మత్స్య జన్యుసంబంధ వనరుల సంస్థ) కెనాల్‌రింగ్ రోడ్, పి.ఓ. దిలుకుష, తెలిబాగ్, లక్నో-226002, ఉత్తర్ ప్రదేశ్.

8) డైరెక్టర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ, దోనా ఫాలా -403004, గోవా

9) డైరెక్టర్, భారతీయ వన్య ప్రాణుల సంస్థ, పి.బి. నెం. 18, చంద్ర బాని, డెహ్రాడూన్ - 248001, ఉత్తరాఖండ్.

10) డైరెక్టర్, జాతీయ ముఖ్య వ్యవసాయ సంబంధిత సూక్ష్మజీవుల సంస్థ, కుసమార్ (పోస్ట్ బ్యాగ్ కైతావులి) పోస్ట్‌బాక్స్ నెం. 6 మౌనాధ్ భంజన్, ఉత్తర్ ప్రదేశ్ - 275101

11) డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైకోబియల్ టెక్నాలజీ, సెక్టారు–39–ఎ, చంఢీఘర్ - 160036.

12) డైరెక్టర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, 20 ఎ, డాక్టర్ అంబేద్కర్ రోడ్, పి.బి. నెం. 11, పూణె - 411001.

13) డైరెక్టర్, ఇండియన్ అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్ (భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ) పూసరోడ్, న్యూఢిల్లీ.

**ప్రతి ఈ క్రింది వారికి**

ఛైర్మన్, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, 475, 9వ సౌత్‌క్రాస్ స్ట్రీట్, కపిలేశ్వర నగర్, నీలంకారియ, చెన్నై - 600004

# భారత రాజపత్రం

## అసాధారణ

## భాగం (2) - 3వ విభాగంలోని (2) ఉప విభాగం

## అధికారిక ప్రచురణ

## న్యూఢిల్లీ, శుక్రవారం నవంబరు 1, 2008 / కార్తిక 30, 1930

## పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ

## ప్రకటన

## న్యూఢిల్లీ, నవంబరు 17, 2008

ఎస్.ఓ. 2708 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం) లోని 61వ విభాగంలోని (ఎ) ఖండం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని దిగువ పట్టికలో 2వ గడిలో సూచించిన అధికారులకు సదరు చట్టం క్రింద శిక్షించదగు నేరాల విషయంలో, పైన చెప్పిన పట్టికలోని 3వ గడిలో తత్సమాన నమోదులో ప్రతి ఒక్కరి ఎదురుగా నిర్ధిష్టపర్చిన అధికార పరిధిలోని ప్రాంతాలలో ఫిర్యాదులను దాఖలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇందుములంగా అధికారాలను కల్పించడమయింది. ఇది కేంద్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అట్టి చర్య అవసరమని అభిప్రాయ పడినట్లయితే అట్టి అధికారాన్ని రద్దు పర్చువచ్చునని లేదా స్వయంగా సదరు విభాగం క్రింద అధికారాలను ఉపయోగించవచ్చుననే షరతుకు లోబడి వుంటుంది. అదేమిటంటే.

| వరుస సంఖ్య | **2002, జీవవైవిధ్య చట్టంలోని 61(ఎ) విభాగం క్రింద ఫిర్యాదులను దాఖలు చేయడానికి అధీకృత అధికారులు** | **అధికార పరిధి గల ప్రాంతం** |
|---|---|---|
| 1. | సైంటిస్టు 'సి' హోదాకు తక్కువ కానట్టి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అధికారులు | భారతదేశం మొత్తం |
| 2. | సైంటిస్టు 'సి' హోదాకు తక్కువ కానట్టి రాష్ట్ర జీవవైవిధ్య మండళ్ల అధికారులు | సంబంధిత రాష్ట్రం మొత్తం |
| 3. | సైంటిస్టు 'సి' హోదాకు తక్కువ కానట్టి భారత ప్రభుత్వం, పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యాలయాలలోని అధికారులు. | సంబంధిత ప్రాంతీయ కార్యాలయాల అధికార పరిధి క్రింది గల రాష్ట్రాల మొత్తం |

**ఎఫ్. నెం. 28-14/2008-సి.ఎస్.3 (ఎన్‌బిఏ)**

**ఏ.కె. గోయల్, సంయుక్త కార్యదర్శి**

# భారత రాజపత్రం

## అసాధారణ

## భాగం (2) - 3వ విభాగంలోని (2) ఉప విభాగం

## అధికారిక ప్రచురణ

## న్యూఢిల్లీ, సోమవారం, జనవరి 12, 2009/ మాఘ 22, 1930

## పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ

## ప్రకటన

## న్యూఢిల్లీ, జనవరి 7, 2009

ఎస్.ఓ. 120 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం) లో 61వ విభాగంలో (ఎ) ఖండం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం 2008, నవంబరు 17వ తేదీగల ఎస్.ఓ. నెం. 2708 (ఇ) ప్రకటనలో ఈ క్రింది తదుపరి సవరణలను చేస్తున్నది. అదేమిటంటే :–

**సదరు ప్రకటనలో :-**

పట్టికలో వరుస సంఖ్య 3 తరువాత, వరుస సంఖ్యను 4ను అందులోని 2,3, గడులలో తత్సమాన నమోదులను చేర్చాలి. అదేమిటంటే.

| వరుస సంఖ్య | 2002, జీవవైవిధ్య చట్టంలోని 61(1)వ విభాగం క్రింద ఫిర్యాదులను దాఖలు చేయడానికి అధీకృత అధికారులు | అధికారపరిధి గల ప్రాంతం |
|---|---|---|
| 4. | "రేంజ్ అఫీసర్ల" హోదాకు తక్కువ కానట్టి అటవీ అధికారులు | వారి సంబంధిత అధికారపరిధిలో |

**ఎఫ్. నెం. 28-14/2008-సి.ఎస్.3 (ఎన్‌బిఏ)**
**ఏ.కె. గోయల్, సంయుక్త కార్యదర్శి**

గమనిక :- ప్రధాన ప్రకటనను 2008, నవంబరు 17 తేదీగల ఎస్.ఓ. నెం. 2708 (ఇ) ప్రకటన ద్వారా భారత రాజపత్రం అసాధారణ సంచికలో ప్రచురించడం జరిగింది.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం
# సంక్షిప్తి

**2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ కేంద్ర చట్టం) - జీవవైవిధ్య నియమావళిని రూపొందించడం - ప్రకటన - ఉత్తరువులు - జారీ చేయడమయింది.**

**పర్యావరణ, అడవులు, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన (అడవులు 2) శాఖ**
**జి.ఓ.ఎం.ఎస్. నెం. 70**

**తేదీ : 21.8.2009**

**ఈ క్రింది వాటిని చదవండి**

1. జి.ఓ.ఎం.ఎస్. నెం. 68, పర్యావరణ, అడవులు, శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన (అడవులు 2) శాఖ తేదీ : 11.5.2006

2. హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ అటవీ ముఖ్య ప్రధాన సంరక్షణాధికారి నుండి 30.5.2006 తేదీగల లేఖ నెం. 38483/2004/డబ్ల్యుఎల్-3.

3. హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ అటవీ ముఖ్య ప్రధాన సంరక్షణాధికారి (డబ్ల్యుఎల్) & ప్రధాన వన్యప్రాణుల వార్డెన్ నుండి 15-5-2007 తేదీగల లేఖ ఆర్‌సి నెం. 34483/ డబ్ల్యూఎల్-3.

**ఉత్తరువు**

1. పై 1వ జి.ఓ.లో 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ కేంద్ర చట్టం)లోని 22వ విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య మండలిని ఏర్పాటుచేయడమయింది.

2. పైన చదివిన రెండవ లేఖలో హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ అటవీ ముఖ్య ప్రధాన సంరక్షణాధికారి (డబ్ల్యుఎల్) & ప్రధాన వన్యప్రాణుల వార్డెన్ 2002 జీవవైవిధ్య చట్టం (2003లో 18వ కేంద్ర చట్టం)లోని 63(1)వ విభాగం క్రింద, కేంద్ర ప్రభుత్వంచే ప్రకటించబడిన 2004, జీవవైవిధ్య నియమావళి ఆధారంగా, సదరు చట్టంలోని ఉద్దేశాలను అమలుపర్చడానికి, నిర్వహించడానికి జీవవైవిధ్య నియమావళిని రూపొందించడం కోసం ప్రతిపాదనలు సమర్పించారు.

3. ఈ క్రింది ప్రకటనను 24-8-2009 తేదీగల ఆంధ్రప్రదేశ్ రాజపత్రం అసాధారణ సంచికలో ప్రచురించాలి.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారి ఉత్తరువు క్రింద, వారి పేరిట)

**జానకి ఆర్. కొండపి**
**ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి**

**ఈ క్రింది వారికి**

**కమీషనరు, ముద్రణ, స్టేషనరీ, స్టోర్సు, కొనుగోలు**
(ముద్రణ విభాగం), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ (అనుబంధాలతో)
(ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రంలో ప్రచురించి, ప్రభుత్వానికి 100 ప్రతులను సమకూర్చాలనే అభ్యర్థనతో)
అడవుల ముఖ్య ప్రధాన సంరక్షణాధికారి, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ (అనుబంధాలతో)
అడవుల ముఖ్య ప్రధాన సంరక్షణాధికారి (డబ్ల్యుఎల్) & ప్రధాన వన్యప్రాణుల వార్డెన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ (అనుబంధాలతో)

**ఈ క్రింది వారికి ప్రతులు :**

**కేంద్ర పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ,**
భారత ప్రభుత్వం, పర్యావరణ భవన్, సి.జి.ఓ. కాంప్లెక్స్,
లోధిరోడ్, న్యూఢిల్లీ - 110 003 (అనుబంధాలతో)

**కార్యదర్శి, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ**
475, 9వ సౌత్ క్రాస్ స్ట్రీట్, నీలంకార్రై, చెన్నై - 600 041 (అనుబంధాలతో)

**ప్రత్యేక ప్రధాన కార్యదర్శి / ప్రత్యేక కార్యదర్శి వ్యక్తిగత కార్యదర్శికి ప్రతి**
న్యాయ (బి) శాఖకు ప్రతి
ఎస్ఎఫ్/ఎస్.సి.

॥ఉత్తరువు మేరుకు పంపడమయింది॥

**విభాగం అధికారి**

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం

## పర్యావరణ, అడవులు, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన (అడవులు 2) శాఖ

## జి.ఓ.ఎం.ఎస్. నెం. 70

**తేదీ : 21.8.2009**

# ప్రకటన

15, ఏప్రిల్, 2004 తేదీగల న్యూఢిల్లీలోని పర్యావరణ అడవుల మంత్రిత్వశాఖ జి.ఎస్.ఆర్. 261(ఇ)లో జారీ చేసిన 2004, జీవవైవిధ్య నియమావళితో పాటుగా 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ కేంద్ర చట్టం)లోని 63వ విభాగం (1)వ ఉప విభాగం ద్వారా సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుమూలంగా ఈ క్రింది నియమావళిని చేస్తున్నది. అవేమిటంటే –

**1. సంగ్రహ నామం, ప్రారంభం**

(1) ఈ నియమావళిని "2009, ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య నియమావళి" అని పిలువవచ్చును.

(2) ఈ నియమావళి వర్తింపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటికి విస్తరించివుంటుంది.

(3) ఈ నియమావళి "ఆంధ్రప్రదేశ్ రాజపత్రం"లో ప్రచురించిన తేదీ నుండి అమలులోకి వస్తుంది.

**2. నిర్వచనాలు**

సందర్భం ఇతర విధంగా అవసరమయినపుడు మినహా, ఈ నియమావళిలో

(1) "చట్టం" అంటే 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ కేంద్ర చట్టం)

(2) "సంస్థ" అంటే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

(3) "మండలి" అంటే చట్టంలోని 22వ విభాగంలో (1)వ ఉప విభాగం క్రింద ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి

(4) "కమిటీ" అంటే చట్టంలోని 41వ విభాగంలో (1)వ ఉప విభాగం క్రింద స్థానిక సంస్థలచే ఏర్పాటు చేయబడిన జీవవైవిధ్య యాజమాన్య కమిటీ.

(5) "ఛైర్‌పర్సన్ / ఛైర్మన్" అంటే రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్

(6) "ఫీజు" అంటే ఈ నియమావళి క్రింద నిబంధించబడిన ఏదేని ఫీజు

(7) "ఫారం" అంటే ఈ నియమావళికి జతపర్చిన ఫారం.

(8) "రాష్ట్ర ప్రభుత్వం" అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం.

(9) "సభ్యుడు" అంటే రాష్ట్ర జీవవైవిధ్యమండలి సభ్యుడు. ఇందులో ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ కూడా చేరి వుంటారు.

(10) "విభాగం" అంటే చట్టంలోని ఒక విభాగం

(11) "సభ్య కార్యదర్శి" అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి సభ్యకార్యదర్శి అని అర్థం.

(12) ఈ నియమావళిలో నిర్వచించకుండా, చట్టంలో నిర్వచించబడిన పదాలు, పదజాలాలకు ఉపయోగించబడి చట్టంలో వాటికి వరుసగా నిర్దేశించిన అదే అర్థాన్ని కలిగివుంటాయి.

## 3. ఛైర్ పర్సన్ / ఛైర్మన్ ఎంపిక, నియామక విధానం

(1) మండలి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ జీవవైవిధ్య సంరక్షణ, స్థిర వినియోగంలోను, ప్రయోజనాలను న్యాయోచిత పంపకానికి సంబంధించిన అంశాలలో తగినంత పరిజ్ఞానాన్ని అనుభవాన్ని కలిగివున్న ప్రసిద్ధ వ్యక్తిగా వుండాలి.

(2) మండలి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించడమవుతుంది.

(3) ప్రతి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ నియామకాన్ని చట్టంలోని 22వ విభాగం, (4) ఉప విభాగంలోని (ఎ) ఖండం నిబంధనల ప్రకారంగా డెప్యూటేషన్ ప్రాతిపదికన లేదా రాష్ట్ర ప్రభుత్వం వెలుపల నుండి ఎంపిక ద్వారా గాని చేయాలి.

(4) 3వ ఉప నియమం క్రింద నియామకాన్ని ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఈ ఉద్దేశం కోసం ఏర్పాటు చేయబడిన త్రిసభ్య సెర్చ్ కమిటీ సిఫారసుపై చేయాలి. అయితే, రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారి విషయంలో ఆయన హెూదా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కంటే తక్కువ వుండరాదు.

## 4. ఛైర్మన్ / ఛైర్‌పర్సన్ పదవీ కాలపరిమితి

(1) మండలి ఛైర్మన్ / ఛైర్‌పర్సన్ పదవీ స్వీకారం చేసిన తేదీ నుండి మూడు సంవత్సరాల పదవీ కాలం వర్తింపులో వుంటుంది. పునర్ నియమానికి అర్హత వుంటుంది. అయితే ఛైర్‌పర్సన్ 65 సంవత్సరాల వయస్సు దాటిన తరువాత పదవిని నిర్వహించరాదు.

(2) ఛైర్‌పర్సన్ రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం ఒక నెల నోటీసును వ్రాత పూర్వకంగా ఇస్తూ, తన పదవికి రాజీనామా చేయవచ్చును.

(3) ఈ నియమావళిలోని ఏదేని ఇతర నిబంధనలో ఏమి వున్నప్పటికీ, ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ పదవిలో కొనసాగింపు రాష్ట్ర ప్రభుత్వ అభీష్టం మేరకు వుంటుంది.

## 5. ఛైర్మన్ / ఛైర్ పర్సన్ వేతనం, భత్యాలు

ఛైర్మన్ / ఛైర్ పర్సన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆయా సమయాలలో నిర్ణయించే విధంగా అట్టి జీతం, భత్యాలు, సెలవు, పించను, భవిష్యనిధి, వసతి, ఇతర బత్తాలను పొందడానికి హక్కును కలిగివుంటారు.

## 6. నిపుణత (అనధికారిక) సభ్యుల నామినేషన్, పదవీ కాలపరిమితి, భత్యాలు

(1) జీవవైవిధ్య సంరక్షణకు సంబంధించిన అంశాలలోను, జీవవనరుల సుస్థిర వినియోగం, జీవవనరుల వినియోగం ద్వారా ఉత్పన్నమయిన ప్రయోజనాలను

న్యాయోచితంగా పంచుకొనే అంశాలలోను నిపుణత గల వారి నుండి ఐదుగురు అనధికారిక సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం నామినేటు చేయడమవుతుంది.

(2) మండలి అనధికారిక సభ్యుడు అతని నామినేషను తేదీ నుండి ఒక పర్యాయం మూడు సంవత్సరాల కాలపరిమితిని దాటకుండా పదవిలో ఉంటారు.

(3) అనధికారిక సభ్యుడు మండలి సమావేశాలకు హాజరుకావడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించే విధంగా ప్రయాణ ఖర్చులు, దినసరి భత్యం, అట్టి ఇతర భత్యాలను పొందడానికి హక్కును కలిగివుంటారు.

## 7. నిపుణత సభ్యుల ఖాళీలను భర్తీ చేయడం

(1) మండలిలోని ఒక నిపుణత సభ్యుడు రాష్ట్ర ప్రభుత్వానికి తన చేవ్రాలుతో వ్రాత పూర్వకంగా తెలియపరుస్తూ ఏ సమయంలోనైనా తన పదవికి రాజీనామా చేయవచ్చును. మండలిలో ఆ సభ్యుని స్థానం ఖాళీ అవుతుంది.

(2) మండలిలో ఆకస్మిక ఖాళీని తాజా నామినేషన్ ద్వారా భర్తీచేయాలి. ఖాళీ భర్తీచేయడానికి నామినేటు అయిన వ్యక్తి ఎవరి స్థానంలో ఆయన / ఆమె నామినేటు కాబడినారో ఆ సభ్యుని పదవీ కాలపరిమితిలో మిగిలిన కాలానికి మాత్రమే పదవిలో వుంటారు.

## 8. మండలి సభ్యుల తొలగింపు

చట్టంలోని 11వ విభాగంలో నిర్దిష్టపర్చిన ఏదేని కారణంపై రాష్ట్ర ప్రభుత్వంచే ఈ ఉద్దేశం కోసం నియమించబడిన ముఖ్య కార్యదర్శి హోదాకు తక్కువ కానట్టి అధికారిచే తగురీతిగా, సక్రమంగా విచారణ జరుపకుండాను, సభ్యునికి తన వాదన వినిపించుకోవడానికి సహేతుకమయిన అవకాశాన్ని ఇవ్వకుండా ఏ సభ్యుడ్ని పదవి నుండి తొలగించరాదు.

## 9. మండలి ప్రధాన కార్యాలయం

మండలి ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో వుంటుంది.

## 10. మండలి సభ్యకార్యదర్శి

(1) మండలి సభ్యకార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వం డెప్యూటేషన్ ప్రాతిపదికన నియమించడమవుతుంది. అతని నియామక నియమ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

2) సభ్యకార్యదర్శి మండలి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ మార్గదర్శకత్వం క్రింద మండలి రోజువారీ పరిపాలన, నిధుల నిర్వహణ, కార్యక్రమంలోని వివిధ కార్యకలాపాల అమలుకు బాధ్యత కలిగి వుంటారు.

(3) మండలిచే జారీచేయబడే అన్ని ఉత్తరువులు లేదా సూచనలు సభ్యకార్యదర్శి సంతకంతో లేదా మండలి దాని తరఫున అధికారం ఇవ్వబడిన ఎవరేని ఇతర అధికారి సంతకంతోగాని వుండాలి.

(4) సభ్యకార్యదర్శి స్వయంగా గాని లేదా ఈ ఉద్దేశం కోసం అధికారం పొందిన అధికారి ద్వారాగాని, ఆమోదిత బడ్జెట్ నుండి అన్ని చెల్లింపులకు మంజూరులను, బట్వాడాలను చేయవచ్చును.

(5) సభ్యకార్యదర్శి మండలి బడ్జెట్‌లో చేర్చిన అంచనాలకు పరిపాలక మంజూరులను ఇవ్వడానికి అధికారాలను కలిగి వుంటారు.

(6) సభ్యకార్యదర్శి మండలి యొక్క అన్ని రహస్య పత్రాలకు ఇన్‌ఛార్జిగా వుంటారు. వాటి సంరక్షణ కోసం బాధ్యత వహించవలసి వుంటుంది. ఆయన మండలి / రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన విధంగా అట్టి పత్రాలను దాఖలు చేయాలి.

(7) సభ్యకార్యదర్శి మండలికి చెందిన అధికారులు, సిబ్బంది అందరి రహస్య నివేదికలను వ్రాసి, నిర్వహించాలి. వాటిపై ఛైరపర్సన్ / ఛైర్మన్ కౌంటర్ సంతకాన్ని తీసుకోవాలి.

(8) సభ్యకార్యదర్శి మండలి ఆయా సమయాలలో అతనికి అప్పగించిన విధంగా అట్టి ఇతర అధికారాలను ఉపయోగించి అట్టి ఇతర విధులను నిర్వర్తించాలి.

## 11. మండలి సమావేశాలు

(1) మండలి ప్రధాన కార్యస్థానంలో లేదా ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌చే నిర్ణయించే విధంగా అట్టి ఇతర ప్రదేశంలో మూడునెలలకు ఒకసారికి తక్కువ కాకుండా ఒక సంవత్సరంలో కనీసం నాలుగు పర్యాయాలు సమావేశమవ్వాలి.

(2) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ మండలిలోని ఐదుగురు సభ్యులకు తక్కువ కాకుండా ఇచ్చిన వ్రాత పూర్వక అభ్యర్ధన పైన లేదా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశంపైన మండలి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చును.

(3) ఒక సాధారణ సమావేశానికి 15 రోజుల నోటీసును, ప్రత్యేక సమావేశానికి 3 రోజుల నోటీసును, అట్టి సమావేశాన్ని జరుపబోయే ప్రదేశం, సమయం, ఉద్దేశాన్ని తెలియజేస్తూ ముందస్తు నోటీసు సభ్యులకు ఇవ్వాలి.

(4) ప్రతి సమావేశానికి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ అధ్యక్షత వహించాలి. ఆయన / ఆమె గైర్‌హాజరీలో హాజరయిన సభ్యుల నుండి ఒకరిని ఎన్నుకొనే ప్రిసైడింగు అధికారి అధ్యక్షత వహించాలి.

(5) మండలి నిర్ణయాన్ని అవసరమయినట్లయితే హాజరయిన సభ్యుల ఓటింగు ద్వారా సాధారణ మెజారిటీతో తీసుకొనడమవుతుంది. ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ లేదా అతని/ ఆమె గైరుహాజరీలో అధ్యక్షత వహించిన సభ్యుడు రెండవ లేదా నిర్ణాయక ఓటును కలిగివుంటారు.

(6) ప్రతి సభ్యుడు ఒక ఓటును కలిగి వుంటారు.

(7) మండలి సమావేశానికి ఐదుగురు సభ్యుల కోరం వుండాలి.

(8) సభ్యుడు 10 రోజుల నోటీసు ఇవ్వకుండా ఏదేని విషయాన్ని పరిశీలన కోసం సమావేశం ముందుకు తీసుకొనివచ్చే హక్కును కలిగివుండరు. ఐతే ఛైర్‌పర్సన్/ ఛైర్మన్ తన విచక్షణతో ఆ విధంగా చేయమని అతనిని అనుమతించినపుడు మినహాయింపు వుంటుంది.

(9) సభ్యులకు సమావేశం నోటీసును మెసెంజరు ద్వారా దానిని బట్వాడా చేయడం ద్వారా లేదా తెలిసిన అతని చివరి నివాసం లేదా వ్యాపార చిరునామాకు

రిజిస్టరు పోస్టు ద్వారా లేదా సభ్యకార్యదర్శి ఆయా సందర్భ పరిస్థితులలో యుక్తమని అనుకొనిన విధంగా అట్టి ఇతర విధానంలో ఇవ్వవచ్చును.

(10) దీనితోపాటు, మండలి ఈ వ్యవహార లావాదేవి కోసం యుక్తమని భావించిన విధంగా అట్టి ఇతర కార్యవిధానాన్ని రూపొందించవచ్చును.

## 12. మండలిచే నిపుణుల సంఘం నియామకం, వాటి హక్కులు

(1) పూర్తిగా సభ్యులతో లేదా పూర్తిగా ఇతర సభ్యులతో మరియు కొంత మంది సభ్యులతో లేదా కొంత మంది ఇతర సభ్యులతో అట్టి ఉద్దేశాల కోసం మండలి ఎన్ని సంఘాలనైనా, అది యుక్తమని భావించిన విధంగా ఏర్పాటుచేయవచ్చును.

(2) మండలి సభ్యులు కానట్టి నిపుణుల సంఘంలోని సభ్యులు సమావేశాలకు హాజరు కావడం కోసం మండలి యుక్తమని భావించిన విధంగా అట్టి ఫీజులు, భత్యాలను చెల్లించడమవుతుంది.

(3) మండలి తన ఏదేని విధులను నిర్వర్తించడంలో ఏవరేని వ్యక్తి సలహాను లేదా సహాయాన్ని పొందడం ఉపయుక్తకరమని పరిగణించిన వ్యక్తిని ఏదేని తన సమావేశం చర్చలలో పాల్గొనడానికి ఆహ్వానించవచ్చును.

మండలితో కలిసి పనిచేస్తున్న అట్టి వ్యక్తి ఆయా సమయాలలో మండలిచే నిర్ణయించిన విధంగా భత్యాలను పొందడానికి హక్కు కలిగివుంటారు.

## 13. మండలి సాధారణ విధులు

నిర్దిష్టంగా, ఇతర నిబంధనలకు ప్రతికూలం కాకుండా మండలి ఈ క్రింది విధులను నిర్వహించవచ్చును.

(1) చట్టంలోని 23వ విభాగం క్రింద సమకూర్చిన విధులను నిర్వర్తించడానికి కార్య విధానాన్ని, మార్గదర్శకాలను నిర్ధారించాలి.

(2) జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాలను స్థిర వినియోగం, జీవవనరులు, పరిజ్ఞాన వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల నిష్పాక్షిక న్యాయోచిత పంపకానికి సంబంధించిన ఏదేని విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం.

(3) రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సాంకేతిక సలహా సహాయం, మార్గ దర్శకత్వాన్ని సమకూర్చడం.

(4) భారత జాతీయులు ఏదేని జీవవనరుల వాణిజ్య వినియోగం లేదా జీవ సంబంధిత సర్వే లేదా జీవ వినియోగం కోసం చేసిన అభ్యర్థనలకు ఆమోదాలను మంజూరు చేయడం ద్వారా లేదా ఇతర విధంగా క్రమబద్ధీకరించడం.

(5) రాష్ట్ర జీవవైవిధ్య సంరక్షణ వ్యూహం, కార్యాచరణ ప్రణాళికను రచించడానికి, అమలు చేయడానికి వీలు కల్పించడం.

(6) అధ్యయనాలను నిర్వహించడం, దర్యాప్తులు, పరిశోధనలకు బాధ్యత వహించడం.

(7) జీవావరణ జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవవనరులు, పరిజ్ఞానం వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల నిష్పాక్షిక, న్యాయోచిత పంపకం అంశాలకు సంబంధించి సాంకేతిక, గణాంక సమాచారం, నియమ సంపుటిలు, సంహితలు లేదా మార్గదర్శకాల సేకరణను, సంకలనాల ప్రచురణలను చేపట్టడం.

(8) జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవవనరులు, పరిజ్ఞానం వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల నిష్పాక్షిక, న్యాయోచిత పంపకం అంశాలకు సంబంధించి ప్రసార మాధ్యమాల ద్వారా ఒక సమగ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం.

(9) జీవావరణ జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, కార్యకర్తల కోసం నియుక్తులయిన లేదా నియుక్తులను చేయాలని ఆశిస్తున్న సిబ్బందికి శిక్షణ కార్యక్రమ రూపకల్పన, నిర్వహణ.

(10) సమర్థవంతమయిన నిర్వహణ, అభివృద్ధి, సుస్థిర వినియోగాలు వుండేలా చూడటానికి జీవవైవిధ్య రిజిస్టర్లు, ఎలక్ట్రానిక్, డేటాబేస్‌ల ద్వారా జీవవనరులు,

సహసంప్రదాయక పరిజ్ఞానం కోసం డేటాబేస్‌లను స్థాపించడానికి, సమాచారం, పత్రాలను సమకూర్చే వ్యవస్థలను కల్పించడానికి చర్యలను తీసుకోవడం.

(11) చట్టం పటిష్టవంతంగా అమలుకోసం, సంరక్షణ, సుస్థిర వినియోగం న్యాయోచిత ప్రయోజన పంపకానికి సంబంధించి అన్ని అంశాలలో వాటి అర్ధవంతమయిన భాగస్వామ్యానికి వీలు కల్పించడానికి వ్రాతపూర్వకంగా లేదా సముచిత మౌఖిక మార్గాల ద్వారా జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు ఆదేశాలను ఇవ్వడం.

(12) మండలి పనితీరు, చట్టం, దాని క్రింద నియామవళి అమలు గురించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం.

(13) ఎప్పటికప్పుడు జీవవనరుల సేకరణ ఫీజులను సిఫార్సు చేయడం, నిర్ణయించడం, సవరించడం, వసూలు చేయడం.

(14) జీవవనరులు, సహపరజ్ఞానాలపై మేథాసంపత్తి హక్కులతో సహా న్యాయపరమైన హక్కుల రక్షణ వుండేలా చూడటానికి విధానాలను రూపొందించడం. ఇందులో సముచితంగా అట్టి సమాచార రహస్యతను పోషించే వ్యవస్థలు, ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లలలో నమోదు చేయబడిన సమాచార రక్షణ అంశాలు చేరి వున్నాయి.

(15) నిర్దిష్ట ఉద్దేశాల కోసం జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు సహాయక గ్రాంట్లను మంజూరు చేయడం.

(16) చట్టం అమలు సందర్భంగా ఏదేని ప్రాంతాన్ని భౌతిక తనిఖీని చేపట్టడం.

(17) జీవవైవిధ్య సంరక్షణ, జీవవైవిధ్య ఆశ్రిత వృత్తుల ప్రణాళిక రచన, నిర్వహణకు సంబంధించిన అన్ని రంగాలలోను స్థానిక స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని స్థాయిలలోను, ఏకీకరణ జరిగేలా చూడటం. దానివల్ల అట్టి రంగాలు, పరిపాలక స్థాయిలు సంరక్షణ, సుస్థిర వినియోగం అంశాలలో సమర్ధవంతంగా కృషిచేయడానికి వీలు కలుగుతుంది.

(18) మండలి తన స్వంత రాబడులు, అంతేగాక రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల విలువ తగ్గింపులను చేర్చుతూ వార్షిక బడ్జెట్‌ను తయారుచేయడం. అయితే, కేంద్ర ప్రభుత్వం చేసిన కేటాయింపును రాష్ట్ర ప్రభుత్వంచే ఆమోదించబడిన నిబంధనలకనుగుణంగా నిర్వహించాలి.

(19) అన్ని అంచనాలకు పరిపాలక, సాంకేతిక మంజూరులను చేయడానికి మండలి పూర్తి అధికారాలను కలిగివుంటుంది. అయితే, అట్టి పరిపాలక, సాంకేతిక మంజూరు అధికారాలను అవసరమని భావించిన విధంగా మండలి సభ్యకార్యదర్శికి బదలాయించవచ్చును.

(20) మండలి విధులను పటిష్టవంతంగా నిర్వర్తించడానికి, అట్టి పదవులను ఏర్పాటుచేసే సందర్భం రాష్ట్ర ప్రభుత్వానికి పదవుల ఏర్పాటు కోసం సిఫారసు చేయడం. అయితే శాశ్వత / తాత్కాలిక లేదా ఏదేని స్వభావంలో గలదైనా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అనుమతి లేకుండా అట్టి పదవిని ఏర్పాటు చేయరాదు.

(21) చట్టంలోని నిబంధనలను నెరవేర్చడానికి అవసరమని భావించిన విధంగా, లేదా ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయించిన విధంగా అట్టి ఇతర విధులను నిర్వహించడం.

(22) స్థిరచరాస్తుల రెండింటిని పొందడానికి, కలిగివుండటానికి, విక్రయించడానికి, దాని కోసం ఒప్పందాలను కుదుర్చుకోవడానికి అధికారాన్ని కలిగి వుంటుంది.

## 14. ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ అధికారాలు, విధులు

(1) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ మండలి వ్యవహారాలు చట్టంలోని నిబంధనలు, దాని క్రింద చేసిన నియమావళికి అనుగుణంగా సమర్థవంతంగా జరిగేలా చూడాలి.

(2) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ మండలి అధికారులు, సిబ్బందిపై సాధారణ అజమాయిషీ అధాకారాలను కలిగివుంటారు. మండలి వ్యవహారాల నిర్వర్తన, నిర్వహణ కోసం అవసరమయిన ఆదేశాలను జారీచేయవచ్చును.

(3) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ మండలి సమావేశాలన్నిటినీ నిర్వహించి, అధ్యక్షత వహించాలి. మండలి తీసుకొన్న అన్ని నిర్ణయాలు సరైన రీతిలో అమలు జరిగేలా చూడాలి.

(4) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ మండలిచే ఎప్పటికప్పుడు అతనికి / ఆమెకు అప్పగించిన విధంగా అట్టి ఇతర విధులను నిర్వహించాలి.

## 15. మండలి ఉద్యోగుల సర్వీసు నియమనిబంధనలు

(1) మండలి ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్రింద తత్సమాన వేతన శ్రేణిలోని ఆయా ఉద్యోగులకు గల అవే నియమనిబంధనలు వుంటాయి. రాష్ట్ర ప్రభుత్వంచే ఇతర విధంగా నిర్ణయించినపుడు తప్పితే, సాధారణంగా నియామకం కాంట్రాక్ట్యువల్ లేదా డెప్యుటేషన్ విధానంలో వుంటుంది.

(2) మండలిలోని పదవుల రిక్రూట్‌మెంటు / పదోన్నతుల విధానాన్ని మండలి ఆమోదిస్తుంది.

## 16. జీవ వనరుల వినియోగానికి / సేకరణ కోసం కార్యాచరణ

(1) పరిశోధన కోసం లేదా వాణిజ్య వినియోగం కోసం జీవవనరులు, సహపరిజ్ఞానాలను వినియోగించుకోవాలని / సేకరించాలని కోరుకుంటున్న ఏవరేని వ్యక్తి ఈ నియమావళికి జతపర్చిన ఫారం – 1లో మండలికి దరఖాస్తు చేయాలి. ప్రతి దరఖాస్తుకు అట్టి వినియోగం, పరిశోధన కోసం అయిన సందర్భంలో రూ. 1,000/–ల ఫీజును, వాణిజ్య వినియోగ సందర్భంలో రూ. 10,000/–ల ఫీజును చెక్ లేదా డిమాండు డ్రాఫ్టు రూపంలో జతపర్చి వుండాలి.

(2) మండలి దరఖాస్తును తగురీతిగా మదింపు చేసిన తరువాత, సంబంధిత జీవవైవిధ్య యాజమాన్య కమిటీతో సంప్రదించిన తరువాత, అది అవసరమని భావించిన విధంగా అట్టి అదనపు సమాచారాన్ని సేకరించిన తరువాత, సాధ్యమైనంత వరకు దరఖాస్తు అందిన తేదీ నుండి మూడు నెలలలోపు దరఖాస్తుపై నిర్ణయాన్ని తీసుకోవడమవుతుంది. ఈ సందర్భంగా చట్టంలోని ఉద్దేశాల కోసం "సంప్రదించడం" అనే పదంలో ఇతర విషయాలతో పాటు ఈ క్రింది చర్యలు చేరి వుంటాయి. (1) వినియోగం / సేకరణ కోసం చేసిన ప్రతిపాదనను స్థానిక భాషలో బహిరంగ నోటీసును జారీ చేయడం (2) సంరక్షణ, వృత్తులపై ప్రతిపాదన దాని ప్రభావాలను సాధారణ సభలో విచారించడం / చర్చించడం.

(3) దరఖాస్తు యోగ్యత విషయంలో సంతృప్తి చెందిన మీదట, మండలి అది యుక్తమని భావించిన విధంగా నియమనిబంధనలు విధించడానికి లోబడి

జీవవనరులు, సహపరిజ్ఞానం వినియోగం కోసం ఆమోదాన్ని మంజూరు చేయనగును.

(4) మండలి ఆధీకృత అధికారిచే తగురీతిగా సంతకం చేయబడిన వ్రాతపూర్వక ఒప్పందం, దరఖాస్తుదారునికి వినియోగం / సేకరణకు అనుమతిని ఇస్తుంది. ఒప్పందం ఫారంను మండలిచే నిర్ణయించబడుతుంది.

(5) సేకరణ / వినియోగం కోసం విధించిన షరతులలో, దేనికైతే వినియోగానికి / సేకరణకు మంజూరును ఇవ్వడమవుతున్నదో అట్టి జీవవనరు సంరక్షణ, పరిరక్షణ కోసం చర్యలను నిర్థిష్టంగా సమకూర్చవచ్చును.

(6) మండలి అభ్యర్థన సమ్మతించదగినదిగా లేదని అది భావించినట్లయితే, అందుకు గల కారణాలను నమోదు చేసిన తరువాత దరఖాస్తును తిరస్కరించవచ్చును. తిరస్కరణ ఉత్తరువును జారీ చేయడానికి ముందు దరఖాస్తుదారుడు తన వాదనను వినిపించుకోవడానికి సహేతుకమయిన అవకాశాన్ని కల్పించాలి.

(7) ముందస్తు సమాచారంకోసం (1)వ ఉప నియమం క్రింది నిర్దేశించిన ఫారంలో ఇచ్చిన ఏదేని సమాచారాన్ని రహస్యంగా వుంచాలి. అందుకు సంబంధం లేని ఎవరేని వ్యక్తికి ఉద్దేశపూర్వకంగా గాని లేదా ఉద్దేశరహితంగాగాని వెల్లడి చేయకూడదు.

## 17. వినియోగం / ఆమోదం రద్దు

(1) మండలి తనంతతానుగా లేదా ఏవేని ఫిర్యాదు మీద, వినియోగం మంజూరును ఉపసంహరించి, ఈ క్రింది షరతుల క్రింద వ్రాతపూర్వక ఒప్పందాన్ని రద్దు పర్చవచ్చును.

(a) సదరు జీవవనరును వినియోగించుకొంటున్న వ్యక్తి చట్టంలోని ఏదేని నిబంధనలను లేదా దరఖాస్తును అనుమతించినట్టి షరతును ఉల్లంఘించారని సహేతుకమైన విశ్వాస ప్రాతిపదికపైన

(b) వ్యక్తి ఒప్పందంలోని నిబంధనలను పాటించడంలో విఫలమయినపుడు

(c) వినియోగ షరతులలో దేనినైనా పాటించడంలో విఫలమయిన మీదట

(d) పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, స్థానిక వర్గాల హక్కులు, వృత్తులు, పరిజ్ఞానం అంశాల నిర్దేశంతో ప్రజాప్రయోజనానికి విఘాతం కలిగిన సందర్భంలో.

(2) అవసరమయిన విధంగా అట్టి విచారణలు చేయడం, ప్రభావితమయ్యే వ్యక్తికి వాదన వినుపించుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించిన తరువాత మాత్రమే రద్దు ఉత్తరువు జారీచేయాలి.

(3) మండలి అట్టి రద్దు ఉత్తరువు నకలును వినియోగాన్ని నిషేదించడం కోసం అలాగే ఏదేని నష్టం వాటిల్లితే, మదింపుచేసి, ఆ నష్టాన్ని రాబట్టడానికి జీవవైవిధ్య యాజమాన్య కమిటీకి పంపించాలి.

## 18. జీవవనరుల వినియోగానికి సంబంధించిన కార్యకలాపాలపై ఆంక్షలు

(1) మండలి అది అవసరమని, సముచితమని భావించినట్లయితే, ఈ క్రింది కారణాలచే జీవవనరుల వినియోగ ప్రతిపాదనపై ఆంక్షలు లేదా నిషేదం విధించడానికి చర్యలను తీసుకోవడమవుతుంది.

(a) వినియోగ అభ్యర్థనను ఏదేని అంతరించిపోతున్న జాతులకోసం చేయడమయింది.

(b) వినియోగ అభ్యర్థనను ఏదేని విలక్షణ, అరుదైన జాతులకోసం చేయడమయింది.

(c) వినియోగ అభ్యర్థన స్థానిక ప్రజల వృత్తులు, సంస్కృతి లేదా స్థానిక పరిజ్ఞానంపై ప్రతికూల ప్రభావానికి దారి తీయవచ్చును.

(d) వినియోగ అభ్యర్థన జన్యుసంబంధ క్రమక్షయానికి లేదా జీవావరణ వ్యవస్థ పనితీరును ప్రభావితమవడానికి దారి తీయవచ్చును.

(e) వనరుల వినియోగ ఉద్దేశం జాతీయ ప్రయోజనాలకు దేశం కుదుర్చుకొన్న ఇతర సంబంధిత అంతర్జాతీయ ఒప్పందాలకు విరుద్ధంగా వున్నపుడు.

(2) ఏదేని ఆంక్షల విధింపు ఉత్తరువును అవసరమయిన విధంగా అట్టి విచారణలను చేయడం, సంబంధిత స్థానిక సంస్థలు, జీవవైవిధ్య యాజమాన్య కమిటీలను సంప్రదించడం, ప్రభావితమయిన వ్యక్తికి వాదనను వినిపించుకోవడానికి అవకాశాన్ని కల్పించిన తరువాత మాత్రమే చేయాలి.

## 19. రాష్ట్ర జీవవైవిధ్య నిధి నిర్వహణ

(1) రాష్ట్ర జీవవైవిధ్య నిధులను మండలి సభ్యకార్యదర్శి లేదా దాని తరఫున మండలిచే ఆధీకృతం పొందిన విధంగా మండలిలో అట్టి ఎవరేని ఇతర అధికారి నిర్వహించడమవుతుంది.

(2) "రాష్ట్ర జీవవైవిధ్య నిధి" రెండు ప్రత్యేక ఖాతాపద్దులను కలిగివుంటుంది. ఒకటి కేంద్ర ప్రభుత్వం / జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం నుండి అందిన రాబడుల (గ్రాంటులు, రుణాలు)కు సంబంధించినది. ఇందులో మండలిచే నిర్ణయించబడిన విధంగా అట్టి వనరులనుండి అందిన రాబడులు చేరి వుంటాయి. మరొక ఖాతాపద్దు మండలి ఫీజు, లైసెన్సు ఫీజు, రాయల్టీ, ఇతర రాబడులకు సంబంధించినది.

(3) రాష్ట్ర ప్రభుత్వం దాని తరఫున చట్టం ద్వారా రాష్ట్ర శాసనమండలిచే తగురీతిగా ద్రవ్యవినియోగం చేసిన తరువాత, రాష్ట్ర ప్రభుత్వం చట్టం ఉద్దేశంకోసం వినియోగిస్తున్నందుకు అది యుక్తమని భావించిన విధంగా అట్టి నగదు మొత్తాన్ని మండలికి చెల్లించడమవుతుంది.

(4) మండలి నిధి నిర్వహణ, వినియోగానికి సంబంధించిన నిర్ణయాలు పారదర్శకంగాను, ప్రజలకు జవాబుదారీతనంగా వుండేటట్లు చూడటానికి విధానాల మార్గదర్శకాలను రూపొందించాలి.

## 20. ఖాతాల వార్షిక నివేదిక, వార్షిక వివరణ

(1) మండలి తన కార్యకలాపాల వివరాలను ఖాతాల వార్షిక వివరణను సమకూర్చుతూ ప్రతి ఆర్థిక సంవత్సరం కోసం తన వార్షిక నివేదికను తయారుచేయాలి. దానిని రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలి.

(2) మండలి ఖాతాల నిర్వహణకు కార్య విధానాన్ని పొందుపర్చాలి. మండలి ఖాతాలను మండలిచే ఈ ఉద్దేశం కోసం నియమించిన చార్టర్డ్ అకౌంటెంట్‌చే వార్షికంగా తనిఖీ చేయాలి. రాష్ట్ర అకౌంటెంట్ జనరలు కూడా ఖాతాలను తనిఖీ చేయవచ్చును. దాని నిమిత్తం అయ్యే వ్యయాన్ని మండలి చెల్లించవచ్చును.

(3) ప్రతి ఆర్థిక సంవత్సరం కోసం తనిఖీ చేసిన ఖాతాల వివరణతో కలిపి మండలి వార్షిక నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సెప్టెంబరు నాటికి సమర్పించాలి. దానివల్ల, రాష్ట్ర ప్రభుత్వం నివేదికలను శాసనసభ సమక్షంలో వుంచడానికి వీలు కలుగుతుంది.

## 21. జీవవైవిధ్య వారసత్వ స్థలాల ఏర్పాటు, నిర్వహణ

(1) మండలి స్థానిక సంస్థలు, ఇతర కీలక భాగస్వామ్యులతో సంప్రదించి గణనీయమయిన జీవవైవిధ్య విలువ గల ప్రాంతాలను వారసత్వ స్థలాలుగా ఏర్పాటుచేయడానికి వీలుగా అవసరమయిన చర్యలను తీసుకోవాలి. మండలి సిఫారసుపై, కేంద్ర ప్రభుత్వంచే సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం ఆ ఉద్దేశం మేరకు ప్రకటనను జారీ చేయాలి.

(2) మండలి వారసత్వ స్థలాల ఎంపిక, నిర్వహణ, ఇతర అంశాలపై మార్గదర్శకాలను రూపొందించాలి. ఇవి సంబంధిత జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకోసం నిర్ణయాత్మక పాత్రను కల్పించేలా చూడాలి.

## 22. జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటు

(1) ప్రతి స్థానిక సంస్థ తన అధికార పరిధిలోపు ఒక జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటుచేయాలి. ఆ ప్రకారంగా, జిల్లా పరిషత్, మండల పరిషత్ గ్రామ పంచాయితీ స్థాయిలో అలాగే మున్సిపాలిటీ, మున్సిపలు కార్పొరేషన్ స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేయాల్సి వుంటుంది.

(2) (1)వ ఉప నియమం క్రింద ఏర్పాటుచేసిన జీవవైవిధ్య యాజమాన్య కమిటీలో స్థానిక ప్రకృతి ప్రియులు, మొక్కల గురించి తెలిసిన నిపుణులు, వ్యవసాయదారులు, కలపయేతర అటవీ ఫలసాయ సేకరణ దారులు / వర్తకులు,

మత్స్యకారులు, వినియోగ సంఘాల ప్రతినిధి, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, వనసంరక్షణ సమితులు (విఎస్ఎస్), స్థానిక సంస్థ జీవవైవిధ్య యాజమాన్య కమిటీ కర్తవ్యాలకు గణనీయమైన సేవలను అందించగలరని విశ్వసించిన సంస్థకు చెందిన ఏవరేని వ్యక్తి / ప్రతినిధుల నుండి తీసుకొని నామినేటు చేయబడిన ఏడుగురు సభ్యులను కలిగి వుంటుంది. షెడ్యూల్డు కులాలు/ షెడ్యూల్డు తరగతులకు చెందిన సభ్యుల దామాషా అట్టి కమిటీని ఏర్పాటుచేస్తున్న ఆ జిల్లాలోని షెడ్యూల్డు కులాలు / షెడ్యూల్డు తరగతుల శాతానికి తక్కువ వుండరాదు. పై వారందరూ సదరు స్థానిక సంస్థ పరిమితులలో నివాసితులై వుండి, ఓటర్ల జాబితాలో నమోదయి వుండాలి.

(3) స్థానిక సంస్థ అటవీ, వ్యవసాయ, పశుగణ, ఆరోగ్య, మత్స్య పరిశ్రమలు, విద్యాశాఖల నుండి ఒక్కొక్కరు చొప్పున ఆరుగురు ప్రత్యేక ఆహ్వానితులను నామినేటు చేయాలి.

(4) స్థానిక సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ జీవవైవిధ్య యాజమాన్య కమిటీకి పదవిరీత్యా ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌గా వుండాలి. ఆయన / ఆమె పదవీకాలం స్థానిక సంస్థకు ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌గా ఆయన / ఆమె కొనసాగినంత కాలం వుంటుంది.

(5) కమిటీలో నామినేటు కాబడిన సభ్యులలోనుండి జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యకార్యదర్శిని ఎంచుకోవాలి.

(6) స్థానిక శాసనసభ సభ్యులు, పార్లమెంటు సభ్యులు వివిధ స్థాయిలలోని జీవవైవిధ్య యాజమాన్య కమిటీల సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా వుంటారు.

(7) ప్రభుత్వ ఏజన్సీలు, ప్రభుత్వేతర సంస్థలు, విద్యారంగం, సమాజం, వ్యక్తుల నుండి తీసుకొని జీవవైవిధ్య రంగంలోని నిపుణులతో ఇమిడివున్న ఒక సాంకేతిక మద్దతు సముదాయాన్ని జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేయాలి. నిపుణుల బృందం జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు మద్దతును అందిస్తుంది.

(8) జీవవైవిధ్య యాజమాన్య కమిటీల కీలక కర్తవ్యంగా జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగం, జీవవైవిధ్యం ద్వారా సమకూడిన ప్రయోజనాల న్యాయోచిత పంపకం అంశాలను పర్యవేక్షించడం వుంటుంది. జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ల తయారీకి సదుపాయాలను కల్పించాలి. రిజిస్టర్లలలో స్థానిక జీవవనరుల లభ్యత, పరిజ్ఞానం, వాటి వైద్య లేదా ఏదేని ఇతర వినియోగం

లేదా వాటి సహసంబంధిత సంప్రదాయక పరిజ్ఞానంపై సమగ్ర సమాచారాన్ని కలిగి వుండాలి. జిల్లాపరిషత్ స్థాయి జీవవైవిధ్య యాజమాన్య కమిటీ జిల్లా వ్యాప్త ప్రజా జీవవైవిధ్య రిజిస్టరు డేటాబేస్ నెట్‌వర్కుకు బాధ్యత వహించాలి. గ్రామ పంచాయితీ/ మండల పరిషత్, మున్సిపాలిటీ / మున్సిపలు కార్పొరేషన్ స్థాయిలో మండలిచే నిర్ణయించబడిన ప్రక్రియ, నిర్దిష్ఠ ఫార్మాట్‌ను ఉపయోగిస్తూ ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లను తయారుచేయాలి. జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లలో నమోదు చేసిన పరిజ్ఞానానికి రక్షణ వుండేలా చూడటం, ప్రత్యేకించి వెలుపలి ఏజన్సీలు, వ్యక్తులచే వినియోగాన్ని క్రమబద్ధీకరించడానికి బాధ్యత వుంటుంది.

(9) జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఇతర విధులుగా ఆమోదాన్ని మంజూరు చేయడానికి రాష్ట్ర జీవవైవిధ్య మండలి లేదా ప్రాధికార సంస్థచే దానికి నిర్దేశించబడిన ఏదేని అంశంపై సలహా ఇవ్వడం, జీవవనరులను ఉపయోగిస్తున్న స్థానిక చికిత్సలు, వైద్యుల గురించిన డేటాబెస్‌ను నిర్వహించడం వున్నాయి.

(10) జిల్లా, మండల జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ఆ స్థాయిలో అభివృద్ధికరమయిన, ప్రణాళిక రూపకల్పనల పరిధిలోకి జీవవైవిధ్య సంరక్షణ వ్యవహారాలను తీసుకొనిరావడానికి కృషి చేయాలి.

(11) మండలి ప్రజా జీవవైవిధ్య రిజిస్టరును తయారుచేయడం కోసం జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు మార్గదర్శకత్వాన్ని, సాంకేతిక మద్దతును సమకూర్చాలి. అట్టి రిజిస్టరులో నమోదయిన సమాచారం అంతటిని బయటి ఏజన్సీలు, వ్యక్తులచే దుర్వినియోగం, వినియోగాల నుండి చట్టబద్ధ రక్షణ లభించేలా చూడాలి.

(12) జీవవనరులు, సంప్రదాయక పరిజ్ఞాన వినియోగానికి ఇచ్చిన మంజూరుల వివరాలు, విధించిన సేకరణ ఫీజు వివరాలు, పొందిన ప్రయోజనాల వివరాలు, వాటి పంపకం విధానం వివరాల గురించి కమిటీ ఒక రిజిస్టరును కూడా నిర్వహించాలి.

(13) గ్రామపంచాయితీ / మండల పరిషత్ మున్సిపాలిటీ / మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ వాటి అధికార పరిధిలో వివిధ ఉద్దేశాల కోసం వివిధ పార్టీలు జీవవైవిధ్య వనరులు, సహసంబంధ పరిజ్ఞానం

వినియోగించుకోవడానికి అనుమతించేందుకు నిబంధనలను, వారి అధికార పరిధి క్రిందకు వచ్చే ప్రాంతం నుండి వాణిజ్య వినియోగం కోసం ఏదేని జీవవనరు వినియోగించుకుంటున్నందుకు లేదా సేకరించుకుంటున్నందుకు ఎవరేని వ్యక్తి నుండి సేకరణ ఫీజుల రూపంలో లెవీ ఛార్జీల విధింపు అంశాలను నిర్ణయించవచ్చును. ప్రైవేటు భూమి నుండి సేకరించిన / సాగుచేసిన వనరులకు చార్జ్‌చేసిన లెవీలో ప్రధాన భాగం భూయజమానికి / సాగుదారునికి / పరిజ్ఞాన హక్కుదారు(లు)కు ఇవ్వాలి. మిగిలిన మొత్తాన్ని జీవవైవిధ్య యాజమాన్య కమిటీ స్థానిక జీవవైవిధ్య నిధిలో డిపాజిట్ చేయాలి. ప్రభుత్వ భూమినుండి సేకరించిన / సాగుచేసిన వనరులకు విధించిన లెవీ పూర్తి మొత్తాన్ని జీవవైవిధ్య యాజమాన్య కమిటీ స్థానిక జీవవైవిధ్య నిధులలో డిపాజిట్ చేయాలి.

(14) మండలి వినియోగ నిబంధనలు, జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ద్వారా ఫీజు వసూలు కోసం మార్గదర్శకాలను రూపొందించాలి.

(15) గ్రామ పంచాయితీ / మున్సిపాలిటీ / మున్సిపలు కార్పొరేషన్ స్థాయి జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ప్రజాజీవవైవిధ్య రిజిస్టర్లలోని అంశాలను ఉపయోగిస్తూ జీవవైవిధ్య యాజమాన్య ప్రణాళికను తయారు చేయాలి. దాని అమలు కోసం లేదా పాల్గొనడానికి బాధ్యత కలిగి వుంటుంది.

(16) స్థానిక సంస్థలు జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు రెగ్యులరు సమన్వయ సమావేశాలు, స్థానిక సంస్థలచే నిర్ణయించిన విధంగా లేదా మండలిచే నిర్ధిష్టపర్చిన విధంగా అట్టి ఇతర చర్యల ద్వారా ప్రస్తుతం వున్న స్థానిక సంస్థల పనితీరుతో ఏకీకరణ జరిగేలా చూడాలి.

## 23. స్థానిక జీవవైవిధ్య నిధి

(1) స్థానిక సంస్థ స్థాయిలో స్థానిక జీవవైవిధ్య నిధిని ఏర్పాటు చేయాలి.

(2) మండలి చట్టంలోని ఉద్దేశం కోసం రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం లేదా సంస్థ నుండి దానికి అందిన ఏదేని రుణాన్ని లేదా గ్రాంటును స్థానిక సంస్థకు సమకూర్చాలి. స్థానిక సంస్థ అది గుర్తించిన లేదా మండలిచే నిర్దేశించిన విధంగా ఇతర వనరుల నుండి అట్టి నిధులను కూడా పొందవచ్చు.

(3) స్థానిక జీవవైవిధ్య నిధిని జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు నిర్వహించాలి. జీవవైవిధ్య కమిటీలచే నిధి నిర్వహణ కోసం నిర్వహణాపరమయిన మార్గదర్శకాలను మండలి నిర్ధారించాలి. ఇందులో ఆదాయ మార్గాలు, దాని పని తీరు, సంబంధిత స్థానిక సంస్థలో సభ్యులందరికీ పారదర్శకతతో జవాబుదారీతనంగా వుండటం చేరి వున్నాయి.

(4) నిధిని సంబంధిత స్థానిక సంస్థ అధికార పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో జీవవైవిధ్య సంరక్షణ, అభివృద్ధి కోసం, ఇప్పటివరకు జీవవైవిధ్య సంరక్షణలో నిమగ్నమయి వున్నట్టి స్థానిక ప్రజల ప్రయోజనం కోసం వినియోగించాలి.

(5) స్థానిక జీవవైవిధ్య ఖాతాను మండలిచే నిర్దిష్టపర్చే విధంగా అట్టి ఫారాలలో, ప్రతి సంవత్సరం ఆ సమయంలో నిర్ణయించే విధంగా తయారుచేయాలి.

(6) జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు గత ఆర్థిక సంవత్సరంలో తన పూర్తి కార్యకలాపాలను సమకూర్చుతూ తన వార్షిక నివేదికను తయారుచేయాలి. అందుకు సంబంధించిన నకలును మండలికి, ఒక నకలును స్థానిక సంస్థ సాధారణ సభకు సమర్పించాలి.

(7) స్థానిక జీవవైవిధ్య నిధి ఖాతాలను మండలిచే నిర్దిష్టపర్చే విధంగా అట్టి విధానంలో నిర్వహించాలి, తనిఖీ చేయాలి.

## 24. వివాదాల పరిష్కారం కోసం అపీలు

(1) ప్రాధికార సంస్థ, మండలి మధ్య లేదా ఒక మండలి, ఇతర మండళ్ల మధ్య ఏదేని ఉత్తరువు / ఆదేశం లేదా విధాన నిర్ణయంలో ఏదేని అంశంపై వివాదం ఉత్పన్నమయినట్లయితే ప్రభావిత పక్షాలలో ఏదో ఒకటి అంటే ప్రాధికార సంస్థ లేదా మండలి ఆయా సందర్భాన్ని బట్టి చట్టంలోని 50వ విభాగం క్రింద, ఈ నియమావళికి జతపర్చిన ఫారం–2లో ఒక అపీలును కేంద్ర పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ కార్యదర్శికి లేదా ఒక మండలి మరో మండలి మధ్య వివాదం సందర్భంలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌కు దాఖలు చేయాలి.

(2) అపీలుపత్రంలో అపీలుదారు కేసు వాస్తవాలు, విశ్వసించిన కారణాలను, అభ్యర్థించిన సహాయం వివరాలు తెలియజేయాలి. అపీలును దాఖలు చేయడం

కోసం అపీలుదారుడు దేని ద్వారా అయితే నష్టపోతున్నారో ఆయా సందర్భాన్ని బట్టి అట్టి ఉత్తరువు, ఆదేశం లేదా విధాన నిర్ణయం యొక్క అధికారిక నకలును జతచేయాలి. అపీలు పత్రంపై అపీలుదారు అధికారిక ప్రతినిధిచే తగురీతిగా సంతకం చేయాలి.

(3) అపీలు పత్రాన్ని అపీలుదారు దేని ద్వారా అయితే నష్టపోతున్నారో ఆయా సందర్భాన్ని బట్టి అట్టి ఉత్తరువు, ఆదేశం లేదా విధాన నిర్ణయం యొక్క అధికారిక నకలుతో పాటుగా నాలుగు ప్రతులలో స్వయంగా గాని లేదా తిరుగు రశీదుతో రిజిస్టరు పోస్ట్ ద్వారా గాని ఉత్తరువు, ఆదేశం లేదా విధాన నిర్ణయం తేదీ నుండి 30 రోజులలోపు సమర్పించాలి. అయితే, అపీలేటు ఆథారిటీ అపీలును దాఖలు చేయడంలో జాప్యానికి సహేతుకమయిన, తగిన కారణం వుందని సంతృప్తిచెందినట్లయితే, అపీలేటు ఆథారిటీ కారణాలను వ్రాతపూర్వకంగా నమోదు చేసి పైన తెలియజేసిన 30 రోజులు కాలపరిమితి ముగిసిన తరువాత అయితే ఆయా సందర్భాన్ని బట్టి ఉత్తరువు, ఆదేశం లేదా విధాన నిర్ణయం 45 రోజులు ముగియడానికి ముందు అపీలును దాఖలు చేయడానికి అనుమతించవచ్చును.

(4) అపీలు విచారణ కోసం నోటీసును తిరుగు రశీదుతో రిజిస్టరు పోస్ట్ ద్వారా ఫారం–3లో ఇవ్వాలి.

(5) ప్రతి అపీలు పత్రంతో పాటు రూ. 100/–ల ఫీజును జతపర్చాలి.

(6) మండలుల మధ్య, జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు లేదా జీవవైవిధ్య యాజమాన్య కమిటీల మధ్య, జీవవైవిధ్య యాజమాన్య కమిటీ, సంబంధిత స్థానిక సంస్థల మధ్య వివాదాల పరిష్కారం కోసం కార్యవిధానాన్ని నిర్ధిష్టపర్చాలి.

**జానకి ఆర్. కొండపి**
ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,
పర్యావరణ, అడవులు,
శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఫారం - I

## (16 (1)వ నియమం)

**వాణిజ్య వినియోగం, సహసంప్రదాయక పరిజ్ఞానం కోసం జీవవనరులను వినియోగించుకోవడానికి / సేకరించుకోవడానికి దరఖాస్తు ఫారం.**

### భాగం - ఎ

1. దరఖాస్తుదారుని పూర్తి వివరాలు

   (1) పూర్తి పేరు

   (2) శాశ్వత చిరునామా

   (3) భారతదేశంలో సంప్రదించవలసిన వ్యక్తి / ఏజంట్ చిరునామా, ఏవైన వున్నట్లయితే;

   (4) వ్యవస్థ స్వరూపం వర్ణన (దరఖాస్తుదారు ఒక వ్యక్తి అయిన సందర్భంలో వ్యక్తిగత వివరణ)

   (5) వ్యాపార స్వభావం

   (6) సంస్థ టర్నోవరు భారతీయ రూపాయలలో

2. అభ్యర్థించిన వినియోగ స్వభావం, జీవావరణ పదార్థం మరియు / లేదా వినియోగించుకోవాలనుకొంటున్న సహపరిజ్ఞానం గురించి వివరాలు, నిర్ధిష్ట సమాచారం.

   (1) జీవవనరులు, వాటి సంప్రదాయక వినియోగం గుర్తింపు (శాస్త్రీయ నామం)

   (2) ప్రతిపాదిత సేకరణ భౌగోళిక ప్రదేశం (గ్రామం, మండలం, జిల్లాతో సహా)

(3) సంప్రదాయక పరిజ్ఞానం వివరణ / స్వభావం, అది కలిగివున్న లక్షణాలు, ఉపయోగాలు (మౌఖిక, దస్తావేజుపర్చిన)

(4) సంప్రదాయక పరిజ్ఞానాన్ని కలిగివున్న ఎవరేని గుర్తించిన వ్యక్తి / కుటుంబం / వర్గం.

(5) సేకరించవలసిన జీవవనరుల పరిమాణం

(6) జీవవనరులను సేకరించాలని ప్రతిపాదించినట్టి కాలపరిమితి

(7) సేకరణ చేయడానికి కంపెనిచే అధికారం ఇవ్వబడిన వ్యక్తుల పేర్లు, వారి వివరాలు.

(8) అభ్యర్థించిన వినియోగ ఉద్దేశం; పరిశోధన తరహా, పరిధితో సహా, దాని నుండి పొందుతున్న, పొందాలని ఆశిస్తున్న వాణిజ్య వినియోగ వివరాలు

(9) ఏదేని వనరు సేకరణ లేదా వినియోగం జీవవైవిధ్యంలోని ఏదేని అంశానికి అపాయకరమా? వినియోగం ద్వారా ఉత్పన్నమయ్యే ప్రమాద వివరాలు.

3. పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలలో పాల్గొనే ఏదేని జాతీయ సంస్థ వివరాలు.

4. వినియోగించుకోవాలని ఆశిస్తున్న వనరు ప్రాథమిక గమ్యస్థానం పరిశోధన, అభివృద్ధిని చేపట్టే ప్రదేశం గుర్తింపు.

5. దరఖాస్తుదారునికి లేదా అతను / ఆమెకు చెందిన దేశానికి ఉద్దేశించిన లేదా ప్రాప్తించదగు ఆర్థిక ఇతర ప్రయోజనాలు. ఇందులో వినియోగించుకొనిన జీవవనరులు, పరిజ్ఞానం ద్వారా పొందిన ఏదేని మేథోసంపత్తి హక్కు, పేటెంట్ నుండి సమకూడుతున్న ప్రయోజనాలు చేరి వుంటాయి.

6. వినియోగించుకొనిన జీవవనరులు, పరిజ్ఞానం ద్వారా పొందిన వాటిలో దరఖాస్తుదారునికి లేదా అతను / ఆమెకు చెందిన దేశానికి ఉద్దేశించిన లేదా ప్రాప్తించదగు బయోటెక్నాలజీకల్, శాస్త్రీయ, సామాజిక లేదా ఏవేని ఇతర ప్రయోజనాలు.

7. వినియోగించుకొనిన జీవవనరులు, సంప్రదాయక పరిజ్ఞానం ద్వారా వర్గాలకు చేకూరే ప్రయోజనాల అంచనా.

8. ప్రయోజన పంపకం కోసం ప్రతిపాదించిన యంత్రాంగం, ఏర్పాట్లు

9. ఏదేని ఇతర సమాచారం.

**దరఖాస్తుదారుని సంతకం**

**ప్రదేశం :** **పేరు :**

**తేదీ :** **శీర్షిక :**

**పూర్తి చిరునామా :**

## భాగం - బి

## డిక్లరేషన్

నేను / మేము

(1) ప్రతిపాదిత జీవవనరుల సేకరణ వనరుల సుస్థిరతకు ప్రతికూల ప్రభావాన్ని చూపదని

(2) ప్రతిపాదిత జీవవనరుల సేకరణ ఏదేని పర్యావరణ ప్రభావాన్ని కలుగజేయదని

(3) ప్రతిపాదిత జీవవనరుల సేకరణ జీవావరణ వ్యవస్థలకు ఎలాంటి ప్రమాదం కలుగజేయదని

(4) ప్రతిపాదిత జీవవనరుల సేకరణ స్థానిక వర్గాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపదని ప్రకటిస్తున్నాను / ప్రకటిస్తున్నాం.

నేను / మేము దరఖాస్తు ఫారంలో పొందుపరచిన సమాచారం నిజమైనదని, వాస్తవమైనదని ఏదేని అవాస్తవ / తప్పుడు సమాచారానికి నాకు / మాకు బాధ్యత వుంటుందని ప్రకటిస్తున్నాను / ప్రకటిస్తున్నాం.

**సంతకం**

**ప్రదేశం :** **పేరు :**

**తేదీ :** **చిరునామా :**

# ఫారం – II

## అపీలు పత్రం ఫారము

## (24 (1)వ నియమం)

**న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ పర్యావరణ, అడవులు మంత్రిత్వశాఖ కార్యదర్శి**

**లేదా**

**జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్/ఛైర్మన్ సమక్షంలో (ఆయా సందర్భాన్ని బట్టి)**

**(2002, జీవవైవిధ్య చట్టంలోని 50వ విభాగం క్రింద అపీలు పత్రం)**

అపీలు నెం. ____________________ / 20

________________________________________

______________________ అపీలు దారు (లు) / వాది

వర్సెస్

_________________________

_________________________

______________________ ప్రతివాది (లు)

(ఇక్కడ ఆయా సందర్భాన్ని బట్టి ప్రాధికార సంస్థ / మండలి హోదాను పేర్కొనాలి)

ఈ క్రింది వాస్తవాలు, కారణాలపై ప్రతివాదిచే జారీ చేయబడిన ______________ తేదీగల ఉత్తరువుకు వ్యతిరేకంగా ఈ అపీలు పత్రాన్ని దాఖలు చేయడానికి అపీలుదారు విన్నవించారు.

1. వాస్తవాలు :- (ఇక్కడ కేసు వాస్తవ అంశాలను సంక్షిప్తంగా పేర్కొనాలి)

2. కారణాలు :- (ఇక్కడ అపీలు చేయడానికి గల కారణాలను పేర్కొనాలి)

a)

b)

3. అభ్యర్థించిన సహాయం

a)

b)

c)

4. వినతి -

a) ఏదైతే పైన తెలియజేయబడినదో దాని దృష్ట్యా, ప్రతివాది ఉత్తరువు / నిర్ణయాన్ని రద్దు పర్చాలని / కొట్టివేయాలని అపీలుదారు వినమ్రంగా అభ్యర్థిస్తున్నారు.

b) ప్రతివాదిచే రూపొందించబడిన విధానం / మార్గదర్శకాలు / నియామావళి / నిబంధనావళులను ___________ మేరకు రద్దు చేయాలి / సవరించాలి / కొట్టి వేయాలి.

c) ___________________________________________

5. ఈ అపీలు కోసం ఫీజుగా రూ. ______________________ ల (రూపాయలు ______________________________ మాత్రమే) మొత్తాన్ని _________ తేదీగల నెం. _____________ ఉత్తరువు ద్వారా _____________ వారికి చెల్లించడమయింది.

**అపీలుదారు సంతకం**

**ప్రదేశం :** **పేరు :**

**తేదీ :** **చిరునామా :**

# పరిశీలన

అపీలుదారుడైన నేను పైన తెలియజేసిన విషయం నాకు తెలిసిన సమాచారం, విశ్వాసం మేరకు నిజమైనదని ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను.

______________________ తేదీన సరిచూడటమయింది.

**ముద్ర, చిరునామాతో**
**అపీలుదారు సంతకం**

**జతపర్చినవి :** దేనికి వ్యతిరేకంగా అపీలును దాఖలుబడిందో ఆ ఉత్తరువు, ఆదేశం లేదా విధాన నిర్ణయానికి సంబంధించిన అధికారిక నకలు.

# ఫారం – III

## (24 (1)వ నియమం)

రిజిస్టరు పోస్టు ద్వారా / తిరుగురశీదుతో

**న్యూఢిల్లీలోని కేంద్ర భారత ప్రభుత్వ పర్యావరణ, అడవులు మంత్రిత్వశాఖ కార్యదర్శి**

**లేదా**

**జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ చైర్‌పర్సన్ / చైర్మన్ సమక్షం (ఆయా సందర్భాన్ని బట్టి)**

అపీలు నెం. ______________________ / 200______

ఈక్రింది వారి మధ్య

______________________________

______________________________ : అపీలు దారు(లు)

______________________________

వర్సెస్

______________________________

______________________________

______________________________ ప్రతివాది (లు)

ఈక్రింది వారికి

______________________________

______________________________

______________________________

# (నోటీసు)

ఉత్తరువు / ఆదేశం / విధాన పరమయిన నిర్ణయానికి (వివరాలను ఇవ్వండి) వ్యతిరేకంగా అపీలు దారుచే దాఖలు చేయబడిన పై అపీలును ______________________ వద్ద ________________ తేదీన విచారణ చేయడానికి నిర్ణయించడమయిందని, దయచేసి నోటీసుగా తీసుకోండి.

అపీలు పత్రం ప్రతులను, అపీలుతో పాటు దాఖలు చేసిన ఇతర అనుబంధాలను మీ నిర్దేశం కోసం ఇందు వెంట పంపడమవుతున్నది.

అపీలు విచారణకు సదరు తేదీన లేదా తరువాతి తేదిన విచారణకు వారు హాజరు కావడంలో విఫలమయినట్లయితే, మిమ్ములను ఏక పక్షీయులుగా వుంచి, అపీలును పరిష్కరించడం జరుగుతుందని దయచేసి గమనించండి.

**అపీలేటు అధికారి తరపున**
**అధీకృత సంతకందారు (ముద్ర)**

**ప్రదేశం :** **పేరు :**

**తేదీ :** **చిరునామా :**

ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి

హైదరాబాద్ - 500 004. ఆం.ప్ర.

www.apbiodiversity.ap.nic.in